PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 97 | విజయవాడ, మంగళవారం 8 నవంబర్ 2022 | 8+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 8 November 2022 | Rs

రెండు నెలల్లో పది వేల కేసులు పరిష్కరించాం

- వీడ్కోలు సభలో సిజెఐ జస్టిస్ యుయు లలిత్
- సంస్థను ప్రజలకు చేరువ చేశారు : జస్టిస్ చంద్రచూడ్

• లోపలి పేజీలో.. •

1917 అక్టోబర్ మహా విప్లవ 105వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బెలారస్ రాజధాని మిన్స్క్‌లో లెనిన్ విగ్రహం వద్ద కవాతు చేస్తున్న సైన్యం. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మళ్లీ సిఎఎ?

• ఎన్‌పిఆర్ ఆధునీకరణ • మోడీ సర్కారు కసరత్తు

న్యూఢిల్లీ : వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ)ను ముందుకు తీసుకురావడం ద్వారా తన మతోన్మాద అజెండాను దేశంపై రుద్దడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమౌతోందా? తాజా పరిణామాలు ఈ ప్రశ్నకు అవుననే సమాధానం ఇస్తున్నాయి. కొద్దిరోజులు క్రితం బిజెపికి చెందిన పశ్చిమబెంగాల్ నేత సువేందు అధికారి సిఎఎ ప్రక్రియ మళ్లీ ప్రారంభమైందంటూ చేసిన వ్యాఖ్యలు ఆ రాష్ట్రంలో దుమారం రేపాయి. హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి, మోడీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే ఈ అంశాన్ని తెరమీదకు తెచ్చింది. త్వరలో ఎన్నికలు జరగనున్న ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టోలలోనూ చేర్చింది. జాతీయస్థాయిలో తీసుకోవాల్సిన ఈ నిర్ణయాన్ని ఉద్దేశ్యపూర్వకంగానే ప్రస్తావిస్తూ, ప్రజలను చీలుస్తున్నారన్న విమర్శలు వస్తుండగానే తాజాగా సోమవారం సిఎఎకు తొలిమెట్టుగా భావించే జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్) అంశాన్ని ప్రస్తావించింది. ఎన్‌పిఆర్‌ను ఆధునీకరించాల్సి ఉందని కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రకటించింది. సోమవారం ప్రచురించిన 2021-22 వార్షిక నివేదికలో కేంద్ర హోంశాఖ ఈ అంశాన్ని ప్రస్తావించింది. జనన మరణాలు, వలసలు వంటి కారణాలను చూపుతూ ఆధునీకరణ ప్రతిపాదనను సమర్థించుకుంది. 2015లో ఎన్‌పిఆర్ వివరాలను సవరించినప్పటికీ, అది చాలదని మరిన్ని కొత్త విషయాలను చేర్చాలని పేర్కొంది. 2015లో కేవలం పేరు, లింగం, తేదీ, పుట్టిన చోటు, నివాస స్థలం, తల్లిదండ్రుల పేర్ల వంటి వివరాలతో పాటు ఆధార్, మొబైల్, రేషన్ కార్డు నెంబర్లను మాత్రమే నమోదు చేశారని, వాటితో పాటు జనన మరణాలు, వలసల కారణంగా చోటుచేసుకున్న మార్పులను ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సివుందని ఈ ప్రతిపాదనలో కేంద్ర హోంశాఖ పేర్కొంది. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)లో కూడా జననమరణాలు, వలసల అంశం కీలకమన్న సంగతి తెలిసిందే. ఎన్‌పిఆర్ ఆధునీకరణలో అవే అంశాలను ప్రస్తావించడం, ఆ వివరాల కోసమే ఎన్‌పిఆర్‌ను ఆధునీకరించాలని ప్రతిపాదించడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలుపై దేశ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన సంగతి తెలిసిందే. తాజాగా కేంద్ర ప్రభుత్వ చర్యతో ఏదో రూపంలో సిఎఎను అమలు చేయాలనే మోడీ సర్కారు భవిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమైంది. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల సమయంలో ఈ సంకేతాలు ఇవ్వడం ప్రజలను చీల్చే ఎత్తుగడే!

లోపలి పేజీలో..

మాపై నిర్లక్ష్యం తగదు

- సమస్యలు పరిష్కరించాలంటూ పోలవరం నిర్వాసితుల రిలే దీక్ష

గ్రీన్‌కో కంపెనీ బాధితులకు పరిహారం చెల్లించాల్సిందే..

- ప్రాజెక్టు పనులను పరిశీలించిన సిపిఎం నేతలు

'ఆ'మాట రాకూడదు

మద్దతు ధర రాలేదని ఏ రైతూ అనకూడదు

వ్యవసాయ శాఖ సమీక్షలో సిఎం

వ్యవసాయ అనుబంధ శాఖలపై సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కన్నా తక్కువకు అమ్ముకున్నామన్న మాట ఒక్క రైతు నుండి కూడా రాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అనుబంధ శాఖలపై సోమవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో మిల్లర్ల పాత్ర ఏమాత్రం ఉండకూడదని చెప్పారు. వారి జోక్యాన్ని రాష్ట్రంలో తీసివేస్తున్నామని చెప్పారు. ఈ విధానం ద్వారా రైతులకు గరిష్ట ప్రయోజనాలు అందాలని, ఖచ్చితంగా గిట్టుబాటు ధర లభించాలని చెప్పారు. ఇ-క్రాపింగ్ డాటాను వాడుకుని అత్యంత పటిష్ట విధానంలో ధాన్యం సేకరణ నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు 93 శాతం రైతుల నుండి ఇకెవైసి పూర్తయిందని తెలపగా, మిగిలిన ఏడు శాతం మంది నుండి కూడా పూర్తిచేయాలని సిఎం ఆదేశించారు. రబీకి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎరువులు, విత్తనాలు, ఇలా అన్ని రకాలుగా రైతులకు కావాల్సినవన్నీ సిద్ధం చేసుకోవాలని సూచించారు. పొలంబడి కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులను అప్రెంటిస్‌షిప్ చేయించడం ద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఆర్‌బికెలో ఒక డ్రోన్ ఉండేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు. వచ్చే రెండేళ్లలో అన్ని ఆర్‌బికెల్లో డ్రోన్స్ ఉంచాలని, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల ద్వారా ఇచ్చిన వ్యవసాయ యంత్ర సామాగ్రి అంతా రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌పై సిఎం సమీక్ష నిర్వహించారు. భూసార పరీక్షలు చేసే వారు ప్రతి ఆర్‌బికెలో ఉండాలని తెలిపారు. దీనివల్ల ఏ ఎరువులు వాడాలి, ఎంతమేర వాడాలన్న అంశంపై స్పష్టత వస్తుందని చెప్పారు.

ఈ సందర్భగా ఇండియా అగ్రిబిజినెస్ అవార్డులు అందిస్తున్న ఇండియన్ చాంబర్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ విత్తన కేటగిరీలో అవార్డు గెలుచుకున్న ఎపి స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను సిఎం అభినందించారు. ఈ సమావేశంలో మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, సిఎస్ సమీర్‌శర్మ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, అధికారులు చిరంజీవి చౌదరి ప్రద్యుమ్న, ఎన్.గుల్జార్ పాల్గొన్నారు.

ఇడబ్ల్యుఎస్‌కు 10 % కోటా సబబే

- 3:2 మెజార్టీతో సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం తీర్పు
- సిజెఐ జస్టిస్ లలిత్, జస్టిస్ రవీంద్ర భట్ వ్యతిరేకత
- న్యాయమూర్తులు మహేశ్వరి, త్రివేది, పార్దీవాలా సమర్థన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఇడబ్ల్యుఎస్)కు 10 శాతం కోటాను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఇడబ్ల్యుఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టిన 103వ రాజ్యాంగ సవరణ చెల్లుబాటుకు 3:2 మెజారిటీతో సుప్రీం కోర్టు మద్దతు ఇచ్చింది. 10 శాతం కోటాను జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ బేల ఎం త్రివేది, జస్టిస్ జెబి పార్దీవాలా సమర్థించగా, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్, న్యాయమూర్తి జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు.

ఇడబ్ల్యుఎస్‌కు 10 శాతం కోటా కల్పిస్తూ 103వ రాజ్యాంగ సవరణ బిల్లు 2019 జనవరిలో పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. దీన్ని సవాల్ చేస్తూ జన్హిత్ అభియాన్, యూత్ ఫర్ ఈక్వాలిటీ తదితర సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై వరుసగా ఏడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారించిన సుప్రీంకోర్టు, సెప్టెంబర్ 27న విచారణ ముగించింది. సిజెఐ జస్టిస్ యుయు లలిత్, న్యాయమూర్తులు జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ బేల ఎం త్రివేది, జస్టిస్ జెబి పార్దీవాలాతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం తీర్పు వెలువరించింది.

వాతావరణ సంఘీభావమా..

సామూహిక ఆత్మహత్యా ఒప్పందమా?

ఏదో తేల్చుకోవాల్సింది మనమేనన్న యుఎన్ చీఫ్

అమెరికా, చైనాలు న్యాయమైన వాటాను చెల్లించాలి : మాక్రాన్

షర్మ్ ఎల్-షేక్ : శిలాజ ఇంధనాల నుండి పరివర్తన చెందే క్రమాన్ని మరింత వేగిరపరిచేందుకు సంపన్న, నిరుపేద దేశాల మధ్య ఒప్పందం కుదరాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ పిలుపునిచ్చారు. ఈజిప్ట్‌లో ఆదివారం ప్రారంభమైన కాప్ 27 శిఖరాగ్ర సమావేశంలో గుటెరస్ మాట్లాడారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలి లేదా వాతావరణ విపత్తులకు భవిష్యత్ తరాలు బలవుతాయని ఈ రెండింట్లో ఏదో ఒక అవకాశాన్ని ఎంచుకోవడమే మన ముందుందని అన్నారు. అత్యంత అధ్వానమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎలా నివారించాలనే విషయమై చర్చించేందుకు ప్రభుత్వాధినేతలు రెండు వారాల పాటు సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత, ద్రవ్యోల్బణం పెచ్చరిల్లిపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్నా వాతావరణ సంక్షోభంపై చర్చించేందుకు వారు సన్నద్ధమయ్యారు. "ప్రస్తుతం మానవాళికి ఒక అవకాశం వుంది. సహకరించు కోవడం లేదా నాశనం కావడం." అని గుటెరస్ వ్యాఖ్యానించారు. పేద దేశాలు కూడా కాలుష్య వాయువులను తగ్గించుకునేందుకు వెసులుబాటు కల్పించేలా నిధులు

అందచేయాల్సిన అవసరం వుందని అన్నారు. నిధులందించే క్రమం కూడా వేగం పుంజుకోవాలని కోరారు. తద్వారా ఇప్పటికే చోటు చేసుకుంటున్న, నివారించలేనటువంటి గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను ఎదుర్కొనడానికి వీలు కుదురుతుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనాలకు మరింత ప్రత్యేకమైన, మహత్తరమైన బాధ్యత వుందని, ఈ ఒప్పందం సాకారమవడానికి కృషి చేయాలని గుటెరస్ కోరారు. కర్బన ఉద్గారాలను తీవ్రంగా విడుదల చేసే బొగ్గు వినియోగాన్ని దశలవారీగా, పూర్తిగా 2040కల్లా నిర్మూలించేందుకు అంగీకరించాలని దేశాలను గుటెరస్ కోరారు. వాతావరణ సంఘీభావ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం లేదా సామూహికంగా ఆత్మహత్యా ఒప్పందం చేసుకోవడం ఏదో ఒకటే మన మిగతా 2లో

ప్రభుత్వ బ్యాంకుల లాభాల్లో 50 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)లు మెరుగైన ఆర్థిక ఫలితాలు నమోదు చేశాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 12 పిఎస్‌బిల నికర లాభాలు 50 శాతం పెరిగి రూ.25,685 కోట్లకు చేరాయని ఆమె ట్వీట్ చేశారు. సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (ఆరు నెలల్లో)లో 32 శాతం వృద్ధితో రూ.40,991 కోట్ల నికర లాభాలు సాధించాయన్నారు. పిఎస్‌బిల మొండి బాకీలు తగ్గుతున్నాయన్నారు. గడిచిన క్యూ2లో ఎస్‌బిఐ రికార్డ్ స్థాయిలో రూ.13,265 కోట్ల లాభాలు సాధించిందని మంత్రి గుర్తు చేశారు. కెనరా బ్యాంకు లాభాలు 89 శాతం పెరిగి రూ.2,525 కోట్లకు చేరగా, యూకో బ్యాంక్ లాభం 145 శాతం వృద్ధితో రూ.504 కోట్లకు, బ్యాంక్ ఆఫ్ బరోడా లాభం 58.70 శాతం పెరిగి రూ.3,312 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. పిఎస్‌బిల్లో పిఎన్‌బి, బిఒఐ మాత్రమే లాభాల్లో తగ్గుదలను చవి చూశాయన్నారు. మిగతా 10 విత్త సంస్థలు 13-145 శాతం వరకు పెరుగుదలను సాధించాయన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు రాజ్‌కుమార్

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

కాకినాడలో కదంతొక్కిన భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్‌తో భవన నిర్మాణ కార్మికులు కాకినాడ జిల్లాలో సోమవారం కదంతొక్కారు. 'చలో కాకినాడ'లో భాగంగా జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణరంగ కార్మికులు పెద్దఎత్తున కాకినాడకు తరలివచ్చారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రదర్శనగా కలెక్టరేట్ సమీపంలోని ధర్నాచౌక్‌కు చేరుకుని, అక్కడ ధర్నా చేశారు. ధర్నాలో ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కరణం విశ్వనాథం, గౌరవ సలహాదారు గడిగట్ల సత్యబాబు, అధ్యక్షులు ఎన్.శ్రీను, ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజకుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జీ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు పాదయాత్రలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

అధికారంలోకి వచ్చాక ఈ హామీని నెరవేర్చకపోగా చట్టబద్ధంగా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలన్నింటినీ నిలుపుదల చేశారని తెలిపారు. ప్రమాదాల్లోనూ, కరోనా సమయంలోనూ పలువురు కార్మికులు మృతి చెందారని తెలిపారు. పరిహారం కోసం వారి కుటుంబాలు ఎదురు చూస్తున్నాయన్నారు. కార్మికులకు నిలిపేసిన అన్ని పథకాలనూ పునరుద్ధరించాలని, తక్షణం పెండింగ్ క్లెయిములు పరిష్కరించాలని, తెలంగాణాలో మాదిరిగా సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, దారి మళ్లించిన నిధులను వెంటనే సంక్షేమ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణరంగ కార్మికుల యూనియన్, సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వణికిస్తోన్న లంపీ స్కిన్

- ఐదు రోజుల్లో 13 పశువులు మృత్యువాత
- వేగంగా వ్యాపిస్తోన్న వ్యాధి

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

పశువులకు ప్రాణాంతకమైన ముద్ద చర్మం (లంపీ స్కిన్) వ్యాధి కర్నూలు జిల్లాలో ప్రబలుతోంది. గత ఐదు రోజుల్లో ఒక్క ఆస్పరి మండలంలోనే 12 పశువులు, కోసిగి మండలం చింతకుంటలో ఒక ఎద్దు మరణించాయి. జిల్లాలో దాదాపు 300 పశువులు ఈ వ్యాధి బారిన పడ్డాయి. దీంతో, పశుపోషకులు వణికిపోతున్నారు. తొలుత పశువుల కళ్లు, ముక్కు, నోటి నుండి చొంగ కారడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత చర్మం కింద, నోటి చిగురు, ముట్టె మీద, ముక్కు దూలం మీద కణితులు, బుడిపెలు వంటివి ఏర్పడుతున్నాయి. చివరగా మెడ, తొడల దగ్గర లింప్ గ్రంధులు వాచి, పొదుగు, రొమ్ము భాగం, కీళ్లలో నీరు చేరి పశువు నీరసంగా మారి మృత్యువాత పడుతున్నాయి. ఆస్పరి మండలం ఐకనల్లు, కారుమంచి, బిణిగేరి గ్రామాల్లో ఐదు రోజుల క్రితం ఒక్కో ఎద్దు చొప్పున మృతి చెందాయి. ఆ తర్వాత రోజుల్లో ఎనిమిది ఎద్దులు, రెండు ఆవు దూడలు, ఒక ఆవు, ఒక గొర్రె ఈ లక్షణాలతోనే



ఆస్పరి మండలంలో లంపీ స్కిన్ సోకిన ఆవు

మృత్యువాతపడ్డాయి. ఈ మండలంలో ఇప్పటి వరకూ 200 పశువులు ఈ వ్యాధి బారిన పడ్డాయి. కోసిగి, దేవనకొండ, పత్తికొండ మండలాల్లోనూ పశువులకు ఈ వ్యాధి ప్రబలింది. వ్యాధి సోకిన పశువు నోరు, నాసికా కుహరం, కంటి నుండి కారే స్రవాలలో వైరస్ ఎక్కువ మోతాదులో ఉంటోంది. పశువుల మేత, నీటి తొట్టెల ద్వారా ఇతర పశువులకు ఈ వైరస్ వ్యాపిస్తోంది. పాలు తాగే దూడలకు తల్లి పాల ద్వారా లేదా పొదుగుపై ఉన్న చర్మం పొక్కుల ద్వారా సోకుతుంది. దీంతో, వైరస్ వేగంగా వ్యాపిస్తోంది. ఈ వ్యాధికి ఇప్పటి వరకూ పూర్తి స్థాయిలో చికిత్స లేదని, ఆంబోతు వీర్యం ద్వారా కూడా వేరే పశువులకు ఈ వ్యాధి సోకుతుందని పశుసంవర్ధక శాఖాధికారులు చెప్తున్నారు. వ్యాధి రాకుండా ముందస్తుగా గోట్ ఫాక్స్ వ్యాక్సిన్ వేయించాలని, వ్యాధి వస్తే యాంటీ బయాటిక్స్ వాడాల్సి ఉంటుందని తెలిపారు. వ్యాధి వేగంగా ప్రబలుతున్న ఆస్పరి మండలంలో ప్రభుత్వ పశు వైద్యశాలల్లో యాంటీబయాటిక్స్ మందులు లేకపోవడంతో ప్రయివేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు. వ్యాధి బారిన పడిన పశువులకు ఏడు రోజులపాటు వరుసగా యాంటీ బయోటిక్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకు ఒక్కో పశువుకూ రూ.4 వేల వరకు వెచ్చించాల్సి వస్తోంది.

ఎద్దు చనిపోయింది

ముద్దచర్మం వ్యాధి సోకి నా ఎద్దు చనిపోయింది. 15 రోజుల పాటు యాంటీబయోటిక్స్ వేయించాను. ఇందుకు రూ.15 వేలు ఖర్చయినా ఫలితం లేకపోయింది. ఒక ఎద్దు కొనుగోలుకు రూ.40 వేలు వరకూ అవుతోంది. ప్రభుత్వం ఆదుకోవాలి.

-టి.సూర్యనారాయణ, బిణిగేరి గ్రామం

దోమలే కారణం

లంపి స్కిన్ డిసీజ్ అనేది కాప్రిపాక్స్ వైరస్ వల్ల పశువులు, గేదెలకు వచ్చే వైరల్ వ్యాధి. ఇది దోమల వల్ల వస్తుంది. ఈ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా గోట్ ఫాక్స్ టీకా వేస్తున్నాం. పశువుల పాకలో దోమతెర ఏర్పాటు చేయాలి. పొగ పెట్టాలి. యాంటీబయాటిక్స్ కొరత అక్కడక్కడా ఉంది.

- వెంకటసుబ్బయ్య, పశుసంవర్థక శాఖ ఏడి

స్టాఫ్ నర్సు ఝాన్సీరాణికి నైటింగేల్ అవార్డు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రదానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నర్సింగ్ వృత్తితో సమాజానికి విశేష సేవలందించిన విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్సు మిరియాల ఝాన్సీ రాణి జాతీయ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో నర్సింగ్ ప్రొఫెషనల్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు. నర్సింగ్ వృత్తిలో ఝాన్సీ రాణి 25 ఏళ్లుగా సేవలందిస్తున్నారు. హెచ్‌ఐవి ఎయిడ్స్, బ్లడ్ బ్యాంకింగ్, బేసిక్‌లైఫ్ సపోర్టు, అడ్వాన్స్ కార్డియాక్ లైఫ్ సపోర్టు, మెడికల్ ట్రాన్స్‌ప్రిక్షన్ తదితర విభాగాలలో సేవలందించడంతోపాటు నర్సింగ్ శిక్షణ కూడా ఇచ్చేవారు. కరోనా సమయంలో రోగులకు విశేష సేవలందించారు.

విద్యుత్ ప్రమాదాల నివారణపై ఆడిట్ టీం

ఎపిఇఆర్‌సి ఛైర్మన్ నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం జిల్లాల వారీగా ఆడిట్ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని డిస్కంలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ జస్టిస్ ఎస్‌వి నాగార్జున రెడ్డి ఆదేశించారు. భవిష్యత్తులో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రిటైల్ సప్లయి టారిఫ్ ఆర్డర్‌పై విద్యుత్ శాఖ అధికారులతో హైదరాబాద్‌లోని ఇఆర్‌సి కార్యాలయంలో సోమవారం ఆరు నెలల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా డిస్కంలు ప్రణాళికలు చేసుకోవాలని తెలిపారు. కొన్ని చోట్ల పగటిపూటా వీధి దీపాలు వెలుగుతున్నాయని, దీనిని సరిచేయాలని అన్నారు. జెన్‌కో ప్లాంట్లలో బొగ్గు నిల్వలు సరిపడా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఈ సమీక్షలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ట్రాన్స్‌కో సిఎండి బి శ్రీధర్, ఇఆర్‌సి కార్యదర్శి కె రాజబాపయ్య, డిస్కంల సిఎండిలు కె సంతోషరావు, జె పద్మాజనార్ధన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రావెల్ బస్సు ఢీకొని దంపతుల మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్ (బాపట్ల జిల్లా)

ట్రావెల్స్ బస్సు ఢీకొని దంపతులు మృతిచెందిన సంఘటన బాపట్ల జిల్లా మార్టూరు మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంగులూరు మండలం రాంకూరు గ్రామానికి చెందిన మిన్నెకంటి పవన్‌కుమార్(27)కి పల్నాడు జిల్లా రొంపిచెర్ల మండలం వడ్లమూడివారిపాలెంకి చెందిన కష్ణవేణి(26)తో ఈ ఏడాది మేలో వివాహమైంది. దంపతులిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. రాంకూరులోని ఇంటి వద్దనే వర్క్‌ఫ్రమ్ హోమ్ నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి తమ గ్రామానికి సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద టీ తాగేందుకు దంపతులిద్దరూ బైక్‌పై వచ్చారు. అనంతరం ఇంటికి వెళ్లేందుకు బైక్‌పై రోడ్డు దాటుతుండగా విజయవాడ నుండి బెంగళూరు వెళుతున్న రాజేష్ ట్రావెల్స్‌కి చెందిన ఓల్వో బస్సు అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన దంపతులను పోలీసులు ఒంగోలుకు తరలించారు. మార్గమధ్యలో ఇద్దరూ మరణించారు.

నా బిడ్డను పోలీసులే కొట్టి చంపారు

- సమగ్ర విచారణ చేపట్టాలి : వైసిపి సర్పంచ్ తల్లి రామాంజినమ్మ

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా యల్లనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన తన కుమారుడు, వైసిపి సర్పంచ్ చంద్రశేఖర్ నాయుడుని పోలీసులే కొట్టి చంపారని ఆయన తల్లి రామాంజినమ్మ ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు గ్రీవెన్స్‌లో అనంతపురం జిల్లా ఎస్‌పి ఫక్కీరప్పను కలిసి సోమవారం ఆమె వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు సర్పంచ్‌గా ఉంటూనే లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడని తెలిపారు. ఈ క్రమంలో తన కుమారుడు రూ.1.75 లక్షలు బాకీ ఉన్నట్లు పోలీసులకు లారీ యజమాని ఫిర్యాదు చేశారని చెప్పారు. దీంతో, గత నెల 11న పోలీసులు చిత్రహింసలు పెట్టడంతో తన కుమారుడు మృతి చెందాడని ఆరోపించారు. విద్యుత్ వైరు పట్టుకుని చనిపోయినట్టు పోలీసులు కట్టుకథ అల్లారని, జిల్లా ఎస్‌పి వెనకేసుకొస్తున్నారని వాపోయారు. తన కుమారుడు సర్పంచ్ ఎన్నికల్లో ఐదు ఎకరాల పొలం అమ్మి గెలిచాడని, రూ.1.75 లక్షలకు భయపడి ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని రామాంజినమ్మ అన్నారు. ఈ విషయం సిఎం దృష్టికి వెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి సర్పంచినే పోలీసులు కొట్టి చంపితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తన కుమారుడి మృతిపై ఇతరప్రాంత పోలీసులతో విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు.

నేడు శ్రీవారి ఆలయం మూసివేత : టిటిడి

ప్రజాశక్తి- తిరుమల

చంద్రగ్రహణం సందర్భంగా టిటిడి శ్రీవారి ఆలయాన్ని మంగళవారం ఉదయం 8.40 గంటల నుంచి రాత్రి 7.20 గంటల వరకు మూసివేయనున్నారు. ఈ మేరకు టిటిడి అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రహణం మధ్యాహ్నం 2.39 గంటలకు నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్రహణం ముగిసిన తర్వాత సంప్రోక్షణ, ప్రదోష కాలపు పూజలు నిర్వహించి ఆలయాన్ని తెరుస్తామని తెలిపారు. వైకుంఠం-2 క్యూ కాంప్లెక్స్ ద్వారా భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తామని పేర్కొన్నారు. గ్రహణం రోజున సర్వదర్శనం టోకెన్లు జారీ చేయడం లేదని, బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు, రూ.300 ప్రత్యేక దర్శనాలు, పౌర్ణమి గరుడ సేవ రద్దు చేసినట్లు తెలిపారు.

ఇప్పటం లో కాదు ఇక్కడెయ్యండి రోడ్ల పరిస్థితిపై చంద్రబాబు ట్వీట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'ఇప్పటంలో కాదు ...ముందు ఇక్కడెయ్యండి రోడ్డు' అంటూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా గుడివాడ మండలం మల్లాయపాలెం వద్ద ట్రాక్టర్ కూడా వెళ్లలేని స్థితిలో రోడ్డు ఉందని సోమవారం ట్విట్టర్‌లో ఫోటోను చంద్రబాబు పొందుపరిచారు. రోడ్డులేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మీడియాలో వచ్చిన కథనాన్ని ఆయన ట్వీట్ చేశారు. శ్రీకాకుళం జిల్లా హరిపురంలో మహిళలపై ట్రాక్టర్‌తో గ్రావెల్ పోసిన ఘటనను చంద్రబాబు నాయుడు మరో ప్రకటనలో ఖండించారు. ఆడబిడ్డలపై ఇంత దారుణమా అని ప్రశ్నించారు.

రైల్వే జిఎంగా అరుణ్‌కుమార్ జైన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుగా అరుణ్‌కుమార్‌జైన్ నియమితులయ్యారు. రెగ్యులర్ జిఎం పోస్టు ఖాళీగా ఉన్న నేపథ్యంలో అరుణ్‌కుమార్‌జైన్ ఇనఛార్జీ జిఎంగా ఇప్పటి వరకు వ్యవహరించారు. తాజాగా ఆయనకు పదోన్నతి లభించింది.

ఉద్యమాలు బలోపేతం

- అక్టోబరు విప్లవ దినోత్సవంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు
- రాష్ట్ర కార్యాలయంలో పతాకావిష్కరణ

జెండాను ఎగురవేస్తున్న వి.శ్రీనివాసరావు, కాశీనాథ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అక్టోబరు విప్లవ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను పెద్దఎత్తున నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అక్టోబరు విప్లవ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో ఆయన అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్టుబడిదారీ, భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా రష్యాలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రపంచ దేశాలకు స్పేస్, న్యూక్లియర్, స్టీలు పరిశ్రమలు, రక్షణ పరికరాలకు సంబంధించి పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో ఎంతో సహకారం అందించిందని వివరించారు. యుద్ధాలను నేడు ధైర్యంగా ఎదుర్కొంటున్నామంటే అది రష్యా యుద్ధ విమానాలలు, రక్షణ పరికరాల ద్వారానే సాధ్యమైందన్నారు. పెట్టుబడిదారుల కుట్రతో సోవియట్ రష్యా ప్రభుత్వం కూలిపోవడంతో దాని ప్రభావం అనేక దేశాలపై పడిందన్నారు. రష్యా సహకారంతో నడుస్తున్న వ్యవస్థలన్నీ దెబ్బతిన్నాయన్నారు.

పెట్టుబడిదారుల సహకారంతో మన దేశంలో అధికారంలోకి వచ్చిన మతోన్మాద బిజెపి ప్రజల స్వాతంత్ర్యాన్ని హరిస్తోందని చెప్పారు. కమ్యూనిజం ఇంకా ఎక్కడుందంటూ ప్రశ్నించేవారు బ్రెజిల్ వంటి దేశాలను చూడాలన్నారు. పెట్టుబడి దారులు ఎన్ని కుట్రలు చేసినా వాటన్నింటిని తిప్పికొట్టి అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారన్నారు. అప్పట్లో అమెరికాకు రష్యా ఛాలెంజ్‌గా ఉండేదని, నేడు కమ్యూనిస్టు చైనాను చూసి అమెరికా భయపడుతోందని అన్నారు. మూడో ప్రపంచ దేశాల్లో వామపక్ష శక్తులు అధికారంలోకి వస్తున్నాయని చెప్పారు. ఆ స్ఫూర్తితోనే మన దేశంలోనూ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల బలోపేతం చేయడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. పెట్టుబడిదారీ దేశాల్లో ఆర్థిక మాంద్యం పెరిగిందని, వరుస వైఫల్యాలు వస్తున్నాయని చెప్పారు. దీన్నుంచి బయటపడేందుకు యుద్ధాలకు ప్రోత్సాహమిస్తోందన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా సామ్రాజ్యవాదుల సృష్టేనని పేర్కొన్నారు. పెట్టుబడిదారీ వికృతరూపం మన దేశంలో మతోన్మాదం, జాతి ఉన్మాదం రూపంలో పెరుగుతోందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాడటం ద్వారానే అభివృద్ధివైపు వెళ్లగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, జె.జయరాం, కె.హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారునిగా
మహమ్మద్ అలీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బాధ్యతలు స్వీకరిస్తున్న అలీ

రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారునిగా సినీ నటుడు మహమ్మద్ అలీ సోమవారం విజయవాడలోని సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనరు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు. సలహాదారునిగా విలువైన సలహాలు, సూచనలు అందించి ప్రభుత్వానికి, మీడియాకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రజల పట్ల జగన్‌మోహన్‌రెడ్డి చూపించే అభిమానం వెలకట్టలేనిదన్నారు. రాష్ట్రంలో నవరత్నాలు పటిష్టంగా అమలవుతున్నాయన్నారు. ఐఅండ్ పిఆర్ కమిషనరు తుమ్మా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ లక్షలాదిమంది అభిమానులను సంపాదించుకున్న గొప్ప నటుడు, మానవతావాది అలీ అని అన్నారు.

గిడ్డంగుల సంస్థ మనుగడలో ఉద్యోగులు కీలకం

- వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

గిడ్డంగుల సంస్థ మనుగడలో ఉద్యోగుల పాత్ర కీలకమని, ప్రభుత్వ సంస్థలు వాటి అవసరాలకోసం ప్రభుత్వ రంగంలోని గిడ్డంగుల సేవలను వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. విజయవాడ బందరు రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్‌లో వ్యవసాయం, కో ఆపరేషన్, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌పై మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సెమినార్ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వరంగ గిడ్డంగులను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు గిడ్డంగుల నుంచి పోటీ ఉందని, గిడ్డంగుల సంస్థకి వ్యాపారం ఇచ్చే సంస్థల్లో ముఖ్యంగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్, ఎఫ్‌సిఐ, మార్క్‌ఫెడ్, నాఫెడ్‌లు ఉన్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో స్టోరేజీ స్పేస్‌ని మొదటి ప్రాధాన్యతగా వినియోగించాలన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ. 2019-20లో రూ.19కోట్లు, 2020-21లో రూ.27కోట్లు, 2021-2లో రూ.33కోట్లు లాభాలు ఆర్జించినట్లు పేర్కొన్నారు.

మార్కెట్ వ్యవస్థలో వస్తున్న మార్పులకనుగుణంగా గిడ్డంగుల నిర్మాణం చేస్తూ సిబ్బందికి పేరెన్నికగన్న కేంద్రప్రభుత్వ సంస్థల్లో శిక్షణ ఇప్పించడంతోపాటు గిడ్డంగుల సేవల్లో మెరుగైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు తెలిపారు. సెమినార్‌లో సిడబ్ల్యుసి ప్రాంతీయ అధికారి అజయ్‌జాదూ, మార్కెటింగ్‌శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, మార్కెటింగ్ అండ్ కో ఆపరేషన్ సంస్థ ఛైర్మన్ కరిముల్లా అమీన్, ఎపిఎస్‌డబ్ల్యుసి ఎండి శ్రీకాంత నాథరెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎమ్‌డి వీరపాండ్యన్, బోర్డు డైరక్టర్స్ , ఉద్యోగులు పాల్గొన్నారు. సభ అనంతరం స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రూపొందించిన నూతనయాప్‌ను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు.

గ్రీన్‌కో కంపెనీ బాధితులకు పరిహారం చెల్లించాల్సిందే..

- ప్రాజెక్టు పనులను పరిశీలించిన సిపిఎం నేతలు
- అడ్డుకున్న పోలీసులు
- దౌర్జన్యంగా భూములు లాక్కుంటే ఆందోళనలు ఉధృతం : మధు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు పి.మధు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం రైతులకు 15 రోజుల్లోగా నష్టపరిహారం ఇవ్వకుంటే గ్రీన్‌కో కంపెనీ ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టు పనులు అడ్డుకుంటామని సిపిఎం నేత పెనుమల్లి మధు హెచ్చరించారు. నంద్యాల జిల్లాలో సోమవారం ఆయన పర్యటించారు. పిన్నాపురం గ్రామంలో గ్రీన్‌కో కింద భూములు కోల్పోయిన బాధిత రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గ్రీన్‌కో కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్న పవర్ ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.నాగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.సద్దాంహుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌తోపాటు సిపిఎం నాయకులు, బాధిత రైతులతో కలిసి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారులు, రైతులు అక్కడే బైఠాయించి గ్రీన్‌కో కంపెనీలోకి వాహనాలను వెళ్లనీయకుండా నిలిపివేశారు. ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు. కంపెనీ చేపడుతున్న పనుల వద్దకు వెళ్ళవద్దంటూ నాయకులను అడ్డుకున్నారు. ముందుకు వెళితే అరెస్టులు చేస్తామని హెచ్చరించారు. దీంతో ఎస్‌ఐ సుధాకర్ రెడ్డికి, సిపిఎం నేతలకు మధ్య వాగ్వివాదం జరిగింది. పాణ్యం సిఐ వెంకటేశ్వరరావు గ్రీన్‌కో కంపెనీ వద్దకు చేరుకొని మధుతో మాట్లాడారు. కంపెనీ నిర్వాహకులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అనంతరం కంపెనీ మేనేజర్ శ్రీనివాసరావును ఆందోళన చేస్తున్న నాయకుల వద్దకు పిలిపించి చర్చించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు శాంతించారు. ఈ సదర్భంగా మధు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని, భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారంతోపాటు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. 15 రోజుల్లోగా సమస్య పరిష్కారం కాకుంటే పనులు అడ్డుకుంటామని కంపెనీ నిర్వాహకులకు తెలిపారు.



ఎకరాకు రూ.50 లక్షలు పరిహారమివ్వాలి

'గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితుల ధర్నా

ప్రజాశక్తి- జంగారెడ్డిగూడెం (ఏలూరు జిల్లా)

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న తమకు ఇచ్చిన హామీ ప్రకారం పరిహారం పెంచాలని, ప్రయివేటు మార్కెట్ విలువ ప్రకారం ఎకరాకు రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని కోరుతూ ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిర్వాసిత రైతులు సోమవారం ధర్నా చేశారు. ఎపి రైతు సంఘం, గ్రీన్ ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేట్టారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రకారం ఆర్బిట్రేషన్ పిటిషన్లపై కలెక్టర్ జడ్జిమెంట్ ఇచ్చి పరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్లు లేవని హైవే అథారిటీ అధికారులు చెప్పడం వల్ల పొలాలకు వెళ్లే మార్గాలు లేక రైతులు ఇబ్బందులు పడతారన్నారు. సర్వీస్ రోడ్లు వేసేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుండా పనులు చేయడాన్ని అడ్డుకుంటున్న రైతులను కేసులు పెడతామని పోలీసులు బెదిరించడం అన్యాయమన్నారు.

బోర్లు కోల్పోయిన రైతులకు ఉచితంగా బోర్లు వేయాలని, భూసేకరణలో వచ్చిన రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చెట్లు, షెడ్లు, బోర్లకు తగిన పరిహారం అందించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కొట్టు కనక నరసింహారావు, వందనపు సాయిబాబా, గోలి నరసింహారెడ్డి, పుసులూరి శ్రీహరి అందుగుల, మోహన్‌రావు, పుసులూరి రామారావు పాల్గొన్నారు.

55 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు : టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం)

శేషాచలం అటవీ రేంజ్ పరిధిలో వేర్వేరు చోట్ల 55 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశామని టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి మేడా సుందరరావు తెలిపారు. సోమవారం ఆయన తిరుపతిలోని కపిలతీర్థం వద్దగల టాస్క్‌ఫోర్స్ కార్యాలయ ఆవరణలో విలేకరులకు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దీని ప్రకారం... అన్నమయ్య జిల్లా ఎస్సార్ పాల్యం సెక్షన్ రోల్లమడుగు బీట్‌లోని పెద్దకోన అటవీ ప్రాంతంలో కోడూరు సబ్ కంట్రోల్ ఆర్‌ఎస్‌ఐ మురళీధర్‌రెడ్డి 105 కేజీల ఐదు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన స్మగ్లర్ రఘుపతి కుప్పుస్వామిను అదుపులోకి తీసుకున్నారు. ఆర్‌ఎస్‌ఐ వినోద్ కుమార్‌రెడ్డి మా మండూరు అటవీ పరిధిలోని నార్త్ ఫారెస్ట్ బీట్‌లోగల కలివిలేటి కోన అటవీ ప్రాంతంలో 235 కేజీల 13 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. సానిపాయ బేస్ క్యాంప్ పరిధిలోని పెద్ద బురుజు నిషేధిత అటవీ ప్రాంతంలో ఆర్‌ఎస్‌ఐ రాఘవేంద్ర దొరస్వామి కూంబింగ్ నిర్వహించారు. విజయ్‌కుమార్ అనే స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకొని ఐదు ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని భాకరాపేట రేంజి నాగపట్ల ఈస్ట్ ఫారెస్ట్ బీట్ పరిధిలోగల బుగ్గల కోన అటవీ ప్రాంతంలో ఆర్‌ఎస్‌ఐ విశ్వనాథ్ కూంబింగ్ నిర్వహించారు. 235 కేజీల పది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట రేంజి ఎస్సార్ పాల్యం సెక్షన్ రోల్లమడుగు ఫారెస్టు బీటు పరిధిలోని పాయసేలు అటవీ ప్రాంతంలో కోడూరు సబ్ కంట్రోల్ ఆర్‌ఎస్‌ఐ ఎస్.కె అలిభాష తమిళనాడుకు చెందిన స్మగ్లర్ మల్లెగ తిరుమలై అదుపులోకి తీసుకున్నారు. 600 కేజీల 22 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఐదు ఘటనల్లో 1,359 కేజీల బరువైన 55 ఎర్రచందనం దుంగలు, రొండు పిడిలేని గొడ్డళ్లు, రొండు బ్యాగులను స్వాధీనం చేసుకొన్నామని ఎస్‌పి తెలిపారు. ఎర్రచందనం దుంగల విలువ రూ.75 లక్షలు ఉంటుందని చెప్పారు. చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి రివార్డులను ఎస్‌పి ప్రకటించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

మోడీజీ.. స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపండి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ప్రధాని మోడీ ఈ నెల 11, 12 తేదీల్లో విశాఖ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ప్రధాని పర్యటన సందర్భంగా తలపెట్టే కార్యక్రమాలపై పోరాట కమిటీ అత్యవసర సమావేశం సోమవారం జరిగింది. తొలుత 'మోడీజీ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపండి' పేరిట ముద్రించిన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఎల్‌ఎంఎం పార్కులో ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ నెల 9న కూర్మన్నపాలెం కూడలిలోని ఉక్కు దీక్షా శిబిరం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నామని, 11న ఉద్యోగులందరూ మాస్ క్యాజువల్ లీవ్ పెట్టాలని తీర్మానించారు. ఈ మేరకు లిఖితపూర్వక తీర్మానాన్ని వినతిపత్రం రూపంలో అన్ని కార్మిక సంఘాల నేతల సంతకాలతో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి అందజేయనున్నట్టు తెలిపారు. ఈ నెల 11న కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు ఉక్కు కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

అమానుషం

- తల్లీకూతుళ్ల సజీవ సమాధికి యత్నం
- భూ వివాదంపై బంధువుల దారుణం

ప్రజాశక్తి - మందస / పలాస (శ్రీకాకుళం జిల్లా)

కంకర తీసి మహిళలను రక్షిస్తున్న స్థానికులు

శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురంలో అమానుష ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఇంటి స్థలం విషయంలో సొంత పిన్ని, చెల్లెలుపైనే ట్రాక్టర్‌తో కంకర మట్టి పోసి సజీవ సమాధి చేసేందుకు బంధువులు ప్రయత్నించారు. మహిళలు కేకలు వేయడంతో స్థానికులు వచ్చి మట్టిని తొలగించి వారిని కాపాడారు. ఈ ఘటన జిల్లాలో కలకం రేపింది. బాధితుల కథనం ప్రకారం... వారసత్వంగా రావాల్సిన ఆస్తి వాటా కోసం హరిపురానికి చెందిన కొత్ర దాలమ్మ, ఆమె కుమార్తె మజ్జి సావిత్రమ్మకు అదే గ్రామానికి చెందిన వారి బంధువులైన కొత్ర రామారావు, కొత్ర ఆనందరావు, కొత్ర ప్రకాశరావుతో కొన్నేళ్లుగా వివాదం సాగుతోంది. పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టించినా వాటా ఇవ్వడానికి వారి బంధువులు నిరాకరించారు. ఈ స్థలం విషయంలో గతంలో తల్లీకూతుళ్ల ధర్నా చేశారు. కోర్టునూ ఆశ్రయించారు. వివాదంలో ఉన్న భూమిలో రామారావు నిర్మాణం చేపడుతుండగా దాలమ్మ, సావిత్రమ్మ అడగడానికి వెళ్లారు. మాటకుమాట పెరిగి తననే అడ్డుకుంటావా? అని విచక్షణ కోల్పోయిన రామారావు తన సొంత పిన్నిపైనా, ఆమె కుమార్తెపైనా హత్యాయత్నాని పాల్పడ్డాడు. నిర్మాణం కోసం తెచ్చిన మూడు ట్రాక్టర్ల కంకర, మట్టిని వారిపై వేసి సజీవ సమాధి చేసేందుకు ప్రయత్నించాడు. సగం వరకు కంకరలో కూరుకుపోయిన మహిళలు విలపిస్తూ కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకున్నారు. పారలతో మట్టిని తొలగించి మహిళలను రక్షించారు. తమ ఇంటి స్థలాన్ని కబ్జా చేశారని, అడిగితే చంపేందుకు ప్రయత్నించారని బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధిత మహిళల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, రామారావు గత ఎన్నికల్లో వైసిపి మద్దతుతో సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోయారు.

'చిరస్మరణీయుడు' ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జీవితంలోని ప్రజా జీవితం, రాజకీయాలకు చెందిన ముఖ్యఘట్టాలతో రచించిన 'చిరస్మరణీయుడు' పుస్తకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవారంనాడు క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, రచయిత, జర్నలిస్ట్ విజయార్కె రచించారు. ఈ పుస్తకావిష్కరణ సందర్భంగా గౌతమ్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, రచయిత వేణుగోపాల్‌రెడ్డి, పిలుట్ల రఘు, నారాయణరావు, పార్థసారథి పాల్గొన్నారు.

మైనింగ్‌లో అస్కీతో ఎపిఎండిసి ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మైనింగ్‌లో ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎపిఎండిసి) మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని అంతర్జాతీయంగా పోటీ పడేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేస్తోంది. ఇందులో భాగంగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాతో (అస్కీ)తో ఒప్పందం చేసుకుంది. సోమవారం హైదరాబాద్‌లోని అస్కీ కార్యాలయంలో మైనింగ్‌శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ఎపిఎండిసి ఎమ్‌డి విజి వెంకటరెడ్డి, సలహాదారు డిఎల్‌ఆర్ ప్రసాద్‌లు అస్కీ ప్రతినిధులు ఓపి సింగ్, హర్షశర్మ ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ఒప్పందంతో ఎపిఎండిసి మరింత విస్తరణలోకి వెళ్లే అవకాశం వుంది. మైనింగ్‌లో వచ్చే కొత్త సాంకేతికత వీరికి అందజేసేలా ఒప్పందాన్ని చేసుకున్నారు. మూడు నెలల్లో అస్కీ ఎపిఎండిసిపై పూర్తిస్థాయి నివేదికను ఇస్తుంది. ఆ నివేదిక ప్రకారం ఎపిఎండిసి బలమైన సంస్థగా ఎదిగేందుకు చర్యలు తీసుకుంటామని ఎపిఎండిసి అధికారులు తెలిపారు. .

వాతావరణ సంఘీభావమా..
సామూహిక ఆత్మహత్యా ఒప్పందమా?

మొదటిపేజి తరువాయి

ముందున్న మార్గమని ఆయన హెచ్చరించారు.

అమెరికా, చైనాలు న్యాయమైన వాటా చెల్లించాలి : మాక్రాన్

కాలుష్య కారకాలను తగ్గించాల్సిన, ఆర్థిక సాయాన్ని పెంచాల్సిన బాధ్యత అమెరికా, చైనాలపై వుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ పేర్కొన్నారు. కాప్ సదస్సు సందర్భంగా ఫ్రెంచ్, ఆఫ్రికన్ వాతావరణ ప్రచార కర్తలతో ఆయన మాట్లాడారు. యురోపియన్ దేశాలు ఇప్పటికే అధిక మొత్తంలో చెల్లిస్తున్నాయని, ఇక యురప్‌యేతర సంపన్న దేశాలపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'మీ న్యాయమైన వాటాను మీరు చెల్లించాల్సి వుంది.' అని ఆయన వ్యాఖ్యానించారు. వాతావరణ మార్పుల విపత్తును తీవ్రంగా ఎదుర్కొంటున్న నిరుపేద దేశాలకు ఆర్థిక సాయాన్ని పెంచాల్సిన ఆవశ్యకత చాలా వుందని ఆయన స్పష్టం చేశారు. సోమ, మంగళవారాల్లో దాదాపు వంద దేశాల అధినేతలు ఈ సదస్సులో ప్రసంగించనున్నారు.

స్పందించింది 29 దేశాలే

గ్లోబల్ వార్మింగ్‌ను 1.5డిగ్రీల సెల్సియస్ వద్దకు పరిమితం చేయాలంటే 2030కల్లా 45శాతం కాలుష్య వాయువులను ప్రపంచ దేశాలు తగ్గించాల్సి వుంది. కానీ ప్రస్తుత ధోరణులు చూస్తుంటే, కర్బన కాలుష్యం ఈ దశాబ్దం చివరి నాటికి 10శాతం పెరిగే అవకాశం వుందని భూమి ఉపరితలం 2.8డిగ్రీల సెల్సియస్ మేర వేడెక్కుతుందని ఇటీవలి సర్వేల్లో వెల్లడైంది. మొత్తంగా 194 దేశాలకు గానూ కేవలం 29 దేశాలు మాత్రమే మెరుగైన వాతావరణ ప్రణాళికలను అందచేశాయని ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పుల విభాగ అధికారి సైమన్ స్టెల్ ఒక పత్రికా సమావేశంలో చెప్పారు. ఈ సదస్సు ఎజెండాలో 'వాతావరణ పరిహారం' అనే అంశాన్ని చేర్చడానికి ప్రతినిధులు అంగీకరించడమే వర్ధమాన దేశాలు సాధించిన చిన్నపాటి విజయంగా చెప్పుకోవచ్చు.

పరిశుద్ధమైన ప్రగతి అవశ్యం : రిషి సునాక్

'పరిశుద్ధమైన ప్రగతి'పై ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాలని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ విజ్ఞప్తి చేశారు. వాతావరణ మార్పులపై జరిగే పోరాటమనేది కొత్త ఉద్యోగాలు, పరిశుద్ధమైన ప్రగతి కోసం జరిపే అంతర్జాతీయ మిషన్‌గా మారాలని ఆయన వ్యాఖ్యానించారు. గ్లోబల్ వార్మింగ్‌ను పరిమితం చేయడం ద్వారా అత్యంత అధ్వాన్నమైన ప్రభావాలను నివారించేందుకు ప్రపంచ నేతలు మరింత వేగంగా కదలాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. ఏడాది క్రితం గ్లాస్గో సదస్సులో ఇచ్చిన హామీలు, నిబద్ధతలకు దేశాలు కట్టుబడి వుండాల్సిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు.

రేఖా నెం. 2268/2022/జి 2, తే. 07.11.2022ది కలక్టరు వారి కార్యాలయం, విజయనగరం

ఫారం నెం.VII

(2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింద షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములును మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముకై అనగా కేంద్ర గిరిజన యునివర్సిటీ నిర్మాణం కొరకు భూమి కావలయునని జిల్లా కలక్టర్, విజయనగరం వారు భావించినందున, 2013వ సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబందిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరంలపై విచారణ జరిపిన పిమ్మట విజయనగరం జిల్లా కలక్టరు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూమి కావలసిన విభాగం అనగా కేంద్ర గిరిజన యునివర్సిటీ వారు భూసేకరణ కొరకు అవసరమైన ప్రభుత్వనిధులు లబ్యముగా యున్నవని తెలియపన్నారు . ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విబాగం ననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

విజయనగరం జిల్లా కలక్టరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విబాగం ననుసరించి ఈ దిగువ నుదహారించిన షెడ్యూల్ దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా కేంద్ర గిరిజన యునివర్సిటీ నిర్మాణం కొరకు భూమి అవసరమైనదని ఇందు మూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

మండలం : దత్తిరాజేరు గ్రామము: మర్రివలస

వ సం	సర్వే నెం	మొత్తం విస్తీర్ణం	భూ సేకరణ చేసిన విస్తీర్ణం	వర్గీకరణ	భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా	సరిహద్దులు				చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	174-1	0.76	0.38	రై.పుంజ	గొల్లు రామూర్తి తండ్రి రాములు	175-4	174-2	268	180	మామిడి-15,విప్ప -13,వేప -7,టేకు -7, జీడిమామిడి -3,చింత-1
			0.38		కొల్లి రమణమ్మ భర్త రాములు					మామిడి-15, విప్ప -11,టేకు -7, అకేషియ-1, చింత-1
2	174-2	0.39	0.39	రై.పుంజ	దాసరి లక్ష్మి భర్త సింహాచలం	174-1	174-3	173	180	మామిడి-7, టేకు -10 విప్ప -7, వేప -5
3	174-3	3.35	3.35	రై.పుంజ	పెదిరెడ్ల రామలక్ష్మి భర్త వెంకటరావు; ఎర్ర గోవింద తండ్రి లేటు తిరుపతి; పెదిరెడ్ల అప్పారావు తండ్రి లేటు అప్పలనాయుడు	174-2	171-2	173	180	మామిడి-150, టేకు -75, వేప -39, కాగు -2, అకేషియ -30,
4	175-1	0.88	0.12	రై.పుంజ	పెదిరెడ్ల శ్రీను తండ్రి సింహాద్రి	11p	175-2,3	176	178	మామిడి-10, టేకు -4, విప్ప -3, చింత -1
			0.12		పెదిరెడ్ల అప్పారావు తండ్రి సింహాద్రి					మామిడి-5,టేకు -3, చింత-2, వేప -3, అకేషియ -3, విప్ప -8
			0.42		పెదిరెడ్ల చంద్రమ్మ భర్త సింహాద్రి					మామిడి-15, జీడిమామిడి -10,టేకు -11, చింత -4 విప్ప -5, వేప -5, అకేషియ -6
			0.22		పెదిరెడ్ల శంకర రావు తండ్రి సింహాద్రి					మామిడి-10, టేకు -4,విప్ప -5, అకేషియ -5, విప్ప -5
5	175-2	2.47	0.74	రై.పుంజ	పెదిరెడ్ల పాదాల నాయుడు తండ్రి గున్ని	175-1	268-1,2	176	268-3	మామిడి-20, జీడిమామిడి -14, టేకు -14, అకేషియ -11, విప్ప -6, కుంకుడు-2, వేప -12
			1.54		పెదిరెడ్ల సూరమ్మ భర్త సూరి					మామిడి-63,టేకు -20, టేకు -13, వేప -26 , చింత -2,విప్ప -16, అకేషియ -9, కుంకుడు -6, తెల్లమిద్ది -4
			0.19		పెదిరెడ్ల శ్రీను తండ్రి సింహాద్రి					మామిడి-8,టేకు -9, విప్ప -1, విప్ప -6, అకేషియ -2
6	175-3	1.1	0.55	రై.పుంజ	పెదిరెడ్ల అప్పారావు తండ్రి అచన్న	175-1	175-4	175-2	178	మామిడి-22,టేకు -12, విప్ప -10, అకేషియ -9
			0.55		పెదిరెడ్ల సూర్యారావు తండ్రి అచన్న					మామిడి-19, జీడిమామిడి -8, వేప -12, అకేషియ -5, టేకు -9
7	175-4	1.20	1.20	రై.పుంజ	దాసరి లక్ష్మి భర్త సింహాచలం	175-3,178	174-1	175-2, 268-1	180	మామిడి-8, జీడి-1,టేకు -18 విప్ప -8, వేప -6
8	189	1.87	1.32	రై.పుంజ	యాండ్రాపు అప్పలనాయుడు తండ్రి అప్పడు	188	190-1,4	185,186	చినమేడపల్లి	మామిడి-42, జీడిమామిడి -29, వేప -9, టేకు -5, చింత -1, తాటి - 16
			0.55	రై.పుంజ	యాండ్రాపు సత్యం తండ్రి అప్పడు					మామిడి-12, జీడిమామిడి -6, వేప -9, చింత -2, విప్ప -1, టేకు -5, తాటి - 16
11	194-1	0.45	0.225	రై.పుంజ	గొల్లు రామూర్తి	183-5	194-2	194-3,183-5	193,195-4	మామిడి-13, జీడిమామిడి -8, వేప -6, అకేషియక -5, విప్ప -4, తాటి -1
			0.225		కొల్లి రమణమ్మ					మామిడి-13, జీడిమామిడి -8, వేప -6, అకేషియ -5, విప్ప -4, తాటి - 1
12	194-2	1.04	1.04	రై.పుంజ	పైల వెంకటరమణ	194-1,183-5	194-3	171-1	195-4,193	మామిడి-43, వేప -2, అకేషియ -2, టేకు -21
13	194-3	1.65	0.44	రై.పుంజ	కొల్లి రమణమ్మ	194-2	171-1	171-1	195-4	మామిడి-18, వేప -7, విప్ప -8, చింత -2, అకేషియ -1
			0.44		గొల్లు రామూర్తి					మామిడి-18, వేప -7, విప్ప -13, చింత -2, అకేషియక -1, ఉసిరి -1
			0.58		గొల్లు సోములు తండ్రి రాములు					మామిడి-23, వేప - 11, విప్ప -4, అకేషియక -2, గుంపెన -1, టేకు -12, చింత -1, తొంగమ-1
			0.19		గొల్లు సత్యనారాయణ తండ్రి రాములు					మామిడి-8, టేకు -5, వేప - 3, తాటి - 16
14	200-1	0.81	0.39	రై.పుంజ	కొండ్రు ఎర్రయ్య తండ్రి రామయ్య	171-1	200-1p,2p	171-1, 200-2p	171-1,199	మామిడి-25, టేకు -12, వేప - 6, అకేషియ- 7
15	200-2	1.25	0.15	రై.పుంజ	కొండ్రు పెదప్పయ్య తండ్రి రామయ్య	171-1	200-2p	171-1, 200-3p	200-1p	
16	200-3	0.22	0.07	రై.పుంజ	కొండ్రు చినప్పయ్య తండ్రి రామయ్య	171-1	200-3p	171-1	200-2p	
	Total		**15.77**							

ఈ భూముల ప్లాను, శ్రీ రెవెన్యూ డివిజినల్ అధికారి, బొబ్బిలి వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన లేదా నష్టపోయిన కుటుంబములు ఏమియును లేవు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రోజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎ. సూర్యకుమారి, ఐ.ఎ.ఎస్,
జిల్లా కలక్టరు, విజయనగరం.

ఎయిమ్స్‌లో విభాగాలను పరిశీలిస్తున్న మంత్రి విడదల రజిని

ఎయిమ్స్‌లో త్వరలో 'ఆరోగ్యశ్రీ'

- తాగునీటి సరఫరాకు రూ.7.74 కోట్లు
- ఆస్పత్రి సందర్శనలో వైద్యారోగ్య శాఖ మంత్రి రజిని

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఎయిమ్స్ ఆసుపత్రిని సోమవారం ఆమె సందర్శించారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలనూ పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఎయిమ్స్‌కు మౌలిక వసతులు కల్పించడంలోపాటు ఆస్పత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఆరోగ్యశ్రీ సేవలు త్వరలో ప్రారంభించడానికి ఎయిమ్స్ యాజమాన్యంతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆస్పత్రికి తాగునీటి సదుపాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.7.74 కోట్లు మంజూరు చేసిందని, పనులు సోమవారమే ప్రారంభించామని తెలిపారు. పనులు పూర్తయితే రోజుకు 25 లక్షల నీరు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రస్తుతం తాత్కాలింగా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ నుండి రోజుకు 3.5 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మెంటల్ హెల్త్, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎంఆర్) అంశాల్లో ఎయిమ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఎంఒయులు కుదుర్చుకోబోతోందని, దీనివల్ల ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని విద్యార్థులకు ఆయా అంశాల్లో ఎయిమ్స్ నుంచి శిక్షణ లభిస్తుందని తెలిపారు. మంత్రి వెంట వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జిఎస్ నవీన్‌కుమార్, డిఎంఇ డాక్టర్ వినోద్‌కుమార్, ఆరోగ్యశ్రీ సిఇఒ హరీంద్రప్రసాద్, ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి, డీన్ డాక్టర్ జోయ్ ఘోషల్ ఉన్నారు.

విభజన హామీలపై 23న కేంద్రం సమీక్ష

- అజెండాలో మరికొన్ని అంశాలు కూడా!

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన సాయం అపరిష్కృతంగానే ఉంది. పదేపదే లేఖలు రాసినా, ఢిల్లీ చుట్టూ ప్రదర్శనలు చేసినా రాష్ట్ర సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 23వ తేది విభజ సమస్యలతో పాటు, మరికొన్ని అంశాలపై కూడా సమీక్ష జరపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి సమాచారం అందింది. ఈ సమావేశంలో విభజన హామీలతో పాటు వివిధ ఇతర అంశాలకు సంబందజంచి రాష్ట్రం చేసిన ప్రతిపాదనలు, కేంద్రం ఇచ్చిన హామీలు, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సమన్వయంతో సాగాల్సిన అంశాలను అజెండాలో చేర్చారు. ఈ మేరకు భారీ అజెండా కూడా సిద్ధం చేశారు. రాష్ట్రం ప్రతిపాదించిన 34 అంశాలను అజెండాలో చేర్చినట్లు తెలిసింది. దీనిలో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియ, కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు, రెవెన్యూ లోటు, హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆస్తులకు రక్షణ కల్పించడం, విశాఖలో జాతీయ ఫార్మాసూటికల్-విద్య అధ్యయన సంస్థ ఏర్పాటు, కొత్త రాజధానికి మౌలిక సౌకర్యాలకు నిధుల సాయం, కృష్ణా బోర్డు పరిధిని నిర్వచించడం, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం, ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు ఇతర చర్యలు, , ఎర్రచందనం అమ్మకాలకు అనుమతులు, విశాఖలో ఇండియన్ విదేశీ వాణిజ్య సంస్థ ఏర్పాటు, నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు సరఫరా, విజిటిఎం పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో మెట్రో రైల్ నిర్మాణం, పెట్రోలియం యూనివర్శిటీ ఏర్పాటు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి, తాడేపల్లిగూడెంలో నిట్, విశాఖ-చెన్నై పారిశ్రామిక అభివృద్ధి కారిడార్, 14 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయడం వంటి అంశాలున్నాయి. అలాగే నేరుగా కేంద్రం ప్రతిపాదించిన మరో 34 అంశాలు కూడా చర్చకు రానున్నాయి. ఇందులో పెట్రోలియం సహజవాయులశాఖ, రక్షణ శాఖ, ఆరోగ్యం, పోర్టులు, జాతీయ రహదారుల శాఖ, రైల్వేస్, హోంశాఖ, ఆర్థిక, జలవనరులశాఖ, నీతిఅయోగ్, వ్యవసాయం, పౌర విమానయానం వంటి శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనలు ఉన్నాయి. ఇవి కాకుండా మరో 30 అంశాలను కూడా అజెండాలో చేర్చారు. ఇంత భారీ స్థాయిలో అజెండాను సిద్ధం చేసి, ఒక రోజులో సమీక్షిస్తామని చెబుతుండటంపై అధికారవర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

బీచ్‌లో గల్లంతైన యువకుడు మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

కృష్ణాజిల్లా మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో గల్లంతైన యువకుడు నవీన్ (17) మృతి చెందాడు. యువకుడి మృతదేహాన్ని బందరు మండలం పెద్దపట్నం శివారు సముద్ర తీరాన సోమవారం తెల్లారుజామున స్థానికులు గుర్తించారు. కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై మచిలీపట్నం తరలించే ప్రయత్నం చేశారు. పోలీసులు ద్విచక్ర వాహనాన్ని నిలువరించి ప్రత్యేక వాహనంలో మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గొడుగుపేటకు చెందిన గోళ్ళ నవీన్ కుమార్ ఆదివారం తన స్నేహితులతో కలిసి బీచ్‌కి వెళ్లాడు. సముద్రంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు అలల ఉధృతికి కొట్టుకుపాయాడు. సోమవారం పెద్దపట్నం వద్ద సముద్ర తీరాన విగత జీవిగా కనిపించాడు. నవీన్ అదృశ్యంపై బందరు రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పోలీసుల వైఫల్యం లేదు:బందరు డిఎస్‌పి మాసూం బాషా

మంగినపూడి బీచ్ గల్లంతైన విద్యార్థి మృతదేహాన్ని తరలించడంలో పోలీసుల వైఫల్యంలేదని డిఎస్‌పి మాసుం బాషా పేర్కొన్నారు. మృతదేహం పెద్దపట్నం బీచ్ ఒడ్డుకు కొట్టుకు వచ్చిందన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా బైకుపై తరలించే ప్రయత్నం చేశారన్నారు. మార్గమధ్యలో పోలీసులు వారిని నిలువరించి మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో ఆస్పత్రికి తరలించారని డిఎస్‌పి తెలిపారు.

ఇప్పటంలో వైఎస్ఆర్ విగ్రహం తొలగింపు

- మరో విగ్రహం చుట్టూ కంచె ఏర్పాటు



వైఎస్ రాజశేఖర్ విగ్రహాన్ని పక్కకు తీస్తున్న పొక్లెయినర్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా ఎంటిఎంసి (మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్) పరిధిలోని ఇప్పటంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని అధికారులు సోమవారం తొలగించారు. ఇటీవల రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో ఇళ్లు కూల్చివేత తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఇళ్లతోపాటు గాంధీ, నెహ్రూ, అబ్దుల్ కలాం విగ్రహాలను తొలగించి స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉంచారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను తొలగించకుండా ముళ్ల కంచె వేసి పోలీసు రక్షణ ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్ విగ్రహాలను తొలగించకుండా వదిలివేయడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పటం పర్యటన సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ సైతం అధికారుల తీరుపై ప్రశ్నించారు. రోడ్డు విస్తరణపై హైకోర్టు స్టే ఇచ్చిన దృష్ట్యా రెండో విగ్రహం జోలికెళ్లలేదు.

డిసెంబరు ఆఖరుకు మౌలిక వసతులు

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడ్కో గృహాల్లో వసతుల లోపం లేకుండా చూడాలని, డిసెంబరు ఆఖరు నాటికి మౌలిక వసతులు కల్పించడంతోపాటు బ్యాంకు రుణాలు అందజేసే విధంగా చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన 40వేల గృహాల్లో మౌలిక వసతులు పూర్తి చేయాలన్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. రూ.259 చెల్లిస్తే 24 గంటల్లో విద్యుత్తు కనెక్షన్ ఇస్తారని మంత్రికి మున్సిపల్ కమిషనర్లు వివరించారు. జగనన్న నగర్‌లలో వీధి లైట్ల ఏర్పాటును అర్బన్ లోకల్ బాడీలు, శానిటేషన్ సిడిఎంఎలు చూడాలని మంత్రి సురేష్ అన్నారు. సమీక్షా సమావేశంలో టిడ్కో ఎండి శ్రీధర్, సిడిఎంఎ ప్రవీణ్‌కుమార్, మెప్మా ఎమ్‌డి విజయలక్ష్మి, టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నం.23/2022-2023, నిట్ నం.81, తేది:04.11.2022

గుంటూరు పరిధిలోని బాపట్ల మండలములో బేతపూడి గ్రామములోని నెం.1 మైనర్ డ్రెయిన్ పై కి.మీ 7.275 వద్ద సింగల్ లైన్ వంతెన నిర్మాణము చేయుట, అంచనా విలువ: రూ.46.00 లక్షలకు మంజూరైన పనికి టెండర్లు 11.11.2022 నుండి ఇ-ప్లాట్‌ఫారం **www.apeprocurement.gov.in** ద్వారా కోరబడుచున్నవి.

సం/- పర్యవేక్షక ఇంజనీరు,
పంచాయతీరాజ్ సర్కిల్, గుంటూరు.

DIPRNo.6611/CL/ADVT/1/1/2021-22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

సుమారు రూ.64.70 లక్షల విలువ గల 4 పనులకు నిట్ నం.70-73/టి.ఓ/టెండర్స్/2022-23, తేది: 02.11.2022 ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ **www.apeprocurement.gov.in** నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 19.11.2022 వరకు.

సం/- కార్యపాలక ఇంజనీరు,
(ర.భ) విభాగము, బాపట్ల.

DIPRNo.6613/CL/ADVT/1/1/2021-22

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम एक परिवार एक बैंक

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం.59ఎ-21-7/3, హై స్కూలు రోడ్డు, పటమట, విజయవాడ, ఎ.పి.-520007. టెలి: 0866-2431225

(రూలు 8(1) చూడండి స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు, **బ్యాంకు ఆఫు మహారాష్ట్ర, విజయవాడ శాఖ, విజయవాడ జోను** యొక్క అధీక్రుత అధికారిగా, ది సెక్యూరిటైజేషను & రీకనుస్ట్రక్షను ఆఫు ఫైనాన్సియలు అసెట్సు & ఎన్ఫోరెన్సు ఆఫు సెక్యూరిటీ ఇంటెరెస్టు యాక్టు, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్టు (ఎన్ఫోరెన్సు) రూల్సు 2002 యొక్క రూలు 8తో చదువబడే సెక్షను 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండు నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా దిగువ పేర్కొనబడిన సరాసరి మొత్తాలను దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, విజయవాడ వద్ద చీఫు జ్యుడీషియలు వారి కోర్టు ప్రకారం సర్ఫ్యులరు ఎం.పి.నం.2877/2022లో సి.ఎఫ్.నం.5058/2022లో అడ్వకేటు కమీషనరు, ది సెక్యూరిటీ ఇంటెరెస్టు ఎన్ఫోర్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **02.11.2022న** ఇందు దిగువ వివరించిన ఆస్తులను భౌతిక స్వాధీనంచేసుకొని, క్రింది సంతకందారుకు అప్పగించారు.

ఆస్తి ఇప్పుడు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ శాఖ వారి భౌతిక స్వాధీనంలో ఉంది.
బ్యాంకుకు తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు దిగువ విధంగా బ్యాంకుచేత స్వాధీనంచేసుకొనుట జరిగింది.

షెడ్యూలు

క్ర. సం.	రుణగ్రహీత/ తాకట్టుదారు/ హామీదారుల పేరు & బ్రాంచి	డిమాండ్ నోటీసు తేది	22.03.2022 నాటికి బకాయి మొత్తాలు	స్వాధీనతా తేది & విధానం	చర/స్థిరాస్తుల వివరణ
1	<u>రుణగ్రహీతలు</u> 1. మెసర్స్ శ్రీలక్ష్మి గణేష్ ఎంటర్‌ప్రైజెస్. 2. అల్లాడి నూకరాజు 3. బదే వేణు <u>తాకట్టుదారులు/ హామీదారులు</u> 1. మొంగం శ్రీను. 2. మొంగం కనక దుర్గ విజయవాడ శాఖ.	22/03/2022	**రూ.55,48,641/-** (రూపాయలు యాభై ఐదు లక్షల నలభై ఎనిమిది వేల ఆరు వందల నలభై ఒకటి మరియు ముప్పై మూడు పైసలు మాత్రమే) 22.03.2022 నాటికి **రూ.71,102/-** (రూపాయలు డెబ్బై ఒక వేల నూటా రెండు మాత్రమే) మరియు దానిపై 23.03.2022 నుండి 10.95%తో వడ్డీ (2% పెనల్ వడ్డీతోసహా) వర్తించు ప్లస్ వ్యయాలు & ఇతర చార్జీలు.	02.11.2022 (భౌతిక స్వాధీనం)	తాకట్టుపెట్టిన ఆస్తి: కృష్ణ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిల్లో, విధ్యాధర పురం గ్రామం, ఆంజనేయస్వామి వాగు దగ్గర, విజయవాడ, కొత్తపేట వద్దగల, ఆర్.ఎస్.నం.387/23ఎ1సి1ఎ, మున్సిపల్ వార్డు నం.5/1, అసెస్‌మెంట్ నం.3451బి/1, కొత్త అసెస్మెంట్ నం.29580, డోర్ నం.4-2-12ఎ, విస్తీర్ణం 80-38చ.గ.ల సైటు ఏరియా మరియు గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్తులతో ఆర్.సి.సి.రూఫ్ భవనము. సరిహద్దులు: తూర్పు: జాయింట్ దారి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, పడమర: తోనంగి ధర్మా రావు ఆస్తి, ఉత్తరం: పత్నాయకుని సత్యనారాయణ ఆస్తి. సేల్‌డీడ్ నం.8678/2006- విజయవాడ జిల్లా, ఎస్ఆర్ఒ, గాంధీనగర్, విజయవాడ వద్ద మొంగం శ్రీను, తండ్రి రామారావు పేర.

తేది: **07.11.2022**
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్,
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ శాఖ తరపున.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

పాసుమర్రు శాఖ,
కళామందిర్ సెంటర్, చిలకలూరిపేట్-522616,
టెలి నం.లు08647253043

ఎన్ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటె కొరకు చట్టం 54 ఆఫ్ 2002 యొక్క సెక్షను 13(2) క్రింద ప్రకటన

తేది: 19.10.2022

డిమాండు నోటీసు

ఫ్రం,
అధీక్రుత అధికారి, యూనియను బ్యాంకు ఆఫు ఇండియా చట్టం 54 ఆఫు 2002 క్రింద పాసుమర్రు శాఖ.

టు: **రుణగ్రహీతలు: 1) అన్నపరెడ్డి శ్రీనివాస రావు** తండ్రి కీ॥శే॥ వేంకటేశ్వర్లు, డోర్ నం.30-26/1, కెపి రోడ్డు, ఎస్ఆర్ఎంటి ట్రాన్స్‌పోర్ట్స్, చిలకలూరిపేట్, పాలమర్రు జిల్లా, పిన్: 522616, **సహ-రుణగ్రహీత/ హామీదారులు: 2. శ్రీమతి అన్నపరెడ్డి జయలక్ష్మి** భర్త శ్రీనివాస రావు, డోర్ నం.30-26/1, కెపి రోడ్డు, ఎస్ఆర్ఎంటి ట్రాన్స్‌పోర్ట్, చిలకలూరిపేట్, పలనాడు జిల్లా, పిన్: 522616. **3) ఏకాంబర్పు వెంకట శివ కుమార్,** డోర్ నం.37-221/1, బ్రహ్మంగారి వీధి, పురుషోత్తమపట్నం, చిలకలూరిపేట, పలనాడు జిల్లా, పిన్:522616.

సర్/మేడం,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి మీరు దిగువ రుణ సదుపాయాలను పొందియున్నారని దయచేసి గమనించగలరు.

క్ర.సం.	రుణం/సదుపాయం	పరిమితులు	30.09.2022 నాటికి బకాయి
1	యూనియన్ తాకట్టు రుణం (330306680007541)	Rs.25,00,000/-	Rs. 34,54,564.50p

తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు దిగువ విధంగా:
అన్నపరెడ్డి జయలక్ష్మి పేరున ఉన్న డోర్ నం.807, డోర్ నం.30-206, బ్లాక్ నం.30, కెపి రోడ్డు, పోలేరమ్మ టెంపుల్, చిలకలూరిపేట్ మున్సిపాలిటీ మరియు ఎస్ఆర్ఓ, ఇప్పుడు పలనాడు జిల్లా (ఆం.ప్ర) వద్దగల దానిపై భవనంతో 72చ.గ.ల విస్తీర్ణంతో నివాసిత స్థలము యొక్క మొత్తం భాగం. సరిహద్దులు (పత్రం ప్రకారం): **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** శీలం సీతయ్య మరియు ఈ ఆస్తి మధ్యలో జాయింట్ గోడ, **తూర్పు:** షేక్ కలీష ఆస్తి; **పడమర:** షేక్ కలిష మరియు ఈ ఆస్తి మధ్యలో వర సందు.

ఆర్‌బిఐ మార్గదర్శకాల కాలవ్యవధి ముగిసినందున అసలు రుణం/సదుపాయం మరియు/లేదా వాయిదాలు/ వడ్డీ లేదా రెండూ, మరియు/లేదా ఖాతా తిరిగి చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందినందను, మీ ఖాతా ఒప్పందాల ప్రకారం తగిన వడ్డీతో **30.09.2022 నాటికి రూ.34,54,564.50పై.లు (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల అరవై నాలుగు మరియు యాభై పైసలు మాత్రమే)లను** ఉమ్మడిగా మరియు విడివిడిగా మీరందరు చెల్లించగలరు. ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా అప్టు డేట్ వడ్డీతోపాటు సదరు బకాయిలను చెల్లించవలసిందిగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, బ్యాంకు ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ (54 ఆఫ్ 2002), అనగా పై వివరించిన బ్యాంకు యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ క్రింద ఇవ్వబడినట్లుగా, కోర్టు ప్రవేయం లేకుండా, మొత్తాల రికవరికి ఆస్తుల హైపోతికేటెడ్/తాకట్టుపెట్టిన ఆస్తులపై దిగువ ప్రమాలలో ఏదేని ఒకటి లేదా అనేకంను వినియోగించుట జరుగుతుంది.

1. సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం మరియు రియలైజ్ రూపేనా బదిలీచేయు హక్కులతోపాటు, సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకోబడును; 2. సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం మరియు రియలైజ్ రూపేనా బదిలీచేయు హక్కులతోపాటు సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ చేపట్టబడుతుంది. 3. సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా స్వాధీనంచేసుకున్న, ఏదైతే సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణకు ఎవరైనా వ్యక్తిని (ఇందు తదుపరిగా మేనేజర్ అనబడును) ను నియమించుట జరుగుతుంది. 4. రుణగ్రహీత నుండి సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఏవేని సేకరణచేయదలచిన మరియు ఎవరి నుండైన బాకీయున్న లేదా రుణగ్రహీతలకు బకాయి వున్న, సెక్యూర్డ్ డెట్‌కు చెల్లించుటకు తగినంత నగదు కలిగియున్న వారు, ఏ సమయమునైనా వ్రాతపూర్వకంగా నోటీసు ద్వారా కోరవచ్చును. ఈ నోటీసు స్వీకరణ తరువాత, సెక్యూర్డ్ అసెట్స్‌ను మీరు అమ్మకం, లీజు లేదా ఏదేని ఇతర విధానాలు రూపేనా బదిలీచేయలేరు. అమ్మకపు ప్రక్రియలుతో బ్యాంకు బాకీయున్న మొత్తాలుతో సంతృప్తిచెందనట్లైతే మిగతా మొత్తాల కొరకు షార్ఫీసీ యాక్ట్ 54 ఆఫ్ 2002లో లేదా అవసరమైనట్లుగా ఏదేని ఇతర చట్టం క్రింద ఇవ్వబడినట్లు మీ పై చట్టబద్ధమైన చర్యలు తీసుకోబడుతాయి మీరందరు ఉమ్మడిగా మరియు విడివిడిగా అన్ని ఖర్చులు మరియు దానికి తగినట్లు చెల్లించవలెను. సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు ప్రజల నుండి టెండర్ లేదా ప్రైవేట్ ట్రీటి లేదా బహిరంగ వేలం లేదా కొటేషన్లు కొరకు, నోటీసు ప్రచురించు తేదికి ముందు ఏదేని సమయంలో బ్యాంకుచే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోపాటు బ్యాంకు బకాయిలను చెల్లించుట ద్వారా మీకు అందుబాటులోని విడిపించుకొను హక్కులు చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నియమాల క్రింద ఉంటాయని గమనించగలరు. ఏదేని ఇతర చట్టం క్రింద అందుబాటులోగల బ్యాంకు హక్కులకు పక్షపాతంలేకుండా ఈనోటీసు తాజాగా జారీచేయబడినది.

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

POONAWALLA HOUSING FINANCE Apna Ghar, Apni Pehchan

పూనవాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇంతకుమునుపు మాగ్మ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)
రిజిష్టర్డ్ కార్యాలయం: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్క్, సర్వే నం.79/1, ఘోర్పడి, ముంధ్వా రోడ్, పూణే-411036

అనుబంధం IV - రూల్ 8(1) చూచుటరి స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఆ తరువాత ఇక్కడ "సదరు చట్టం"గా సూచించడమైనది) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ, పైన కార్పోరేట్/రిజిష్టర్ కార్యాలయం యొక్క పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుమునుపు మాగ్మ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది) యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు దిగువ రుణగ్రహీతలను పిలుస్తూ దిగువ తేదిన డిమాండ్ నోటీసు జారీచేయబడింది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని కింద తెలిపిన తేదీనాడు దిగువసంతకందారుడు 5 నవంబర్, 2022న స్వాధీనపరుచుకోవడమైనదని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్నీ ఇక్కడ హెచ్చరించడమేమనగా ఆస్థితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్థితో ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీని పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుమునుపు మాగ్మ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది) యొక్క చార్జ్‌కు లోబడి జరుపవలెను.

సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు శ్రద్ధ వహించవలెను. స్వాధీనత తీసుకున్న ఆస్థి వివరాలు దిగువన ఇవ్వబడినాయి:

క్ర. సం	రుణగ్రహీతల పేరు	ఆస్థి వివరణ	స్వాధీనం తీసుకున్న తేది	డిమాండ్ నోటీసు చట్టబద్ధత తేది	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)
1.	నల్లమోతు అనిల్ కుమార్, నల్లమోతు మంజూష.	గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, ప్రస్తుత కొరిటేపాడు ఉపజిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్‌లో గోరంట్ల గ్రామం వద్ద ఉన్న స్థలం యొక్క తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.118/1, పరిధిలో ఎకరాలు 1.80 సెంట్లు, ప్లాట్ నం.5 పరిధిలో 406 చ.గజాలు. సైట్ కట్టుదిట్టమైన: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.6 యొక్క సైట్, ఉత్తరం: కరసాని రామిరెడ్డి యొక్క సైట్, దక్షిణం: 33 అడుగుల వెడల్పు రోడ్డు. పైన పేర్కొన్న సైట్‌లో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా యొక్క 40.06 చ.గజాలు. లేదా 33.95 చ.మీటర్లు. గోల్డెన్ హైట్స్ యొక్క సైట్ వద్ద 3వ అంతస్తు, బేరింగ్ డబుల్ బెడ్రూం, ఫ్లాట్ నం.401 (సెమీ ఫినిష్డ్ స్కెలిటన్) కట్టుదిట్టమైన: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: లిఫ్ట్, కారిడార్ మరియు మెట్లకేస్, ఉత్తరం: ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దులు 1150 చ.అడుగులు (కామన్ ఏరియాతో) స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్‌పార్కింగ్ తో అన్నీ ఇతర కామన్ పాసేజెస్.	05/11/2022	22/01/2022	**Loan No. HL/0219/H/14/100093 Rs. 2974589/-** (ఇరవై తొమ్మిది లక్షల డెభై నాలుగు వేల ఐదు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) రియలైజేషన్ నాటికి 12.80 శాతం పి.ఎ. వడ్డీతో కలుపుకొని 22.01.2022 నాడు చెల్లించవలసిన మొత్తం.
2.	షేక్ జాన్‌సైదా, షేక్ మస్తాన్ బీ.	గుంటూరు జిల్లా, పెదకాకాని ఉపజిల్లా, నంబూరు గ్రామ పంచాయతీ ఏరియా నంబూరు గ్రామం వద్ద ఉన్న తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం. 411-2హెచ్, కవర్ చేయబడిన పరిధిలో ఎసి. 0.37 సెంట్లు., మరియు డో.నం.412-1ఎఫ్ కవర్ చేయబడిన పరిధిలో ఎసి 0.37 సెంట్లు, డో.నం. 412-1బి కవర్ చేయబడిన పరిధిలో ఎసి.0.04 సెంట్లు, డో.నం.411-2జి కవర్ చేయబడిన పరిధిలో ఎసి.0.41 సెంట్లు, సింగిల్ కవరింగ్ పరిధిలో ఎసి.0.65. 1-4 సెంట్లు లేదా 3158.1 చ.గజాలు మరియు బయటకు కవర్ చేయబడిన పరిధిలో 178.3-4 చ.గజాల యొక్క ఆర్‌సిసి దాబా ఇల్లు. కట్టుదిట్టమైన: తూర్పు: 6 అడుగుల వెడల్పు ఉమ్మడి బజార్, దక్షిణం: విక్రేత యొక్క మిగిలిన స్థలం, దక్షిణం: విక్రేత యొక్క మిగిలిన స్థలం, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు ఉమ్మడి రోడ్డు. ఈ సరిహద్దులు కవర్ చేయబడిన పరిధిలో 178.3-4 చ.గజాలు. లేదా 149.03 చ.మీటర్ల ఆర్‌సిసి ధాబా ఇల్లు.	05/11/2022	18/11/2021	**Loan No. HM/0219/H/16/100310 Rs. 2043921/-** (ఇరవై లక్షల నలభై మూడు వేల తొమ్మిది వందల ఇరవై ఒక రూపాయలు మాత్రమే) రియలైజేషన్ నాటికి 15.81 శాతం పి.ఎ. వడ్డీతో కలుపుకొని 11.11.2021 నాడు చెల్లించవలసిన మొత్తం.

ప్రదేశం: గుంటూరు,
తేది: 08.11.2022.

సం/- అధీకృత అధికారి
పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇంతకుమునుపు మాగ్మ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)

సంపాదకీయం

మునుగోడు తీర్పు

తెలంగాణాలో ఉమ్మడి నల్గొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించి టిఆర్ఎస్‌కు ఘన విజయం కట్టబెడుతూ ప్రజలిచ్చిన తీర్పు భవిష్యత్‌కు పునాది. బిజెపి జమానాలో దేశం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో చారిత్రక ఆవశ్యకతను 'మునుగోడు' చాటి చెప్పింది. అన్ని విధాలా విఫలమవడమే కాకుండా ప్రజల్లో మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపిని అధికారం నుంచి తొలగించే లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అవసరమైన రాజకీయ పొందికలకు మునుగోడు దిక్సూచిగా నిలిచింది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడానికి ముందు నుంచే అత్యంత ఉత్కంఠ రేపిన మునుగోడు పోలింగ్ మొన్న 3న జరగ్గా, ఆదివారం ఉద్విగ్న క్షణాల మధ్య ఓట్ల లెక్కింపు నిర్వహించారు. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై అధికార టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందారు. టిఆర్ఎస్ అభ్యర్థికి 10 వేలకుపైన మెజార్టీ లభించింది. సిట్టింగ్ సీటు కోల్పోయిన కాంగ్రెస్, మూడవ స్థానానికి దిగజారడమే కాకుండా డిపాజిట్ సైతం దక్కించుకోలేక చతికిలపడింది. టిఆర్ఎస్‌కు 43 శాతం ఓట్లు రాగా బిజెపికి 38.4 శాతం ఓట్లు వచ్చాయి.

మునుగోడు ఉప ఎన్నికను బలవంతంగా రుద్దింది బిజెపినే. గత ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ తరపున గెలుపొందిన రాజగోపాల్‌రెడ్డిని బిజెపి ఆకర్షించింది. ఆ మచ్చను తుడిచేయడానికి రాజగోపాల్‌రెడ్డితో రాజీనామా చేయించి ఉప ఎన్నికల బరిలోకి దింపింది. బిజెపి జిత్తులను స్వతహాగా కమ్యూనిస్టు ప్రభావం కలిగిన మునుగోడు ప్రజలు బిజెపిని ఓడించి తమ చైతన్యాన్ని చాటారు. తెలంగాణలో ఎప్పటి నుంచో ఉనికి చాటుకోవాలని ఉబలాటపడుతున్న బిజెపి, హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కొన్ని కార్పొరేటర్ స్థానాలను కైవసం చేసుకొని, తదుపరి దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో అభ్యర్థుల ప్రాబల్యంతో గెలిచింది. నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో ఓడినప్పటికీ, 2023 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మునుగోడులో హంగు, ఆర్భాటాలతో బిజెపి తలపడింది. బిజెపి ఆశలను ప్రజలు ఓటు అనే ఆయుధంతో చిదిమేశారు. ధాన్యం కొనుగోలు మొదలుకొని నిధుల బదిలీ వరకు బిజెపి తెలంగాణకు చేసిన అన్యాయం ముందు ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు చేసిన ఉద్రేక, విద్వేష ప్రసంగాలు ఎంత మాత్రం నిలబడలేకపోయాయి. ఇదే సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్‌ఎల కొనుగోలుకు బిజెపి చేసిన కుట్ర బయటపడటంతో మోడీ, అమిత్‌షా పరువు పోయింది. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు బిజెపి ఎంతకైనా బరితెగిస్తుందనడానికి కర్ణాటక, మహారాష్ట్ర ఉదాహరణ. తెలంగాణలోనూ ఆ పార్టీ అటువంటి కుయుక్తులే పన్నుతోందని లోకానికి వెల్లడయింది.

మునుగోడులో టిఆర్ఎస్ విజయం రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు దిశా నిర్దేశం చేసింది. కేంద్రంలో బిజెపిని నిలువరించేందుకు బిఆర్ఎస్ పేరిట జాతీయ పార్టీ పెట్టిన కెసిఆర్‌కు ఇదొక అనుభవం. బిజెపిని దేశానికి శత్రువుగా పేర్కొని, ఆ పార్టీని ఓడించాలన్న లక్ష్యాన్ని సాకారం చేసేందుకు మునుగోడులో వామపక్షాలు తమ వంతు పాత్ర పోషించాయి. బిజెపిని ఓడించగలిగే టిఆర్ఎస్‌కు మద్దతిచ్చాయి. వామపక్షాల మద్దతు టిఆర్ఎస్ గెలుపునకు తోడ్పడింది. గత ఎన్నికల్లో కంటే టిఆర్ఎస్‌కు చాలా చోట్ల ఓట్లు పెరగడానికి వామపక్షాల మద్దతే కారణమని పలు విశ్లేషణలు తెలుపుతున్నాయి. మునుగోడు ఎన్నికల సమయంలోనే రాహుల్‌గాంధీ జోడో యాత్ర తెలంగాణలో సాగినప్పటికీ ఆ పార్టీకి ఎంతమాత్రం ఉపయోగపడలేదు. గత ఎన్నికల్లో మునుగోడులో 49 శాతం ఓట్లతో గెలిచిన కాంగ్రెస్, ఇప్పుడు పది శాతం ఓట్లే తెచ్చుకోవడం ప్రజల్లో ఆ పార్టీ ప్రతిష్ట క్షీణతను తెలుపుతుంది. గత ఎన్నికల్లో 6.5 శాతం ఓట్లు తెచ్చుకున్న బిజెపికి ఇప్పుడు 38 శాతం వచ్చాయంటే కాంగ్రెస్ ఓటు అటు బదిలీ అయిందని స్పష్టమవుతోంది. ఇది ఓ హెచ్చరిక. ప్రజలకు అత్యంత ప్రమాదకారిగా తయారైన బిజెపిని ఓడించేందుకు లౌకిక, ప్రజాస్వామ్య, ప్రాంతీయ పార్టీలు కలిసి రావాలి. అప్పుడే బిజెపిని అధికారానికి దూరం పెట్టడం సాధ్యమవుతుంది. మునుగోడు ఎన్నిక నేర్పుతున్న పాఠమిదే. బిజెపికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతిచ్చే వైసిపి, టిడిపి, జనసేన వంటి ప్రాంతీయ పార్టీలు ఈ వాస్తవాన్ని గ్రహించాలి.

మంచి మాట

చివరి వరకూ పోరాడగలిగే ధైర్యం వుంటేనే ఎలాంటి పరిస్థితుల మధ్య అయినా విజయం సాధించవచ్చు.
- చేగువేరా

బ్రిటిష్ కార్పొరేట్ ఫైనాన్స్ శక్తుల విజయం

లండన్ మహానగరంలో లివర్ పూల్ స్టేషన్‌కి ఒక చదరపు కి.మీ పరిధిలో ఉన్న ప్రాంతం బ్రిటిష్ ఫైనాన్సు పెట్టుబడికి దుర్గంగా ఉంది. ఇప్పుడు ఆ బ్రిటిష్ ఫైనాన్స్ పెట్టుబడి పూర్తి పైచేయి సాధించింది. తన విశ్వాసాన్ని కోల్పోయిన ఒక ప్రధానమంత్రిని కేవలం 44 రోజుల్లోనే సాగనంపడమే కాదు, తను ఎంపిక చేసిన ఇంకొక వ్యక్తిని వెంటనే ఆ స్థానంలో కూర్చోబెట్టగలిగింది. ఆసియా సంతతికి చెందిన మొదటి బ్రిటిష్ ప్రధాని అని, మొదటి హిందూ ప్రధాని అని-ఇలా రకరకాలుగా రిషి సునాక్ గురించి చెప్పుకుంటున్నారు. భారతదేశంలో అతని నియామకం గురించి ఎంత హడావుడి చేసినప్పటికీ, రిషి సునాక్‌కు సంబంధించిన ఈ వివరాలకు ఏ మాత్రమూ ప్రాధాన్యత లేదు. అతడు బ్రిటిష్ ఫైనాన్స్ పెట్టుబడి ఎంచుకున్న వ్యక్తి అన్నదే ప్రధానం. గోల్డ్‌మన్ సాక్స్ సంస్థలో అతను ఉద్యోగిగా ఇదివరకు పని చేశాడు. హెడ్జ్ ఫండ్ మేనేజర్‌గా వ్యవహరించాడు. అతను ద్రవ్య పెట్టుబడి ప్రపంచం నుండి వచ్చిన వ్యక్తి. కార్పొరేట్ ఫైనాన్స్ మనిషి.

ప్రభాత్ పట్నాయక్

బ్రిటిష్ ఫైనాన్స్ పెట్టుబడి బ్రిటిష్ రాజకీయాలను శాసించగలుగుతోంది అంటే దానికి కారణం కన్జర్వేటివ్ పార్టీ అందుకు సరిగ్గా సరైన పనిముట్టుగా తోడ్పడడమే. గతంలో ప్రధానిగా వ్యవహరించిన మార్గరెట్ థాచర్ బ్రిటిష్ కార్పొరేట్ ఫైనాన్స్ శక్తుల వత్తిడి కారణంగా రాజీనామా చేయవలసి వచ్చినపుడు ఆమె ఈ విధంగా వాపోయారు:

"నేను ఎన్నడూ ఏ సాధారణ ఎన్నికలలోనూ ఓడిపోలేదు. బ్రిటిష్ పార్లమెంటు విశ్వాసాన్ని ఎన్నడూ కోల్పోలేదు. కన్జర్వేటివ్ పార్టీలో మెజారిటీ నావైపే ఎప్పుడూ మొగ్గు చూపారు. కాని నేను ఇప్పుడు పదవి కోల్పోవలసి వచ్చింది". ప్రస్తుతం లిజ్ ట్రస్ కూడా అదే విధంగా చెప్పుకోవచ్చు. నిజానికి ఆమె "నేను పోరాడతానే తప్ప రంగం వదిలిపెట్టి పోయేదాన్ని కాదు" అని ప్రకటించారు. కాని ఆ మర్నాడే ఆమె ఎవరికీ అంతుపట్టని విధంగా పదవిని కోల్పోయారు.

కన్జర్వేటివ్ పార్టీ లోపల అంతర్గతంగా "1922 కమిటీ" అనే వేదిక పైకి పెద్దగా కనిపించకుండా పనిచేస్తూ వుంటుంది. ఆ పార్టీ నాయకత్వ ఎంపికలో గాని, నాయకత్వాన్ని కొనసాగించడంలో గాని ఈ కమిటీ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుంది. మంత్రివర్గంలో, వారి సిబ్బందిలో బ్రిటిష్ కార్పొరేట్ ఫైనాన్స్ మనుషులు ఉంటారు. వారిలో కొందరికి ఆ పదవీ కాలం అయిపోయాక కార్పొరేట్ ఫైనాన్స్ సంస్థలలో మంచి ఉద్యోగాలు కూడా సిద్ధంగా ఉంటాయి. అంతేగాక ఈ 1922 కమిటీ ద్వారా వెనుక నుండి చక్రం తిప్పే మనుషులు కూడా బ్రిటిష్ కార్పొరేట్ ఫైనాన్స్ తరపున వ్యవహరిస్తూ వుంటారు. ఇక మీడియా కూడా వీరికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని మలిచే పనిలో ఉంటుంది. ఆ విధంగా పైకి కనిపించే ప్రభుత్వ యంత్రాంగంతో బాటు, రాజకీయ పార్టీ లతో బాటు, కనిపించని విధంగా బ్రిటిష్ కార్పొరేట్ ఫైనాన్స్ ఆ దేశం మీద తన పట్టు కొనసాగిస్తూ వుంటుంది. మరి ఈ బ్రిటిష్ కార్పొరేట్ ఫైనాన్స్

> **అందుచేత అటు పన్ను రాయితీలు, ఇటు ప్రభుత్వ వ్యయం తగ్గింపు-రెండూ ఒకేసారి అమలు జరిగినప్పుడు దేశంలో వచ్చే మొత్తం లాభాలలో కార్పొరేట్లకు వచ్చే వాటా పెరుగుతుంది. అదే సమయంలో చిన్న, మధ్య తరహా పెట్టుబడిదారుల వాటా తగ్గుతుంది.**



> **భారతదేశంలో అతని నియామకం గురించి ఎంత హడావుడి చేసినప్పటికీ, రిషి సునాక్‌కు సంబంధించిన ఈ వివరాలకు ఏ మాత్రమూ ప్రాధాన్యత లేదు. అతడు బ్రిటిష్ ఫైనాన్స్ పెట్టుబడి ఎంచుకున్న వ్యక్తి అన్నదే ప్రధానం. గోల్డ్‌మన్ సాక్స్ సంస్థలో అతను ఉద్యోగిగా ఇదివరకు పని చేశాడు. హెడ్జ్ ఫండ్ మేనేజర్‌గా వ్యవహరించాడు. అతను ద్రవ్య పెట్టుబడి ప్రపంచం నుండి వచ్చిన వ్యక్తి. కార్పొరేట్ ఫైనాన్స్ మనిషి.**

వర్గం లిజ్ ట్రస్ కన్నా రిషి సునాక్ వైపే మొగ్గు చూపడానికి కారణం ఏమిటి? అతను గతంలో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా, హెడ్జ్ ఫండ్ మేనేజర్‌గా వ్యవహరించడమో, లేక అతను స్వయంగా ఒక శతకోటీశ్వరుడు కావడమో ముఖ్యం కాదు. అతని ఎజెండాయే ముఖ్యం. లిజ్ ట్రస్ కార్పొరేట్లకు పన్ను రాయితీలను ప్రకటించింది. ఆ మేరకు బడ్జెట్ లోటు పెంచాలని ప్రతిపాదించింది. దానికి భిన్నంగా రిషి సునాక్ పన్ను రాయితీలను, ఇంకా అటువంటి మరికొన్ని రాయితీలను ఇవ్వడంతోబాటు, బడ్జెట్‌లో ద్రవ్యలోటు పెంచకుండా చర్యలు తీసుకోబోతున్నాడు (మరి ద్రవ్యలోటు పెరగకుండా ఉండడానికి కార్మికులమీద అదనపు పన్నులు వేస్తాడా? ఇప్పుడైతే అది సాధ్యపడేలా లేదు మరి). ఐతే బ్రిటిష్ ఫైనాన్స్ పెట్టుబడి ద్రవ్యలోటు లేని పన్ను రాయితీల వైపే ఎందుకు మొగ్గు చూపుతోంది? తనకు వచ్చే పన్ను రాయితీల కారణంగా ద్రవ్యలోటు పెరిగితే దానికి పోయేదేమిటి?

ఫైనాన్స్ పెట్టుబడి ఎప్పుడూ కూడా ద్రవ్య లోటు ఎక్కువగా ఉండకూడదన్న వైఖరినే తీసుకుంటుంది. అందుకనే అంతర్జాతీయ ద్రవ్యపెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతున్న ప్రస్తుత కాలంలో దాదాపు అన్ని దేశాలలోనూ ద్రవ్య లోటును నియంత్రించి, దేశ స్థూల జాతీయోత్పత్తిలో (జిడిపి లో) ఒకానొక శాతానికి మించకుండా ఉండే విధంగా చట్టాలు రూపొందించారు. అమెరికా మాత్రం దీనికి మినహాయింపు. దాని రూటే వేరు. ఇప్పుడు బ్రిటన్ లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ద్రవ్యలోటును మరింత పెంచే చర్యలను కార్పొరేట్ ఫైనాన్స్ ఇంకా గట్టిగా వ్యతిరేకిస్తుంది.

ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉన్న కాలంలో ద్రవ్యలోటును ఇంకా పెంచితే దాని వలన స్థూల డిమాండ్ పెరుగుతుంది. అందువలన ఉపాధి కల్పన పెరుగుతుంది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఈ పరిస్థితులు అటు ద్రవ్యోల్బణాన్నీ, ఇటు కార్మికవర్గ సంఘటిత శక్తినీ పెంచుతాయి. ఇంకోవైపు ద్రవ్యపెట్టుబడి రూపంలో ఉండే ఆస్తుల నిజ విలువలు తగ్గిపోతాయి. అందుకే కార్పొరేట్ ఫైనాన్స్ శక్తుల ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉన్న కాలంలో ద్రవ్య లోటు ఎక్కువ కాకూడదని బలంగా కోరుకుంటాయి. ఐతే ద్రవ్య లోటు ఫలితంగా కార్పొరేట్ల లాభాలు (పన్నులు చెల్లించిన అనంతర లాభాలు) పెరుగుతాయి. అటువంటప్పుడు అంత గట్టిగా ద్రవ్యలోటును ఎందుకు కార్పొరేట్ ఫైనాన్స్ వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి?

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారుల లాభాల మొత్తం (పన్నుల చెల్లింపు అనంతర లాభాలు) పెట్టుబడిదారీ వర్గం చేసిన వినిమయం + వారు పెట్టిన పెట్టుబడి + ద్రవ్యలోటుతో సమానంగా ఉంటుంది. ఇందులో పెట్టుబడిదారులు చేసిన వినిమయం గాని, వారు పెట్టిన పెట్టుబడి గాని అదే సంవత్సరంలో వచ్చే లాభాలలో కనిపించవు. కాబట్టి వాళ్ళకి ఎంత ఎక్కువగా పన్ను రాయితీలు ఇచ్చినా, దాని వలన అదే ఏడాదిలో వారికి వచ్చే లాభాల మీద ఆ రాయితీల ప్రభావం ఏమీ ఉండదు. ఆ రాయితీల వలన ప్రభుత్వం కోల్పోయే ఆదాయాన్ని ద్రవ్యలోటు ద్వారా భర్తీ చేసినప్పుడే వారి లాభాలు ఆ ఏడాది పెరుగుతాయి. అంటే కార్పొరేట్లకు పన్ను రాయితీలు ఎంత భారీగా ఇచ్చినా, అదే మోతాదులో ప్రభుత్వ వ్యయాన్ని గనుక తగ్గించినట్టైతే పెట్టుబడిదారీ వర్గ లాభాలలో పెరిగేది ఏమీ ఉండదు.

ఐతే ఈ సూత్రం పెట్టుబడిదారీ వర్గం మొత్తంగా (అంటే మొత్తం అన్ని రకాల పెట్టుబడిదారులనూ కలిపి చూసినప్పుడు) చూసుకున్నప్పుడు మాత్రమే వర్తిస్తుంది. ఆ వర్గంలో పన్ను రాయితీలు కొందరికి మాత్రమే వర్తిస్తాయి. తక్కినవారికి రాయితీలు రావు. పైగా ప్రభుత్వ వ్యయం తగ్గినందువలన వారి లాభాలు మరింత తగ్గుతాయి కూడా. ప్రభుత్వం ప్రకటించే రాయితీలు ఎక్కువగా బడా కార్పొరేట్లకు వర్తిస్తాయి. అదే ప్రభుత్వ వ్యయం తగ్గినందువలన అన్ని తరగతుల పెట్టుబడిదారులకూ లాభాలు తగ్గుతాయి. అందుచేత అటు పన్ను రాయితీలు, ఇటు ప్రభుత్వ వ్యయం తగ్గింపు-రెండూ ఒకేసారి అమలు జరిగినప్పుడు దేశంలో వచ్చే మొత్తం లాభాలలో కార్పొరేట్లకు వచ్చే వాటా పెరుగుతుంది. అదే సమయంలో చిన్న, మధ్య తరహా పెట్టుబడిదారుల వాటా తగ్గుతుంది. ఫైనాన్సు పెట్టుబడి బడా కార్పొరేట్లకు పన్ను రాయితీలు ఇవ్వాలని కోరుతూనే, ఆ మేరకు ప్రభుత్వం తన వ్యయాన్ని తగ్గించుకోవాలని పట్టు పట్టడం వెనుక మూడు కారణాలు ఉన్నాయి. **మొదటిది:** ప్రభుత్వ వ్యయం తగ్గితే ఆ మేరకు నిరుద్యోగం పెరుగుతుంది. అదే ప్రభుత్వ వ్యయం పెరిగితే, ఆమేరకు నిరుద్యోగం తగ్గుతుంది. ప్రభుత్వ వ్యయంలో రూ.100 తగ్గిందనుకుందాం. అప్పుడు స్థూల డిమాండ్ కూడా రూ.100 తగ్గుతుంది. అదే రూ.100 ను కార్పొరేట్లకు పన్ను రాయితీగా ఇస్తే, దానివలన స్థూల డిమాండ్ రూ.100 మేరకు పెరగదు. ఎందుకంటే ఆ పన్ను రాయితీలో అధిక భాగాన్ని పెట్టుబడిదారుడు భద్రంగా దాచుకుంటాడే తప్ప ఆ మొత్తం రూ.100 పూర్తిగా పెట్టుబడి పెట్టడు. అందువలన పన్ను రాయితీ వలన స్థూల డిమాండ్ తగ్గుతుంది. దాని ఫలితంగా ఉత్పత్తి తగ్గుతుంది. అది నిరుద్యోగం పెరగడానికి దారి తీస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి నిరుద్యోగాన్ని మరింత పెంచడమే పరిష్కారం అని భావిస్తుంది (అప్పుడు స్థూల డిమాండ్ తగ్గిపోతుంది. మార్కెట్‌లో డబ్బు పరిమాణం తగ్గుతుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది. కాని పెట్టుబడిదారులకు లాభాలు తగ్గవు. ఎందుకంటే పెరిగిన నిరుద్యోగాన్ని అడ్డం పెట్టుకుని వాళ్ళు కార్మికులకిచ్చే వేతనాలను మరింత దిగ్గోస్తారు.).

రెండవది: పన్ను రాయితీలు ఇచ్చి, ఆ మేరకు ప్రభుత్వ వ్యయాన్నిత గ్గించినపుడు మొత్తంగా పెట్టుబడిదారీ వర్గానికి లాభాలలో పెరుగుదల లేకపోయినా, వచ్చిన లాభాల్లో బడా కార్పొరేట్ల వాటా పెరిగి, చిన్న పెట్టుబడిదారుల వాటా తగ్గిపోతుంది.

మూడవది: దేశంలో ద్రవ్య పెట్టుబడికి లాభాలు పెరుగుతున్నప్పుడు అది విదేశాలలోని ద్రవ్య పెట్టుబడిని మరింత ఎక్కువగా ఆకర్షిస్తుంది. తద్వారా దేశంలో ద్రవ్య పెట్టుబడి ద్వారా జరిగే మొత్తం వ్యాపారం పెరుగుతుంది.

ఐతే రిషి సునాక్ ఇంకా తన మొత్తం ఆర్థిక ప్యాకేజీని వెల్లడి చేయలేదు. ఒక విషయం స్పష్టం. అతడు ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడానికి మాత్రం కృతనిశ్చయంతో ఉన్నాడు. మరి ఎంతమేరకు కార్పొరేట్లకు పన్ను రాయితీలను ప్రకటిస్తాడో అది మాత్రం ఇంకా స్పష్టంగా తెలియదు. కాని రాయితీలు మాత్రం ఉంటాయి. పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ వుంటేనే పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి కొనసాగుతుందన్న మూఢ విశ్వాసం ఎటుదిరిగీ ఉంది కదా. అందుచేత రిషి సునాక్ ఆర్థిక కార్యక్రమం ఫైనాన్స్ కార్పొరేట్ దిగ్గజాలకు లాభాలను కురిపిస్తుంది. అదే సమయంలో నిరుద్యోగాన్ని కూడా పెంచుతుంది. అందుచేతనే కార్పొరేట్ ఫైనాన్స్ శక్తులకు లిజ్ ట్రస్ కన్నా రిషి సునాక్ పైనే ఎక్కువ అభిమానం ఉంటుంది. అందుకనే బ్రిటిష్ కార్మిక వర్గానికి లిజ్ ట్రస్ కన్నా రిషి సునాక్ వల్లనే ఎక్కువ తిప్పలు కలుగుతాయి.

రిషి సునాక్ విధానం వలన ద్రవ్యోల్బణం పెరగకుండా అదుపులో ఉంటుంది గనుకను, ద్రవ్యోల్బణం పెరిగితే దాని భారాలు కార్మికవర్గం మీద పడతాయి గనుకను రిషి సునాక్ ను కార్మిక వ్యతిరేకిగా ముద్ర వేయకూడదని భావించేవారు ఉండొచ్చు. కాని ఆ విధంగా భావించేవారు మరిచిపోతున్న విషయం ఏమంటే రిషి సునాక్ కార్మిక వర్గాన్ని బలి చేయడం ద్వారా మాత్రమే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలనుకుంటున్నాడు. ధరల పెరుగుదలను అదుపు చేయడానికి వేతనాల తరుగుదలను సాధనంగా చేయాలనుకుంటున్నాడు. ద్రవ్యోల్బణం పెరిగినా కార్మికుల వేతనాల నిజ విలువ తగ్గుతుంది. వేతనాల తరుగుదల జరిగినా అదే ఫలితం ఉంటుంది. రెండింటిలోనూ వేతనాలను తగ్గించడాన్నే కార్పొరేట్ ఫైనాన్స్ శక్తులు ఎందుకు కోరుకుంటాయంటే దానివలన ద్రవ్య పెట్టుబడి రూపంలో ఉన్న వారి ఆస్తుల విలువ తగ్గిపోకుండా ఉంటుంది. ప్రభుత్వ వ్యయంలో కోత పడితే దాని వలన నిరుద్యోగం పెరుగుతుంది. అంతే కాదు, ప్రభుత్వ సేవలు, సంక్షేమ కార్యక్రమాలు చాలా కుదించబడతాయి. రెండో ప్రపంచ యుద్ధానంతర కాలంలో బ్రిటన్‌లో ప్రవేశపెట్టిన ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యం వంటి సేవలు ఇప్పటికే నిధుల కోతతో కునారిల్లుతున్నాయి. ఇప్పుడు ప్రభుత్వ వ్యయం గనుక మరింత తగ్గితే, ఆ రంగాలు కోలుకోలేనంతగా దెబ్బ తింటాయి. దాని వలన ఎక్కువగా నష్టపోయేది బ్రిటిష్ కార్మికవర్గమే. మరి ఆ కార్మికవర్గం రిషి సునాక్ ఎజెండా అమలు జరగకుండా అడ్డుకోగలుగుతుందా?

(స్వేచ్ఛానువాదం)

> **రిషి సునాక్ కార్మిక వర్గాన్ని బలి చేయడం ద్వారా మాత్రమే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలనుకుంటున్నాడు. ధరల పెరుగుదలను అదుపు చేయడానికి వేతనాల తరుగుదలను సాధనంగా చేయాలనుకుంటున్నాడు.**

జనవాక్యం

మద్యపానం నిషేధిస్తేనే...

రాష్ట్రంలో ప్రభుత్వానికి ఆదాయం ఉందంటే అది సారాయి అమ్మకం మీదనే. అలాంటపుడు మద్యపాన నిషేధ కమిటీ ఎందుకు? దండగ. ప్రభుత్వం తక్షణమే మద్యం అమ్మకాలు ఎలా పెంచాలి అన్న ఆలోచన మానుకొని, మద్యపాన నిషేధంపై చూపు కేంద్రీకరించాలి. లక్షలాదిమంది కుటుంబాలను మద్య రక్కసి నుండి కాపాడాలి. వచ్చిన కాస్తంత ఆదాయాన్ని సారాయి తాగటానికి ఉపయోగిస్తు న్నారు. పూర్తిగా మద్యపాన నిషేధం జరిగితే లక్షలాది కుటుంబాలను బాగుపరచిన ట్లౌతుంది. ముఖ్యమంత్రికి నిజంగా పేద ప్రజల మీద ప్రేమ ఉంటే వెంటనే నిషేధం అమలు పరచాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య

పాలకుల పుణ్యమే

దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహనాల అమ్మకం పెరుగుతుంటే మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కారణాలు విశ్లేషిస్తే రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడం, పెట్రోల్ ధరలు అత్యధికంగా ఉండటం, రోడ్ల దుస్థితితో వాహనాల వినియోగం, కొనుగోళ్ళు తగ్గాయి! యువత ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లి ఇతర రాష్ట్రాలకు పోవడం మరో ముఖ్య కారణం! రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిన విపరిణామాలు ఒక్కొక్కటీ వెలుగు చూస్తున్నాయి. పాలకుల పుణ్యమే మరి.

- జి.రామకృష్ణ, ఏలూరు జిల్లా

అతి వేగం అనర్థదాయకం

ప్రతి ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల బారినపడి వేలాది మంది మృత్యువాత పడటం సర్వ సాధారణ విషయంగా మారిపోయింది. విచ్చలవిడిగా మందు సేవించి డ్రైవింగ్ కు ఉపక్రమించడం, వేళకాని వేళ రోడ్డు ప్రయాణాలకు బయలుదేరడం...ఈ రెండు కూడా మనిషి ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా కబళించి వేసే తీవ్ర హానికరమైన అంశాలే. ముఖ్యంగా ఈ తరం యువత పెద్దలు చెప్పే విషయాలను పెడచెవిన పెడుతున్నారు. వేగంగా వెళ్లడమే తమ అభిమతం అంటూ ఏ మాత్రం జాగ్రత్తలు పాటించకుండా బైకులపై జెట్ స్పీడ్ వేగంతో దూసుకుపోతున్నారు. బైక్, కార్ల రేసులు పెట్టుకొని మరీ ఢీ అంటే ఢీ అంటూ దుస్సా హసానికి ఒడిగడుతున్నారు. ఈ క్రమంలో... తమ ప్రాణాలను తామే చేజేతులారా హరించు కుంటుండటం, ఇతరుల ప్రాణాలను సైతం కబళిస్తుండటం అత్యంత బాధాకరం. ఇక పోలీసు డిపార్టుమెంట్ వారు ప్రతి ఏడాది భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు విప్లవాత్మక చర్యలకు నడుం బిగిస్తున్నప్పటికీ అవేవి కూడా రాష్ట్రవ్యాప్తంగా జరిగే వేలాది ఘోర రోడ్డు ప్రమాదాలను అరికట్టలేక పోతున్నాయి. ఏదేమైనా పోలీసు డిపార్టుమెంట్ వారు-వేగము థ్రిల్లింగ్‌గా, ఆసక్తికరంగా ఉంటుంది కాని అది మన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపి వేస్తుంది-అనే విషయాన్ని బాగా ప్రచారం లోకి తీసుకు రావాలి. వాటిని ధిక్కరించిన వారిని అత్యంత కఠినంగా శిక్షించేలా చాలా బలమైన చట్టాలను వాడుకలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'వేగం మన పాలిట శాపం, వేగానికి అడ్డుకట్ట వేస్తేనే మన ప్రాణాలు సురక్షితం' అనే అమూల్యమైన విషయాన్ని యువత గుర్తు పెట్టుకోవాలి. యువతా... మేలుకో!

- బుగ్గన మధుసూదనరెడ్డి,
బేతంచెర్ల, కర్నూలు జిల్లా!

ఇథనాల్ తయారీ భయాందోళనలు

ఇథనాల్ తయారు చేయడం ద్వారా పెట్రోల్ ధరలు తగ్గించవచ్చని పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. ఇథనాల్‌కు అవసరమైన ముడిసరుకు ఏమిటి? ఏఏ పదార్థాల ద్వారా తయారు చేస్తారు? అనే అనుమానం ప్రజల్లో వెంటాడుతున్నది. మొక్కజొన్న, బియ్యం, చెరుకు, పంటల వ్యర్థాల నుండి తయారౌతుందని, ఇథనాల్ నుండి లిక్కర్ కూడా తయారు చేస్తారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వినియోగించిన వ్యర్థాలను భూమి లోకి పంపించడం ద్వారా భూగర్భ జలాలు కలుషితమౌతాయని, అనారోగ్యం పాలౌతామని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి చూపించిన ఉత్సాహం, ప్రజలలో రేకెత్తుతున్న అనుమానాలను తీర్చడంలో శ్రద్ధ చూపడం లేదు. ప్రజల్లో నెలకొన్న అయోమయాన్ని పాలకులు, అధికారులు తొలగించిన అనంతరం పరిశ్రమ ఏర్పాటు చేయాలి.

- యర్రమోతు ధర్మరాజు.
ధవళేశ్వరం.

విమర్శ

దేశంలో విద్వేషం

కుటుంబంలో లోపాలు ఉంటే సర్దుకు పోవాలి. ఎవరైనా పరువును బజారుకు ఈడుస్తారా? అలాగే దేశం గురించి వేలెత్తి చూపే విధంగా విదేశాలకు అవకాశమిచ్చే రీతిలో ప్రవర్తించవచ్చా? అంటూ కమల నాథులు కలవరపడు తున్నారు. దేశాన్ని బదనాం చేస్తున్నారని నిందిస్తున్నారు. నిజమే, ఎవరు ఏ సందర్భంలో ఎందుకు చెప్పినా ఇప్పుడిది ఆలోచించాల్సిన అంశమే. అయితే ఈ సుభాషితం ముందుగా ఎవరికి వర్తింపచేయాలి? ఎవరు పాటించాలి? భారతీయులందరూ ఆలోచించాల్సిన అంశం. తమ మీద విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని ముస్లింలు విమర్శిస్తుండగా, ఈ మతం వారు తమ మతం మీద జీహాద్ ప్రకటించారని హిందూ మత పెద్దలుగా చెప్పుకొనే వారు ప్రతి ఆరోపణలు చేస్తున్నారు. మొత్తం మీద భారత్ అంటే మధ్య యుగాల నాటి మతవిద్వేష భూమిగా ప్రపంచం భావించేట్లు చేస్తున్నారనే భావం రోజు రోజుకూ పెరుగుతోంది.

ఇటువంటి స్థితిలో 2022 అక్టోబరు 21న సుప్రీం కోర్టు చరిత్రలో ఒక కొత్త అధ్యాయం తొడైంది. దాఖలైన ఒక కేసు ఏమవుతుంది అన్నది పక్కన పెడితే కోర్టు చేసిన పరిశీలన ఎంతో కీలకమైనది. న్యాయమూర్తులు కెఎం జోసెఫ్, హృషికేష్ రాయ్ బెంచ్ 'ఇది 21వ శతాబ్దం, మనం దేవుడిని ఎంతకు దిగజార్చాము? మనకు శాస్త్రీయ దృష్టి ఉండాలని ఆర్టికల్ 51 చెబుతున్నది. మతం పేరుతో జరుగుతున్నదేమిటి? ఇది విషాదం' అని చెప్పింది. మతం తటస్థంగా ఉండే దేశంలో విద్వేష వాతావరణం ఉందంటూ సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. తాము చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన ఆదేశాలు ఇస్లాంకు వ్యతిరేకంగా చేసిన ద్వేష పూరిత ప్రసంగాలకు మాత్రమే పరిమితం కాదని, ఏ మతానికి వ్యతిరేకంగా ఎవరు చేసిన వాటికైనా వర్తిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ పోలీసు అధికారులు అలాంటి ద్వేష పూరిత ప్రసంగాలను ఏ మతం వారు చేసినప్పటికీ వాటి గురించి ఎవరూ ఫిర్యాదు చేసినా, చేయకున్నా స్వంతంగా కేసులు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. తమ ఆదేశాలు పాటించకుంటే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ మూడు రాష్ట్రాల్లో ముస్లింలకు వ్యతిరేకంగా చేసిన ద్వేష పూరిత ప్రసంగాల గురించి జర్నలిస్టు షాహిన్ అబ్దుల్లా దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆర్టికల్ 51(ఏ) ప్రకారం ప్రతి ఒక్కరూ మౌలిక విధుల్లో భాగంగా శాస్త్రీయ దృష్టి, మానవత్వం, పరిశీలన, సంస్కరణ దృక్పధాన్ని పాటించాలని, భారత్ ఒక లౌకిక దేశంగా రాజ్యాంగం ఆలోచించిందని, భిన్న మతాలు, కులాలకు చెందిన వారు సామరస్య పూర్వకంగా జీవించకుంటే ప్రజల్లో ఇక సోదరభావమనేదే ఉండదని కోర్టు పేర్కొన్నది.

సుప్రీం కోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు ప్రపంచ జనావళిని, విశ్లేషకులను ఆకర్షించకుండా ఉంటాయా? మన పత్రికలను చదవరా, టీవీలను చూడరా? ఇప్పటికే విద్వేష ప్రసంగాలు మన దేశానికి పెద్ద మరకను అంటించాయి. దీనికి కారకులు ఎవరు అంటే మెజారిటీ, మైనారిటీ మతాలకు చెందిన ఓటు బ్యాంకు పార్టీలు, నేతలు, కుట్రదారులు, ఉన్మాదులు, వారి ప్రభావానికి లోనై తప్పుదారి పట్టినవారు తప్ప సామాన్య ప్రజలు కాదు. విద్వేష వాతావరణం ఏర్పడటానికి ఎవరిది ఎంత భాగం అంటే జనాభాలో ఎవరి వాటా ఎంత ఉంటే అంత అన్నది స్పష్టం. ఫిర్యాదును చూస్తుంటే దేశంలో విద్వేష వాతావరణం వ్యాపించినట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొన్నది. పిటీషనర్ తరపున న్యాయవాది కపిల్ సిబాల్ వాదిస్తూ విద్వేష ప్రసంగాల గురించి ఇప్పటికే సుప్రీం కోర్టు ముందు కేసులున్నాయని, నిరోధ చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశాలిచ్చినప్పటికీ అక్టోబరు తొమ్మిదిన ఢిల్లీలో జరిగిన ఒక సభలో ముస్లింల మీద విద్వేషాన్ని రెచ్చగొట్టినందున కోర్టును ఆశ్రయించినట్లు సిబాల్ చెప్పారు. ఢిల్లీలో ముస్లింలు చేసినట్లుగా చెబుతున్న ఒక హత్య గురించి విశ్వహిందూ పరిషత్ ఏర్పాటు చేసిన జన్ ఆక్రోశ్ నిరసన సభలో ఎంపీ పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ ప్రసంగిస్తూ పేరు ప్రస్తావించకుండానే ముస్లింలను సాంఘికంగా బహిష్కరించాలని పిలుపు ఇచ్చినట్లు దరఖాస్తుదారు పేర్కొన్నారు. పిటీషన్‌పై వాద ప్రతివాదనల సందర్భంగా అలాంటి పిలుపులు హిందువులకు వ్యతిరేకంగా కూడా ఇస్తున్నారని, ఉభయ పక్షాలు అందుకు పాల్పడుతున్నట్లు కోర్టు పేర్కొన్నది. ముస్లింలు కూడా విద్వేష ప్రసంగాలు చేస్తున్నారు కదా! అని పేర్కొన్నది. దాని మీద సిబాల్ స్పందిస్తూ వారిని మినహాయించాలని అనుకుంటున్నారా? ఎవరు అలాంటి విద్వేష ప్రసంగాలు చేసినా సహించకూడదు అని చెప్పారు. ఒక సామాజిక తరగతికి వ్యతిరేకంగా ఒక తరహా ప్రకటనను నొక్కి వక్కాణించాలని తాము చూడటం లేదని, తమకు ఆ సంగతి తెలుసునని కోర్టు పేర్కొన్నది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో బిజెపి అధికారంలో ఉంది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పాలన ఉన్నా పోలీసులు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటారు. ఇక్కడ జరుగుతున్న విద్వేష ప్రసంగాలు జనాభా దామాషా ప్రకారం చూసినా హిందూ ఉన్మాదులు చేస్తున్నవే ఎక్కువ. విద్వేష ప్రసంగాలపై ఎవరూ ఫిర్యాదులు చేయకున్నా పోలీసులు తమకు తామే కేసులు నమోదు చేయాలని దేశ సర్వోన్నత కోర్టు చెప్పిందంటే మన దేశంలో ఉన్న పరిస్థితి గురించి వేరొకరెవరో వేలెత్తి చూపాల్సిన అవసరం ఉందా? గతంలో అధికారంలో ఉన్న పార్టీలు లేదా ప్రభుత్వాలకు ఇలాంటి ఆదేశాలు ఎన్నడైనా జారీ చేసిన ఉదంతం ఉందా? ఎవరు సమాధానం చెబుతారు! ఇలాంటి పరిస్థితి రావటం మెజారిటీ రాష్ట్రాల్లో, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ని అభిశంసించటమే.

దేశంలో ఇలాంటి పాలకులు, వాతావరణం ఉన్నప్పుడు ఎవరో బదనాం చేసేందుకు చూస్తున్నారని గగ్గోలు పెట్టటం అంటే దొంగే దొంగని అరవటం తప్ప వేరు కాదు. విదేశాల్లో స్పందిస్తే జాతి దురహంకారం అని, దేశీయంగా స్పందించిన వారిని దేశద్రోహులని నిందిస్తూ ఎదురుదాడి చేస్తున్నారు.

- సత్య

★

రేఖా నెం. 2267/2022/జి2, తే. 07.11.2022 ది — కలక్టరు వారి కార్యాలయం, విజయనగరం

ఫారం నెం.VII

(2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింద షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములును మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముకై అనగా కేంద్ర గిరిజన యునివర్సిటీ నిర్మాణం కొరకు భూమి కావలయునని జిల్లా కలక్టర్, విజయనగరం వారు భావించినందున, 2013వ సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబందిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరంలపై విచారణ జరిపిన పిమ్మట విజయనగరం జిల్లా కలక్టరు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూమి కావలసిన విభాగం అనగా కేంద్ర గిరిజన యునివర్సిటీ వారు భూసేకరణ కొరకు అవసరమైన ప్రభుత్వనిధులు లభ్యముగా యున్నవని తెలియపన్నారు . ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

విజయనగరం జిల్లా కలక్టరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా కేంద్ర గిరిజన యునివర్సిటీ నిర్మాణం కొరకు భూమి అవసరమైనదని ఇందు మూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

మండలం : మెంటాడ — గ్రామం: చినమేడపల్లి

వ సం	సర్వే నెం	మొత్తం విస్తీర్ణం	భూ సేకరణ చేసిన విస్తీర్ణం	వర్గీకరణ	భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తర	దక్షిణ	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	'2-1 '	1.71	0.280	రై.పుంజ	గొర్లె రాములమ్మ భర్త అప్పలనాయుడు	1'	2-2'	2-2'	V.No. REGA	టేకు-9,వేప-3,మామిడి-1,జీడి-16
			0.310		నాగిరెడ్డి చిన్నాలమ్మ భర్త అప్పలనాయుడు					టేకు-7, వేప-3, మామిడి-13,
			0.160		పప్పల పార్వతి తండ్రి సూర్యనారాయణ					
			0.160		వారాది కృష్ణ తండ్రి రాములు					వేప-5, టేకు-2, తాటి-6, జీడి-25,
			0.160		వారాది సత్యం తండ్రి లేట్ రాములు					
			0.640		వారాది ఎల్లమ్మ భర్త అచ్చయ్య					టేకు-16,వేప-2, మామిడి-23,
2	'2-4 '	0.32	0.08	రై.పుంజ	పప్పల పార్వతి తండ్రి సూర్యనారాయణ	1'	2-2'	2-5'	2-2'	
			0.070		వారది గొండయ్య తండ్రి లేట్ నుకయ్య					జీడి-8,
			0.09		వారధి కృష్ణ తండ్రి రాములు					వేప-2, జీడి-5,
			0.08		వారాది సత్యం తండ్రి లేట్ రాములు					
3	'2-5'	0.19	0.19	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	1'	2-2'	2-2'	2-5'	-
4	'2-6 '	1.36	0.06	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	2-2'	10-1'	10-1'	2-7, 2-8	
5	'2-7 '	0.09	0.09	రై.పుంజ	నగర సోములు తండ్రి రామసోములు	2-2'	2-8,2-9	2-6'	2-2'	
6	'2-8'	0.72	0.72	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	2-7'	2-12',10-1	2-6,10-1'	2-9',2-10	
7	2-9'	0.62	0.31	రై.పుంజ	నగర సోములు తండ్రి రామసోములు	2-7'	2-8, 2-10	2-8'	2-2'	మామిడి-9
			0.31		సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్					
8	'2-10 '	0.41	0.41	రై.పుంజ	నగర సోములు తండ్రి రామసోములు	2-9'	2-11,2-12	2-8'	2-2'	
9	'2-11'	0.37	0.37	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	2-10'	3-2'	2-12'	2-2'	
10	'2-12'	0.47	0.47	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	2-8, 2-10	2-2'	10-1'	2-11'	
11	'3-2'	0.76	0.130	రై.పుంజ	మాదిరెడ్డి చంద్రమ్మ భర్త అప్పారావు	2-11, 2-12	3-3'	3-10'	3-1'	వేప-2, జీడి-8,
			0.130		మాదిరెడ్డి సత్యం తండ్రి లేట్ సింహాచలం					వేప-2,జీడి-7
			0.370		మాదిరెడ్డి సోములమ్మ భర్త అచ్చన్న					టేకు-10,వేప-1,పాసి-2, కుంకుడి-1, జీడి-20
			0.130		మాదిరెడ్డి శ్రీ రామ్ తండ్రి లేట్ సింహాచలం					వేప-2, జీడి-8
12	'3-3 '	0.72	0.360	రై.పుంజ	మాదిరెడ్డి సత్యం తండ్రి చిన్నయ్య	3-2'	3-4'	3-10'	3-1'	టేకు-4,వేప-2, జీడి-20,
			0.180		పెదిరెడ్ల నాగరాజు తండ్రి అప్పడు					వేప-2,జీడి-11
			0.180		పెదిరెడ్ల శంకరరావు తండ్రి అప్పడు					వేప-2,జీడి-11
13	'3-4 '	0.91	0.91	రై.పుంజ	మాదిరెడ్డి సింహాచలం భర్త ఎ.నాయుడు	3-3'	3-5'	3-10'	3-1'	టేకు-7, వేప-6, టేకు-5, వేప-4, పాసి-1,జీడి-50,
14	'3-5 '	0.06	0.06	రై.పుంజ	మాదిరెడ్డి సోములమ్మ భర్త అచ్చన్న	3-4	3-6	3-10	V.No. Kuntin avalasa	జీడి-4
15	'3-6 '	0.06	0.030	రై.పుంజ	పెదిరెడ్ల నాగరాజు తండ్రి అప్పడు	3-5	3-7, 3-9	3-10	V.No. Kuntin avalasa	జీడి-2
			0.030		పెదిరెడ్ల శంకరరావు తండ్రి అప్పడు					జీడి-2
16	'3-7 '	0.03	0.015	రై.పుంజ	పెదిరెడ్ల శంకరరావు తండ్రి అప్పడు	3-6	3-8	3-9	V.No. Kuntin avalasa	
			0.015		పెదిరెడ్ల నాగరాజు తండ్రి అప్పడు					జీడి-2
17	'3-8 '	0.04	0.005	రై.పుంజ	పెదిరెడ్ల నాగరాజు తండ్రి అప్పడు	3-7	3-9	3-9	V.No. Kuntin avalasa	టేకు-2, వేప-1
			0.005		పెదిరెడ్ల శంకరరావు తండ్రి అప్పడు					
			0.030		ఎర్ర తిరుపతి తండ్రి మల్లేష్					జీడి-2,
18	'3-9 '	0.15	0.060	రై.పుంజ	పెదిరెడ్ల నాగరాజు తండ్రి అప్పడు	3-6	3-10	3-10	3-7'3-8	
			0.060		పెదిరెడ్ల శంకరరావు తండ్రి అప్పడు					
			0.030		ఎర్ర తిరుపతి తండ్రి మల్లేష్					
19	'3-11 '	0.31	0.31	రై.పుంజ	మాదిరెడ్డి సింహాచలం భర్త ఎ.నాయుడు	3-10	3-12	9-1	3-10	టేకు-3, జీడి-19
20	'3-12 '	0.37	0.180	రై.పుంజ	మాదిరెడ్డి సత్యం తండ్రి చిన్నయ్య	3-11	3-13	9-1	3-10	జీడి-11
			0.095		పెదిరెడ్ల నాగరాజు తండ్రి అప్పడు					జీడి-6
			0.095		పెదిరెడ్ల శంకరరావు తండ్రి అప్పడు					జీడి-6
21	3-13'	0.44	0.070	రై.పుంజ	మాదిరెడ్డి శ్రీ రామ్ తండ్రి లేట్ సింహాచలం	3-12	3-14	9-1	3-10, 3-16	జీడి-2
			0.080		మాదిరెడ్డి సత్యం తండ్రి లేట్ సింహాచలం					జీడి-2,
			0.070		మాదిరెడ్డి చంద్రమ్మ భర్త అప్పారావు					
			0.220		మాదిరెడ్డి సోములమ్మ భర్త అచ్చన్న					జీడి-9
22	'3-14 '	0.16	0.16	రై.పుంజ	లోచర్ల కనకమ్మ భర్త పాపయ్య	3-13	3-15	9-1	3-16	టేకు-4, తాటి-3, మామిడి-6, జీడి-1
23	'3-15'	0.15	0.010	రై.పుంజ	**తామాడ అంకమ్మ భర్త పాదాలు**	3-14	3-22	9-1	3-16	టేకు-1 మామిడి-
			0.010		**తామాడ కొండమ్మ భర్త సింహాచలం**					
24	3-17'	0.11	0.055	రై.పుంజ	అంబటి రాము తండ్రి అప్పన్న	3-16	3-20	3-21	3-10,3-18,3-19	
			0.055		**లవేటి బంగారమ్మ భర్త రాజు**					
25	3-19	0.05	0.025	రై.పుంజ	అంబటి రాము తండ్రి అప్పన్న	3-18	3-20	3-17'3-18	3-10	
			0.025		**లవేటి బంగారమ్మ భర్త రాజు**					
26	'3-21 '	0.10	0.015	రై.పుంజ	అంబటి రాము తండ్రి అప్పన్న	3-22	3-24	3-23	3-14,3-17,3-20	
			0.015		**లవేటి బంగారమ్మ భర్త రాజు**					
27	'3-22 '	0.10	0.050	రై.పుంజ	**తామాడ అంకమ్మ భర్త పాదాలుజ**	3-15	3-21,3-23	9-1	3-16	మామిడి-3
			0.050		**తామాడ కొండమ్మ భర్త సింహాచలం**					
28	'3-23'	0.05	0.025	రై.పుంజ	తామాడ పెంటయ్య తండ్రి రాములు	3-22	3-24	9-1	3-21	మామిడి-1
			0.025		తామాడ సన్యాసిరావు తండ్రి రాములు					
29	'3-24 '	0.08	0.08	రై.పుంజ	కెల్లా వెంకట్రావు తండ్రి పెంటయ్య	3-21,3-23	4-7	9-1	3-20	మామిడి-2, జీడి-2
30	'4-4 '	0.15	0.075	రై.పుంజ	అంబటి రాము తండ్రి అప్పన్న	4-2	4-3,4-5,	4-5,4-10,4-11	4-2,4-3	
			0.075		**లవేటి బంగారమ్మ భర్త రాజు**					
31	4-9	0.16	0.080		**తామాడ అంకమ్మ భర్త పాదాలుజ**	4-8	4-10	9-1	4-2,4-6	మామిడి-1
			0.080		**తామాడ కొండమ్మ భర్త సింహాచలం**					
32	'4-10 '	0.17	0.17	రై.పుంజ	లోచర్ల అప్పలమ్మ భర్త ఎల్లయ్య	4-9	4-11	8-1	4-2,4-4	మామిడి-6, జీడి-1
33	'4-11 '	0.16	0.16	రై.పుంజ	**తామాడ వెంకట్రావు తండ్రి సింహాచలం**	4-10	4-12	8-1	4-4,4-5	టేకు-3, వేప-1, మామిడి-10,
34	'4-13 '	0.12	0.020	రై.పుంజ	తామాడ సీతయ్య తండ్రి రాములు	4-12	4-15	8-1	4-14	తాటి-3, వేప-1, విప్ప-1
35	'4-14'	0.10	0.070	రై.పుంజ	లోచర్ల అప్పారావు తండ్రి బుచ్చయ్య	4-5,4-12	4-15	4-13	V.No. Kuntin avalasa	
			0.030		తామాడ సీతయ్య తండ్రి రాములు					
36	'4-16 '	0.12	0.060	రై.పుంజ	**తామాడ అంకమ్మ భర్త పాదాలుజ**	4-15	4-17,4-18	8-1	V.No. Kuntin avalasa	
			0.060		**తామాడ కొండమ్మ భర్త సింహాచలం**					టేకు-2, వేప-1, విప్ప-1, తాటి-10, మామిడి-1
37	'4-17 '	0.12	0.12	రై.పుంజ	**తామాడ వెంకట్రావు తండ్రి లేట్ పాదాలు**	4-16	4-20	8-1	4-18,4-19	టేకు-4, మామిడి-18,
38	'4-19 '	0.12	0.12	రై.పుంజ	**తామాడ వెంకట్రావు తండ్రి సింహాచలం**	4-18	4-21,4-23	4-17,4-20	V.No. Kuntin avalasa	టేకు-10, మామిడి-5
39	'4-21 '	0.12	0.12	రై.పుంజ		4-19,4-20	4-22,4-28	8-1	4-22,4-23	
40	'4-22 '	0.04	0.04	రై.పుంజ		4-21	4-28	4-21	4-23	
41	'4-23 '	0.10	0.10	రై.పుంజ		4-19	4-28,4-24	4-21,4-22	4-25, V.No. Kuntin avalasa	
42	'4-24 '	0.05	0.05	రై.పుంజ		4-23	4-28	4-23	4-25	
43	'4-25 '	0.01	0.01	రై.పుంజ		V.No. Kuntin avalasa	4-26	4-23,4-24	V.No. Kuntin avalasa	
44	'4-26 '	0.05	0.05	రై.పుంజ		4-25	4-27	4-24,4-28	V.No. Kuntin	
45	'4-27 '	0.06	0.06	రై.పుంజ		4-26	4-35	4-28,4-33	V.No. Kuntin avalasa	
46	'4-28 '	0.63	0.63	రై.పుంజ		4-21,4-22,4-23,4-24	4-33,4-30	8-1	4-26,4-27	
47	'4-29 '	0.16	0.16	రై.పుంజ		4-28	4-28	4-28	4-28	
48	'4-30 '	0.14	0.14	రై.పుంజ		4-28	4-31	8-1	4-33	
49	'4-31 '	0.12	0.12	రై.పుంజ		4-30	4-41	8-1	4-32	
50	'4-32 '	0.05	0.05	రై.పుంజ		4-33	4-40,4-41	4-31	4-34	
51	'4-33 '	0.08	0.08	రై.పుంజ		4-28	4-32,4-34	4-30	4-27,4-35	
52	'4-34 '	0.13	0.13	రై.పుంజ		4-33	4-39,4-40	4-32	4-35	
53	'4-35 '	0.02	0.02	రై.పుంజ		4-27	4-36	4-33,4-34,4-39	V.No. Kuntin avalasa	
54	'4-36 '	0.03	0.03	రై.పుంజ		4-35	4-37	4-39,4-38	V.No. Kuntin	
55	'4-37 '	0.03	0.03	రై.పుంజ		4-36	4-52	4-38,4-51,4-52	V.No. Kuntin avalasa	
56	'4-38 '	0.29	0.29	రై.పుంజ		4-39,4-40	4-51	4-42	4-36,4-37	
57	'4-39 '	0.10	0.10	రై.పుంజ	మారోతు లక్ష్మీ భర్త సత్యం	4-34	4-38	4-40	4-35,4-36	టేకు-113, మామిడి-149, జీడి-1, జామ-1
58	'4-40 '	0.10	0.10	రై.పుంజ		4-32,4-34	4-38	4-41,4-42	4-39	
59	'4-41 '	0.05	0.05	రై.పుంజ		4-31,4-32	4-42	8-1	4-40	
60	'4-42 '	0.29	0.29	రై.పుంజ		4-41	4-43,4-44,4-45,4-51	8-1,4-41	4-40,4-38	
61	'4-43 '	0.03	0.03	రై.పుంజ		4-42	4-46	8-1	4-44	
62	'4-44 '	0.03	0.03	రై.పుంజ		4-42	4-46	4-43	4-45	
63	'4-45 '	0.02	0.02	రై.పుంజ		4-42	4-46	4-44	4-51	
64	'4-46 '	0.12	0.12	రై.పుంజ		4-43,4-44,4-45	4-56	8-1	4-47	
65	'4-47 '	0.10	0.10	రై.పుంజ		4-51	4-56	4-46	4-48	
66	'4-48 '	0.10	0.10	రై.పుంజ		4-51	4-56	4-47	4-49	
67	'4-49 '	0.07	0.07	రై.పుంజ		4-51	4-56	4-48	4-50	
68	'4-50 '	0.10	0.10	రై.పుంజ		4-51	4-56	4-49	4-55	
69	'4-51 '	0.22	0.22	రై.పుంజ		4-38,4-42	4-47,4-48,4-49,4-50,4-52,4-53,4-55	4-45	4-37	
70	'4-52 '	0.04	0.04	రై.పుంజ		4-37,4-51	4-54	4-53	4-37, V.No. Kuntin avalasa	
71	'4-53 '	0.04	0.04	రై.పుంజ		4-51	4-54	4-55	4-52	
72	'4-54 '	0.14	0.14	రై.పుంజ		4-52,4-53	V.No. Kuntin	4-55	V.No. Kuntin	
73	'4-55 '	0.17	0.17	రై.పుంజ		4-51	V.No. Kuntin avalasa	4-50,4-56	4-53,4-54	
74	'4-56 '	0.45	0.45	రై.పుంజ		4-46,4-47,4-48,4-49,4-50	4-57, V.No. Kuntin avalasa	4-57,8-1	4-55	
75	'4-57 '	0.17	0.17	రై.పుంజ		4-56	5-1	8-1	4-56	
76	7-10'	1.23	0.520	రై.పుంజ	పెదిరెడ్ల అప్పారావు తండ్రి సింహాద్రి	13-23	7-11	18-1	7-4'7-9	మామిడి-13, జీడి-10
			0.450		సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్					మామిడి-10
77	7-11p '	0.35	0.35	రై.పుంజ	పెదిరెడ్ల అప్పారావు తండ్రి సింహాద్రి	7-10	7-11p,7-12	18-1	7-9,7-8p	మామిడి-14, సపోటా-1
78	7-12p	0.03	0.03	రై.పుంజ	పెదిరెడ్ల అప్పారావు తండ్రి సింహాచలం	7-11	7-12p	18-1	7-8p	
79	'9-7'	0.89	0.89	రై.పుంజ	మరోతు సత్యం తండ్రి రాములు	9-5	9-8	9-9	9-3	మామిడి-60,
80	'9-8 '	0.61	0.61	రై.పుంజ	మరోతు సత్యం తండ్రి రాములు	9-7	8-3	9-10	9-3	టేకు-5, వేప-1
81	'9-9'	0.69	0.69	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	9-5	9-10	12-1	9-7,9-8	మామిడి-28
82	'9-10 '	0.66	0.66	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	9-9	8-11	12-1	9-8,8-10	మామిడి-26
83	'12-2'	0.51	0.51	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	11-2	12-3,12-4	12-7	12-1	జీడి-31
84	12-3	0.42	0.42	రై.పుంజ		12-1,12-2	12-5	12-4,12-5	12-1	
85	'12-4'	0.26	0.26	రై.పుంజ		12-2	12-5	12-7	12-3	
86	'12-5'	0.75	0.75	రై.పుంజ		12-3,12-4	12-6,12-1	12-6,12-7	12-1,12-3	
87	'12-6'	0.51	0.51	రై.పుంజ		12-5	12-1	12-7	12-5	
88	'12-10'	0.76	0.76	రై.పుంజ		13-21	7-4	13-22	12-9	టేకు-20,
89	13-2 '	0.15	0.075	రై.పుంజ	**కొమోజు గోవింద తండ్రి సన్యాసి**	11-2	13-3	14-1	11-2	టేకు-4, వేప-3,
			0.075		**కొమోజు తాతాచారి తండ్రి సన్యాసి**					టేకు-7, వేప-2, మామిడి-5
90	'13-3'	0.14	0.070	రై.పుంజ	**కొమోజు గోవింద తండ్రి సన్యాసి**	13-2	13-4	14-1	11-2	
			0.070		**కొమోజు తాతాచారి తండ్రి సన్యాసి**					
91	'13-4 '	0.37	0.37	రై.పుంజ	దరిమిరెడ్డి సన్యాసమ్మ భర్త చిన్నరాము	13-3	13-5	14-1,13-1	13-1	మామిడి-15
92	'13-6 '	0.10	0.10	రై.పుంజ	పైల రాములమ్మ తండ్రి లేట్ సోములు	14-2	13-7	13-7	13-1	మామిడి-4,
93	'13-7'	0.29	0.29	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	14-2	13-18	13-8	13-1	మామిడి-6, జీడి -3
94	'13-8'	0.26	0.26	రై.పుంజ	పైల పైడితల్లి భర్త సింహాచలం	14-4	13-18	13-9	13-7	టేకు-10 తాటి-12, మామిడి-6,జీడి-3
95	'13-18 '	0.58	0.290	రై.పుంజ	పైల పైడితల్లి భర్త సింహాచలం	13-7,13-8	13-19	13-9	13-1,13-19	మామిడి-6, జీడి-3
			0.290		పైల రాములమ్మ తండ్రి లేట్ సోములు					టేకు-5, మామిడి-6, జీడి-3
96	'13-19'	0.44	0.200	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	13-18,13-1	13-20	13-9	13-1,12-9	
97	'13-20'	0.49	0.250	రై.పుంజ	పైల రాములమ్మ తండ్రి లేట్ సోములు	13-19	13-21	13-9	12-9	టేకు-2, వేప-3,మామిడి-5, జీడి-4
			0.240		సీరంరెడ్డి దుర్గమ్మ భర్త సింహాచలం					మామిడి-10
98	'13-21'	0.56	0.56	రై.పుంజ	పైల పైడితల్లి భర్త సింహాచలం	13-20	13-22,12-10	13-9	12-9	టేకు-2, వేప-8,తాటి-30, మామిడి-20,
99	'13-22'	1.18	1.18	రై.పుంజ	అలుగోలు పైడిరాజు భర్త అప్పారావు	13-21	7-4	13-9	12-10	టేకు-15, జీడి-71
100	'14-2 '	2.38	0.390	రై.పుంజ	దరిమిరెడ్డి గోవింద తండ్రి చిన్నరాము	116-10	13-6,13-7,13-8	14-3,14-4,14-5	14-1	టేకు-4,
			0.400		దరిమిరెడ్డి రాంబాబు తండ్రి చిన్నరాము					మామిడి-30
			0.400		దరిమిరెడ్డి వెంకటరావు తండ్రి చిన్నరాము					మామిడి-30
			0.390		నక్క అచ్చుంనాయుడు తండ్రి లేట్ రామునాయుడు					
			0.400		నక్క సత్యం తండ్రి లేట్ రామునాయుడు					
			0.400		నక్క సూర్యారావు తండ్రి లేట్ రామునాయుడు					
101	'14-3 '	0.16	0.16	రై.పుంజ	దరిమిరెడ్డి గోవింద తండ్రి చిన్నరాము	14-2	14-4	14-5	14-2	టేకు-8, వేప-10, విప్ప-8, బుర్గ-1, మామిడి-13
			0.040		దరిమిరెడ్డి గోవింద తండ్రి చిన్నరాము					
			0.050		దరిమిరెడ్డి రాంబాబు తండ్రి చిన్నరాము					

(తరువాయి 6లో)

సిపిఎం కేంద్ర కార్యాలయంలో అక్టోబర్ విప్లవ వేడుకలు

న్యూఢిల్లీ : అక్టోబర్ విప్లవ వేడుకలను ఢిల్లీలోని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు నిలోత్పల్ బసు తదితరులు లెనిన్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

10న ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా కొమ్మినేని బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రెస్ అకాడమీ నూతన ఛైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఈనెల 10న విజయవాడలోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారని ప్రెస్ అకాడమీ సెక్రటరీ మామిడపల్లి బాలగంగాధర్ తిలక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొమ్మినేని బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సమాచార పౌరసంబంధాలశాఖ కమిషనరు తుమ్మా విజయకుమార్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు హాజరవుతారని తెలిపారు.

ఎంఇసి స్థానంలో సైన్స్ కోర్సులు

- **ఎస్‌సి గురుకులాల్లో ప్రవేశపెట్టాలి : మంత్రి నాగార్జున**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్‌లో ఎంఇసి స్థానంలో సైన్స్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి మేరుగు నాగార్జున అధికారులను ఆదేశించారు.ఎంపిసి, బైపిసి కోర్సులను ప్రవేశపెట్టాలని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి కొత్త కోర్సులు ప్రారంభమయ్యేలా చూడాలని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ గురుకులాల కార్యకలాపాలపై సచివాలయంలో సోమవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. గురుకులాల్లో మొత్తం 1.17లక్షల సీట్లు ఉంటే 1.09 లక్షల సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. ఎక్కువగా ఇంటర్మీడియట్ కోర్సుల్లోనే సీట్లు మిగిలాయని తెలిపారు. ఎంపిసి, బైపిసి వంటి సైన్స్ సీట్ల కోసం విద్యార్థులు పోటీపడుతున్నారని, ఎంఇసిలో చేరడానికి ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. విద్యార్థులకు జాబ్ గ్యారెంటీ ఇచ్చే మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ వంటి కోర్సులను జిల్లా కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మంచి మార్కులు సాధించే విద్యార్థులకు తరగతుల స్థాయిలో ప్రోత్సాహక బహుమతులను ఇచ్చే పథకాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. శాఖకు చెందిన గురుకులాలు, హాస్టళ్లు, ఎస్సి కార్పొరేషన్‌కు చెందిన కాంప్లెక్సులు, లిడ్ క్యాప్‌కు చెందిన భవనాలు నిర్మాణ కార్యక్రమాలు, నిర్వహణ పర్యవేక్షించడానికి ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సి,ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను, కేర్ టేకర్లు, లైబ్రేరియన్ ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దాడి ఘటనపై చర్యలు తీసుకోవాలి

- **గవర్నర్‌కు టిడిపి నేతల ఫిర్యాదు**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నందిగామ పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై జరిగిన రాళ్లదాడి ఘటనపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు రాష్ట్రగవర్నర్‌ను కోరారు. ఈ మేరకు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను రాజ్‌భవన్‌లో కలిసి సోమవారం వినతిపత్రం అందించారు. నందిగామ పర్యటనలో అధికార పార్టీ గూండాలు చంద్రబాబుపై రాళ్లదాడి చేశారని వివరించారు. దాడి జరిగిన సమయంలో కరెంట్ లేదని, కనీసం వీధి దీపాలు కూడా లేవని పేర్కొన్నారు. దాడిలో చంద్రబాబు భద్రత అధికారి గాయపడ్డారని తెలిపారు. జడ్ ప్లస్ భద్రత కలిగిన వ్యక్తికి సరైన భద్రత కల్పించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని తెలిపారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ దాడి జరిగిన ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. చంద్రబాబుపై జరిగిన దాడి ఘటనపై స్థానిక మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసుల స్వీకరించలేదని విమర్శించారు. ఫిర్యాదు తీసుకోవద్దని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారని సమాధానం చెప్పారని తెలిపారు.

దారుణం : టిడిపి నేత లోకేష్

కృష్ణాజిల్లా ముంగినపూడి బీచ్‌లో 14 ఏళ్ల నవీన్ గల్లంతయితే అధికారులు పట్టించుకోకపోవడం, మృత దేహాన్ని తరలించేందుకు సహకరించకపోవం దారుణమని టిడిపి నేత లోకేష్ విమర్శించారు. .చివరికి కుటుంబ సభ్యులే బైక్‌పై విగతజీవిని తరలించడం మానవత్వంలేని జగన్ పాలనకు మచ్చుతునక అని విమర్శించారు. ప్రాణాప్రాయంలో ఉంటే రక్షించే నాధుడు లేడని, చివరికి మృతదేహాలకు గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలకు ఆస్కారం లేదని పేర్కొన్నారు. వైసిపి నేతలు పట్టపగలు నడివీధిలో మహిళల్ని సజీవ సమాధి చేసే ప్రయత్నాలు చేస్తున్నారని శ్రీకాకుళం జిల్లా హరిపురం ఘటనపై లోకేష్ మరో ప్రకటనలో స్పందించారు. వైసిపి నేతలైన కొ్ట్ర రామారావు, ఆనందరావు, ప్రకాష్‌రావులు ట్రాక్టర్ గ్రావెల్‌ను మహిళలపై వేయించి చంపాలని చూడటం దారుణమని పేర్కొన్నారు. పశువుల మంత్రి అనుచరులు కావడంతో పోలీసులు ఈ దాష్టీకంపై స్పందించడం లేదని పేర్కొన్నారు.

చేనేత కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

అప్పులబాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని జోగోనికుంట కాలనీకి చెందిన తాడిమర్రి దామోదర్ (63) చేనేత మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నారు. మగ్గం నిర్వహణ, కుటుంబ పోషణ నిమిత్తం సుమారు రూ.4 లక్షల వరకు అప్పులు చేశారు. వీటిని తీర్చడం కష్టం కావడంతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మగ్గం వద్దనే తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దామోదర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరులో స్వల్ప భూప్రకంపనలు

ప్రజాశక్తి- నెల్లూరు

నెల్లూరు జిల్లా చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామంలో సోమవారం ఉదయం ఏడు గంటల సమయంలో స్వల్పంగా భూమి కంపించింది. మూడు సెకన్లపాటు భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. కొందరి ఇంట్లోని వస్తువులు కిందపడ్డాయి. దీంతో, ఇళ్లలోని వారు భయంతో బయటకు పరుగులు తీశారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదమూ జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాన్ని రెవెన్యూ అధికారులు సందర్శించారు. గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఫేస్‌బుక్‌లోనూ ఉద్వాసనలు..!

వాషింగ్టన్ : ప్రముఖ సోషల్ మీడియా వేదిక ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా కూడా ఉద్యోగుల తొలగింపునకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ వారంలోనే ఉద్వాసనలు ఉండొచ్చని తెలుస్తోంది. వేలాది ఉద్యోగులను ఇంటికి పంపించడానికి జాబితాను కూడా సిద్ధం చేశారని వాల్‌స్ట్రీట్ జర్నల్ రిపోర్టు చేసింది. బుధవారమే దీనిపై ప్రకటన రానుందని సమాచారం. సెప్టెంబర్ ముగింపు నాటికి ఈ సంస్థలో 87వేల మంది పైగా ఉద్యోగులు పని చేస్తున్నారు. ట్విట్టర్ ప్రపంచ వ్యాప్తంగా 3700 మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. ఇదే బాటలో మేటా నిర్ణయాలు తీసుకుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

మాపై నిర్లక్ష్యం తగదు

- సమస్యలు పరిష్కరించాలంటూ పోలవరం నిర్వాసితుల రిలే దీక్ష

కుక్కునూరు తహశీల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్ష చేస్తున్న పోలవరం నిర్వాసితులు

ప్రజాశక్తి- కుక్కునూరు (ఏలూరు జిల్లా)

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఏలూరు జిల్లా కుక్కనూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసి రోడ్డునపడిన వారిపట్ల పాలకులు, అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. దీక్షలను ఆ సంఘం నాయకులు మహబూబ్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు యర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో విలీన మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ఆపేశారని, నిర్వాసితులకు మాత్రం పరిహారం ఇవ్వడం లేదని తెలిపారు. ఏటా గోదావరి వరదలకు పూర్తి ముంపునకు గురవుతున్న ఎల్లప్పగూడెం, కౌండిన్యముక్తి, మాధవరం, బెస్తగూడెం గ్రామాలను 41.15 కాంటూర్ పరిధిలో చేర్చి మొదటి విడతలోనే పరిహారం ఇవ్వాలని, గోదావరి వరదలకు మండలంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏళ్లు గడుస్తున్నా నిర్వాసితులకు పరిహారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. మొదటి కాంటూర్ పరిధిలోని గ్రామాలకు సెప్టెంబర్ నెలాఖరుకే పూర్తి పరిహారం ఇచ్చి నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలిస్తామని వరదల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. సమస్యలను పరిష్కరించే వరకూ దీక్షలు విరమించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ దీక్షల్లో సంఘం నాయకులు వై.సాయికిరణ్, వలి, బిట్రా రోషమ్మ, బి.చంటి, ముత్తమ్మ, లక్ష్మి, వి.రమణ, రాములమ్మ, సున్నం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ధర ప్రకారం పరిహారమివ్వాల్సిందే

కలెక్టరేట్ వద్ద గిరిజన యూనివర్సిటీ నిర్వాసితుల ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న గిరిజన యూనివర్సిటీ నిర్వాసితులు, రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

తమకు ప్రయివేటు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ గిరిజన యూనివర్సిటీ నిర్వాసితులు సోమవారం విజయనగరం కలెక్టరేట్ వద్ద ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి బుద్దరాజు రాంబాబు మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీకి భూసేకరణ వల్ల జిల్లాలోని కుంటినవలస, చినమేడపల్లి, మర్రివలస గ్రామ రైతులు తమ జీవనాధారమైన భూమిని కోల్పోతున్నారని అన్నారు. ఈ భూములు వారసత్వంగా అనేక ఏళ్ల నుంచి రైతులు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, వీటికి పట్టాలివ్వాలని కోరినా రెవెన్యూ అధికారులు మంజూరు చేయలేదని తెలిపారు. ప్రభుత్వం ఇస్తామంటున్న పరిహారానికి కోల్పోతున్న భూమిలో పది శాతం కూడా రాదని అన్నారు. మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకొని పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2013 భూచట్టప్రకారం పట్టా భూమికి ఇస్తున్న పరిహారంతో సమానంగా అనుభవదారునికి వృక్షాలతోసహా పరిహారం ఇవ్వాలని కోరారు. భూమి కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నాయంగా వేరే చోటభూమి సేకరించి భూమి ఇవ్వాలని, లేదంటే పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కుంటినవలస సర్పంచ్ పెద్దిరెడ్డి రమేష్‌నాయుడు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, రైతు సంఘం నాయకులు యాండ్రపు సింహాచలం, నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

మోల్డ్‌టెక్ ప్యాకేజింగ్‌కు రూ.19 కోట్ల లాభాలు

- విస్తరణకు మరో రూ.75 కోట్లు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 10.4 శాతం వృద్ధితో రూ.19.4 కోట్ల నికర లాభాలు సాధించినట్లు మోల్డ్‌టెక్ ప్యాకేజింగ్ వెల్లడించింది. ప్యాకేజింగ్ రంగంలోని ఈ కంపెనీ టర్నోవర్ 14.4 శాతం పెరిగి రూ.182.5 కోట్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్త యూనిట్లు, ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు ఇప్పటికే రూ.50 కోట్లు ఖర్చు చేశామని.. మరో రూ.75 కోట్లు వ్యయం చేయనున్నట్లు మోల్డ్‌టెక్ ప్యాకేజింగ్ సిఎండి జె.లక్ష్మణ రావు తెలిపారు. ఈ ప్రాజెక్టులు 6-9 నెలల్లో పూర్తి కానున్నాయని వెల్లడించారు. ఒటిసి ఉత్పత్తుల కోసం ఇంజెక్షన్ బ్లో మౌల్డింగ్ (ఐబిఎం) ప్యాకేజింగ్ ప్లాంటులో 2023 జనవరిలో ఉత్పత్తి ప్రారంభం కానుందన్నారు. ఫార్మా ఉత్పత్తుల కోసం ఐబిఎం ఫెసిలిటీలను ఏప్రిల్‌లో నెలకొల్పుతామని అన్నారు. వినియోగదారుల నుంచి డిమాండ్ నేపథ్యంలో హైదరాబాద్, వైజాగ్, మైసూర్, సతారా ప్రాజెక్టుల సామర్థ్యం పెంచామన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ కోసం రూ.30 కోట్లతో హర్యానా ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డామన్‌లో రెండవ ప్లాంటు స్థాపించేందుకు స్థలం సేకరించామని చెప్పారు.

కలెక్టర్‌పై జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం

- ఉద్యోగుల నిరసన

కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జెసి.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి/ అమరావతి బ్యూరో

టిటిడి సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి రెచ్చిపోయారు. అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేసేందుకు సోమవారం ఆయన కలెక్టరేట్‌కు వచ్చారు. తాడిపత్రి పట్టణ సమీపంలోని సజ్జలదిన్నె పరిధిలో రూ.70 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై గతంలోనూ ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కలెక్టర్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సరైన పద్ధతి కాదంటూ కలెక్టర్, ఇతర అధికారులపై మండిపడ్డారు. అడ్డుకోబోయిన కలెక్టర్ గన్‌మెన్‌పైనా అసహనం వ్యక్తం చేశారు. తన చేతిలో ఉన్న పేపర్లను విసిరి కలెక్టర్ టేబుల్‌పై విసిరారు. దీంతో ఆగ్రహానికి గురైన కలెక్టరు 'యు గో అంటూ' అంటూ ప్రభాకరరెడ్డికి చేయి చూపించారు. అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చి ఆయన మీడియాతో మాట్లాడారు. పేరులోనే 'స్పందన' తప్ప అసలు చలనం లేదని మండిపడ్డారు. ప్రజాప్రతినిధి అయిన తాను అనేకమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా తనను బయటకు వెళ్లమని చెప్పడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. తమ సమస్యే పట్టించుకోకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని అధికారులను నిలదీశారు. కాగా, జెసి.ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని నిరసిస్తూ భోజన విరామ సమయంలో కలెక్టరేట్ ఉద్యోగులు, జిల్లా అధికారులు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. రెవెన్యూపరమైన సమస్యలు ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరించడం సాధ్యం కాదని, పూర్తి స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని రెవెన్యూ ఉద్యోగ సంఘం నాయకులు కుళ్లాయి స్వామి తెలిపారు. మహిళా ఉన్నతాధికారి పట్ల దురుసుగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇటువంటివి పునరావృతమైతే పెద్దఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రవర్తన బాధాకరం : వివిఎస్ దివాకర్

అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పట్ల తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రవర్తించిన తీరుతోపాటు, దౌర్జన్యపూరితంగా వ్యవహరించడాన్ని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమవారం ఏపి రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వివిఎస్ దివాకర్ మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఐఎఎస్ అధికారులకే రక్షణ లేకపోతే సాధారణ ఉద్యోగులకు రక్షణ ఎక్కడ ఉంటుందన్నారు. ఈ విషయాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో ఉన్న రెవెన్యూ ఉద్యోగులు పోరాటం చేస్తారని దివాకర్ పేర్కొన్నారు. జెఎసి రాష్ట్ర కన్వీనరు బి.సుగుణ, కో-కన్వీనరు ఎస్ వెంకటేశ్వంరావు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు ఎన్.పెద్దన్న ఈ సంఘటనను ఖండించారు.

కొనసాగిన ఎన్ఎఒబి నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి - రాంబిల్లి (అనకాపల్లి జిల్లా)

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం వాడనర్సాపురం గ్రామం వద్దగల ఎన్ఎఒబి మెయిన్ గేటు వద్ద నేవల్ ఆల్టర్నేటివ్ ఆపరేటింగ్ బేస్ నిర్వాసితులు చేపట్టిన ఆందోళన సోమవారానికి ఎనిమిదో రోజుకు చేరింది. నిర్వాసితులను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించాలని 17 సంవత్సరాలుగా ఎన్ఎఒబి నిర్వాసితులు పోరాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించకపోవడం బాధాకరమన్నారు. నేవల్ బేస్ నిర్మాణ నిమిత్తం తరలించిన నాలుగు గ్రామాలకు ఏర్పాటు చేసిన పునరావాస కాలనీలో కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పటికే ఉపాధి కోల్పోయిన నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కష్టాల నడుమ జీవనం సాగిస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా యంత్రాంగం, నేవీ అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎన్నిరోజులైనా ఉద్యమాన్ని కొనసాగించేందుకు నిర్వాసితులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. ధర్నాలో ఎనిమిది నిర్వాసిత గ్రామాల నుంచి పెద్దలు, నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

అక్రమ మైనింగ్ ఆపాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి - గూడూరు రూరల్

అక్రమ మైనింగ్ ఆపాలని, సాగు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా గూడూరు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూనుగుంటపాలెం రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ చిల్లకూరు మండలం మోమిడి రెవెన్యూ పరిధిలోని పూనుగుంటపాలెం రైతులకు సంబంధించిన 120 ఎకరాల భూములను సిలికా మైనింగ్‌కు అప్పగించడం సరికాదన్నారు. భూములకు పట్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ భూములుగా ప్రకటించడం వెనుక కుట్ర దాగి ఉందని విమర్శించారు. మైనింగ్ వల్ల భూగర్భజలాలు అడుగంటి, సవక చెట్లు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు నీరు అందిస్తున్న పొన్న కాల్వ దెబ్బతిందన్నారు. అనంతరం ఆర్‌డిఒ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేస్తామని, శ్మశానాలను గుర్తించి వాటికి దారి ఏర్పాటు చేస్తామని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు.

ఎఫ్‌డిలపై 8శాతం వడ్డీ : బంధన్ బ్యాంక్

హైదరాబాద్ : ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లను అందిస్తున్నట్లు బంధన్ బ్యాంక్ తెలిపింది. 600 రోజుల కాలపరిమితి కలిగిన రూ.2 కోట్ల లోపు డిపాజిట్లపై 8 శాతం వడ్డీ, సాధారణ ఖాతాదారులకు 7.5 శాతం వడ్డీరేటును, సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50 శాతం పెంచి 8 శాతం వడ్డీ కల్పిస్తున్నట్లు తెలిపింది.

RELIANCE COMMERCIAL FINANCE — రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

శాఖ కార్యాలయం: 7వ అంతస్తు, బి-వింగ్, ట్రేడ్ వరల్డ్, కమల మిల్స్ కాంపౌండ్, ఎస్.బి.మార్గ్, లోవర్ పారెల్, ముంబై-400013.
శాఖా కార్యాలయం: 6-3-248/బి/1, ధ్రువ అర్కెడ్, 3వ అంతస్తు, రోడ్డు నం.1, నవీన్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) ప్రకారం స్వాధీనత ప్రకటన

ఏదైతే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువ సంతకందారుడు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను పిలుస్తూ సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని డిమాండ్ నోటీసులు జారీచేయబడినాయి.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటకు విఫలం చెందినారు, రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న తేదిల మీద సదరు నియమాల యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతను/ఆమె అధికారాలను అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపదలచిన వారు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి ఉండవలెను.
సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు శ్రద్ధ వహించవలెను.

రుణగ్రహీత/సహ రుణగ్రహీతల యొక్క పేర్లు
1. గరికపాటి శ్రీధర్, 2. మెసెర్స్. అన్నె ఫార్మాసెటికల్స్, 3. గరికపాటి భాగ్యలక్ష్మి.
Loan No:- RLLSVIJ000354015

డిమాండ్ నోటీసు తేదీ	స్వాధీనత తేది	స్వాధీనత స్థితి	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)
30.07.2022	05.11.2022	లాంఛనప్రాయ స్వాధీనత	25.07.2022 నాటికి రూ 35,79,984/- (ముప్పై ఐదు లక్షల డెభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే)

ఆస్తి యొక్క వివరణ: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, పటమట ఎస్ఆర్ఓ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, లబ్బీపేట, బృందావన్ కాలనీ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ డో.నం.40-15/1-7/2, త్రిసూల్ టవర్స్‌గా తెలిసిన బాలాజీ భవనం అపార్ట్‌మెంట్, 2వ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2, మున్సిపల్ పాత వార్డు నం.24, కొత్త వార్డు 28, రెవెన్యూ వార్డు నం.11, బ్లాక్ నం.4, ఎన్‌టిఎస్ నం.73, పన్ను నం.26130, కొత్త పన్ను నం.216434, స్థలం మొత్తం పరిధిలో 472 చ.గజాలు, ప్లింత్ ఏరియాతో పరిధి 800 చ.అడుగులు., గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ ఏరియా పరిధిలో 500 చ.అడుగులు., అవిభక్త వాటా 1/12, అవిభక్త ఉమ్మడి హక్కులతో ఒక మేరకు 39.33 చ.గజాలు, మరియు కట్టుదిట్టమైన: తూర్పు: ఫ్లాట్ నం. ఎస్ఎఫ్ 3, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి పాసేజ్ వే, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

తేది: 07.11.2022
ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి
రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

RELIANCE COMMERCIAL FINANCE — రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

శాఖ కార్యాలయం: 7వ అంతస్తు, బి-వింగ్, ట్రేడ్ వరల్డ్, కమల మిల్స్ కాంపౌండ్, ఎస్.బి.మార్గ్, లోవర్ పారెల్, ముంబై-400013.
శాఖా కార్యాలయం: 6-3-248/బి/1, ధ్రువ అర్కెడ్, 3వ అంతస్తు, రోడ్డు నం.1, నవీన్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) ప్రకారం స్వాధీనత ప్రకటన

ఏదైతే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువ సంతకందారుడు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను పిలుస్తూ సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని డిమాండ్ నోటీసులు జారీచేయబడినాయి.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటకు విఫలం చెందినారు, రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న తేదిల మీద సదరు నియమాల యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతను/ఆమె అధికారాలను అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపదలచిన వారు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి ఉండవలెను.
సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు శ్రద్ధ వహించవలెను.

రుణగ్రహీత/సహ రుణగ్రహీతల యొక్క పేర్లు
1. దినేష్ కుమార్ రాజ్‌పురోహిత్, 2. హవాదేవి రాజ్‌పురోహిత్, 3. రాంలాల్ రాజపురోహిత్, 4. అనిత దేవి రాజపురోహిత్.
Loan No:- RLLPVIJ000308447

డిమాండ్ నోటీసు తేదీ	స్వాధీనత తేది	స్వాధీనత స్థితి	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)
10.06.2022	05.11.2022	లాంఛనప్రాయ స్వాధీనత	06.06.2022 నాటికి రూ 35,63,585/- (ముప్పై ఐదు లక్షల అరవై మూడు వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)

ఆస్తి యొక్క వివరణ: విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికార పరిధిలోని సబ్ రిజిస్ట్రార్, విజయవాడ విన్నకోట వారి చౌక్ వద్ద ఉన్న ఆస్తి, భవన్నారాయణ వీధి రోడ్లు మరియు మెయిన్ బజారు మధ్య బేరింగ్ డో.నం.11-25-50, పాత పన్ను నం.6338, కొత్త పన్ను నం.57596, ఎన్.టి.ఎస్.నం.296/12, బ్లాక్ నం.6, రెవెన్యూ వార్డు నం.5, మున్సిపల్ వార్డు నం.10 క్రింది విధమైన సరిహద్దులు: తూర్పు: భవన్నారాయణ రోడ్డు పేరు గల మున్సిపల్ రోడ్డు, దక్షిణం: చంద్రకాంత్ కొవివర్ అండ్ సన్స్, పడమర: మెయిన్ రోడ్డు, ఉత్తరం: మనెపల్లి వెంకటరత్నం యొక్క ఆస్తి. పై నాలుగు సరిహద్దుల మధ్య పరిధిలో 92 చ.గజాలు. లేదా 76.92 చ.మీటర్లు. సైట్ తో గ్రౌండ్, 1వ అంతస్తు మద్రాస్ దాబా మరియు 2వ అంతస్తు ఆర్‌సిసి భవన నిర్మాణం, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సర్వీస్ కనెక్షన్ మరియు సెక్యూరిటీ డిపాజిట్, లెట్రిన్ తో, బాత్రూం, వాటర్ ట్యాప్ మరియు అన్నీ సౌకర్యాలు మరియు సౌలభ్య హక్కులతో.

తేది: 07.11.2022
ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి
రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్

(5 పేజీ తరువాయి)

102	'14-4 '	0.29	0.050	రై.పుంజ	దరిమిరెడ్డి వెంకటరావు తండ్రి చిన్నరాము	14-3	13-8	14-5	14-2	టేకు-12, వేప-15, విప్ప-12, మామిడి-17
			0.050		నక్క అచ్చుంనాయుడు తండ్రి లేట్ రామునాయుడు					
			0.05		నక్క సత్యం తండ్రి లేట్ రామునాయుడు					
			0.050		నక్క సూర్యారావు తండ్రి లేట్ రామునాయుడు					
103	'14-6 '	2.01	2.01	రై.పుంజ	వైకుంటపు సింహచలమమ్మ భర్త అప్పడు	116-11	13-10	14-7,14-8,14-9	14-5	టేకు-50, వేప-20,పాసి-3, తాటి-5, జీడి-120,
104	'14-7 '	0.54	0.54	రై.పుంజ	పొడిపిరెడ్డి ఎరుకులమ్మ తండ్రి వెంకట్రావు	116-16	14-8	V.No. Marriv	14-6	టేకు-13, వేప-5,తాటి-12,జీడి-75
105	'14-8 '	0.80	0.80	రై.పుంజ	పొడిపిరెడ్డి ఎరుకులమ్మ తండ్రి వెంకట్రావు	14-7	14-9	14-9	14-6	
106	'14-10'	0.89	**0.845**	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	14-9	15-2,15-4	V.No. Marrivalasa	14-9	టేకు-2, మామిడి-34
			0.045		యండ్రపు సత్యం తండ్రి లేట్ అప్పడు					మామిడి-2
107	'15-1'	0.82	0.82	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	14-9	15-7,15-8	15-2,15-3,15-7	13-10,13-11,13-12,13-13,13-9	
108	'15-2'	0.54	0.540	రై.పుంజ	యండ్రపు సత్యం తండ్రి లేట్ అప్పడు	14-10	15-3	15-4	14-9,15-1	కుంకుడి-1, వేప-2, జీడి-22
109	'15-3'	0.96	0.96	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	15-2	15-7	15-4	15-1	టేకు-9, జీడి-58
110	'15-4'	2.38	2.38	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	14-10	15-5,16	16, V.No. Marrivalasa	15-2,15-3,15-7	టేకు-49, మామిడి-80
111	'15-5 '	0.32	0.32	రై.పుంజ	లవేటి రాజు తండ్రి రాములు	15-4	15-6	16	15-7	మామిడి-3, జీడి-26
112	'15-7 '	1.53	1.53	రై.పుంజ	లవేటి రాజు తండ్రి రాములు	15-3, 15-4	15-8,15-9	15-5,15-6	15-1	టేకు-45, జీడి-25, మామిడి-40
113	'15-8'	2.53	2.53	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	15-7	18-13	15-9,15-10	13-23	టేకు-92, జీడి-150
114	'15-9 '	0.52	0.20	రై.పుంజ	లవేటి రాజు తండ్రి రాములు	15-6,15-7	15-10	16	15-8	
115	'15-10'	0.94	0.400	రై.పుంజ	సమృద్ధి ఆగ్రో ఫారమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	15-9	18-13	16	15-8	మామిడి-16
116	'18-3 '	0.25	0.250	రై.పుంజ	పెదిరెడ్ల సూరమ్మ భర్త లేట్ సూరి	18-2	18-4	18-13	18-4	టేకు-35, మామిడి-20, వేప-10
117	'18-4'	0.48	0.480	రై.పుంజ	యండ్రపు సింహాచలం తండ్రి చిన్న	18-2	18-5,18-6	18-3,18-13	18-1,18-2	టేకు-51, మామిడి-36
118	'18-5 '	0.19	0.070	రై.పుంజ	పెదిరెడ్ల సూరమ్మ భర్త లేట్ సూరి	18-4	18-6	18-4	18-1	టేకు-10, మామిడి-3, వేప-1
			0.120		పెదిరెడ్ల పాదాలనాయుడు తండ్రి గున్ని					జీడి-15, మామిడి-9, వేప-6
119	18-6P'	0.70	0.360	రై.పుంజ	యండ్రపు సింహాచలం తండ్రి	18-	18-6p	18-13	18-1	టేకు-48, మామిడి-40, వేప-12
	TOTAL		44.740							

ఈ భూముల ప్లాను, శ్రీ రెవెన్యూ డివిజినల్ అధికారి, బొబ్బిలి వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన లేదా నష్టపోయిన కుటుంబములు ఏమియును లేవు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రోజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎ. సూర్యకుమారి, ఐ.ఎ.ఎస్,
జిల్లా కలక్టరు, విజయనగరం.

మహారాజశ్రీ మచిలీపట్నం 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ ఎస్ నెం.570/2021

Between :
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజర్, మచిలీపట్నం .... వాది
and
1.శ్రీ కాకర్లమూడి బాబి & ఇతరులు ... ప్రతివాదులు
1వ ప్రతివాది-శ్రీ కాకర్లమూడి బాబి, తండ్రి : కోటేశ్వరరావు,
వయస్సు-41 సం॥లు, డి.నెం.4/870-3, మగ్గాల కాలనీ, రాజుపేట, మచిలీపట్నం.

పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపుతున్ననూ మీరు తీసుకొనకుండా తిప్పివేయుచున్నందున ఇందుమూలముగా శ్రీ కోర్టు వారి ఆర్డరుపై తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావా ది.2-12-2022కు వాయిదా అయిఉన్నది సదరు వాయిదా రోజు ఉదయం.10-30 ని॥లకు కోర్టువారి ఎదుట మీరు స్వయంగాగాని, ప్లీడరు ద్వారాగాని హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో శ్రీ కోర్టువారికి తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా : 2-12-2022

ఎమ్.పిఎన్.సతీష్, B.Com., B.L
అడ్వకేటు,
స్థలం : మచిలీపట్నం **డి.నెం.7/419-1, గొడుగుపేట,**
తేది : 07-11-2022 **మచిలీపట్నం-521001**

DhanlaxmiBank established 1927
కార్పొరేట్ ఆఫీస్ : త్రిసూర్
రీజనల్ ఆఫీసు: రోడ్ నం.2, గ్రౌండ్ ఫ్లోర్, ట్రెండ్ సెట్ టవర్స్, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

గోల్డ్ లోన్ వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్ (బ్యాంక్) నుండి పొందిన బంగారు వస్తువులపై (రుణాలు) రుణాల కోసం వారి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయబడ్డాయి. రుణగ్రహీతలు తమ రుణాలలోని బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, HTTP://GOLD.SAMIL.IN ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ (ఇ-వేలం) ద్వారా దిగువ వివరించిన తాకట్టు పెట్టిన బంగారు వస్తువుల వేలం నిర్వహించాలని బ్యాంక్ నిర్బంధించబడింది. **19/11/2022**న మధ్యాహ్నం **12:00** నుండి మధ్యాహ్నం **3:30** వరకు ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అలా పద్ధతిన, స్వచ్ఛతపై ఎటువంటి హామీ లేకుండా, స్పష్టమైన లేదా సూచించిన షరతు లేదా బరువు లేదా దానితో అనుసంధానించబడిన ఏదైనా విషయం, బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం, బ్యాంక్ బకాయిల రికవరీ కోసం. ఈ క్రింది ఖాతాలలో దేనినైనా వేలం నుండి తీసివేయడానికి మరియు ముందస్తు సమాచారం లేకుండా వేలం తేదీ మరియు సమయాన్ని మార్చడానికి బ్యాంక్ హక్కును కలిగి ఉంది.

బ్రాంచి: గుంటూరు

క్ర.సం.	రుణగ్రహీత/ల పేరు	రుణ ఖాతా నెం.	బకాయి మొత్తం రూ.
1	మద్దు తాండవ కృష్ణ	017156100044312	4,55,534.00

బ్రాంచి: విజయవాడ మెయిన్ - విజయవాడ

క్ర.సం.	రుణగ్రహీత/ల పేరు	రుణ ఖాతా నెం.	బకాయి మొత్తం రూ.
1	అరుణ శ్రీ కొమ్మూరు	010356100049202	26,24,683.00
2	కొమ్మూరు రామ కోటేశ్వరావు నాయుడు	010356100049211	54,08,625.00

బరువు, స్వచ్ఛత, కనీస అంచనా ధర, వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడం మొదలైన వాటికి సంబంధించి మరింత సమాచారం కోసం, ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌కి లాగిన్ చేయవచ్చు లేదా వేలం పోర్టల్ / బ్యాంక్‌ని సంప్రదించవచ్చు. సమయ పరిమితి కారణంగా లేదా మరేదైనా కారణాల వల్ల అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం వేసిన తేదీ నుండి 7 పని దినాలలోపు లేదా బ్యాంకు యొక్క అభీష్టానుసారం ఏదైనా తేదీలోపు వేలం నిర్వహించే హక్కును బ్యాంక్ కలిగి ఉంది. బ్యాంక్ నోటీసు బోర్డులో అటువంటి చర్య యొక్క తేదీ మరియు సమయాన్ని ప్రచురించడం ద్వారా అదే నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. రుణగ్రహీత మరణించినట్లయితే, వేలం యొక్క అన్ని నిబంధనలు అతని చట్టపరమైన వారసులకు కూడా వర్తిస్తాయి. రుణగ్రహీత/లు తమ తాకట్టు పెట్టిన బంగారు వస్తువులను వేలం తేదీ వరకు మాత్రమే రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు.

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 08-11-2022
సం/-, రీజనల్ హెడ్,
ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్

Union Bank of India — ప్రత్తిపాడు శాఖ, మెయిన్ రోడ్, ప్రత్తిపాడు, గుంటూరు, టెలి నం.08632280224

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1)) స్థిరాస్తి కొరకు

ఏదెతే, క్రింది సంతకందారు **గతంలో ఆంధ్రా బ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **07.05.2022** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత **శ్రీ లక్కె నాగ రాజు మరియు హామీదారు శ్రీ గనెసూని పెద్ది రెడ్డి** అనువారిని సదరు నోటీసు స్వీకరన తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 27.01.2022 నాటికి **రూ.11,10,240/- (రూపాయలు పదకొండు లక్షల పది వేల రెండు వందల రెండు వందల నలభై మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు యావద్మందికి ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **01.11.2022న స్వాధీనంచేసుకొన్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 27.01.2022 నాటికిగల మొత్తాలు **రూ.11,10,240/- (రూపాయలు పదకొండు లక్షల పది వేల రెండు వందల నలభై మాత్రమే)**లను మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి యుంటుంది.
రుణగ్రహీత మరియు హామీదారు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13(8)కు నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.
1. శ్రీ లక్కె నాగ రాజు పేరున గుంటూరు జిల్లా, సిఆర్‌డిఎ పరిధిల్లో, ప్రత్తిపాడు పంచాయత్& మండలం, మాభు నగర్, డోర్ నం.12-63 దగ్గరలో, డోర్ నం.161 గల ఆస్తి ఆర్‌సిసి ధాబా ఇంటి డోర్ నం.12-64తో 338చ.గ.ల విస్తీర్ణంతో సైటు మరియు సరిహద్దులు: **తూర్పు:** సర్కార్ రోడ్డు 55'-02"అ.లు, **దక్షిణం:** 55'-02"అ.ల వెండర్ మిగతా సైటు, **పడమర:** 55'-02"ల.ల వెండర్ మిగతా సైటు, **ఉత్తరం:** వెండర్‌చేత వదిలేసిన 2గజాల ఫుట్ బజార్ 55'-02"అ.లు.

తేది: 01.01.2022
ప్రదేశం: ప్రత్తిపాడు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank బ్రాంచ్ ఆఫీస్:ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బమ్మనహళ్లి, హెూసూరు మెయిన్‌రోడ్, బెంగళూరు 560058
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అందేరి కుర్లా రోడ్, అందేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: షాప్ నం. 8 అండ్9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ప్రక్కన, పార్కు రోడ్డు, కర్నూలు-518001.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 చట్టం 13(12), తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలతో (డిహెచ్ఎఫ్ఎల్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా రుణం తీసుకున్న) గృహ నిర్మాణ రుణం తీసుకున్న (అండర్‌లైయింగ్ పూల్ ద్వారా ఈ రుణాన్ని డిహెచ్ఎఫ్ఎల్ ఐసిఐసిఐ బ్యాంక్‌కు కేటాయించింది) రుణగ్రహీతలకు నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించాల్సిందిగా కోరుతూ ఐసిఐసిఐ బ్యాంక్‌కు చెందిన అధీకృత అధికారి నోటీసు జారీ చేశారు.
అయితే బకాయిదారు నిర్దేశిత గడువులోగా రుణమొత్తాన్ని చెల్లించటంలో విఫలం కావటంతో దిగువ సంతకందారైన ఐసిఐసిఐ బ్యాంక్ అధీకృత అధికారి రుణగ్రహీతరుణం కోసం తనఖా పెట్టిన ఆస్తులను పైన పేర్కొన్న చట్టం లోని సెక్షన్ 13(4), పైన పేర్కొన్న రూల్స్ లోని రూల్ 8 ప్రకారం లాంఛనపూర్వకంగా స్వాధీనం చేసుకున్నారని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియచేయటమైనది. తనఖా ఆస్తులు రుణమొత్తానికి హామీగా ఐసిఐసిఐ బ్యాంక్ ఆధీనంలో వున్నందున వీటిపై ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు సూచించటమైనది.

క్ర.సం	రుణగ్రహీత పేరు, రుణఖాతానెం. (డిహెచ్ఎఫ్ఎల్ పాత రుణఖాతా, ఐసిఐసిఐ కొత్త రుణఖాతా)	స్థిరాస్థి వివరాలు, లాంఛనపూర్వక స్వాధీనతా నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదీ, బకాయి మొత్తము	శాఖ పేరు
1.	సయ్యద్ యాకూబ్ ఆలీ/ఫాతిమా బేగం అలియాస్ ఫరీదా/ QZTEU00005005467	(రుణ ఒప్పంద పత్రాలు/ప్రోపర్టీ డాక్యుమెంట్ ప్రకారం) తెలంగాణాలోని రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం కొత్తపేట గ్రామంలోని నబీల్ కాలనీలో సర్వే నెం.134 నుండి 136, మరియు 138లో వున్న ప్లాట్ నెం.141లోని స్థలం మొత్తం. హద్దులు: ఉత్తరం. సేల్ డీడ్ ప్రకారం, దక్షిణం. సేల్ డీడ్ ప్రకారం, తూర్పు. సేల్ డీడ్ ప్రకారం, పశ్చిమం. సేల్ డీడ్ ప్రకారం/ లాంఛనపూర్వక స్వాధీనత 02-11-2022.	25.07.2022 Rs. 1266743.00	విజయవాడ

పైన పేర్కొన్న రూల్స్‌లోని రూల్ 8, 9 ప్రకారం రుణగ్రహీత(లు)/హామీదారులకు బకాయి మొత్తాన్ని చెల్లించుటకు ఈ నోటీసు ద్వారా 30 రోజుల గడువు ఇవ్వబడినది. బకాయి సొమ్ము చెల్లించని యెడల 30 రోజుల గడువు ముగిసిన తరువాత తనఖా ఆస్తులు వేలం ద్వారా విక్రయించబడునని తెలియచేయటమైనది.

తేదీ: నవంబర్ 07, 2022
స్థలం: విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ కంపెనీ లిమిటెడ్

ఇడబ్ల్యుఎస్‌కు 10 శాతం కోటాపై భిన్నాభిప్రాయం

- సిజెఐ జస్టిస్ లలిత్, జస్టిస్ రవీంద్రభట్ వ్యతిరేకత
- న్యాయమూర్తులు మహేశ్వరి, త్రివేది, పార్దీవాలా సమర్ధన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఇడబ్ల్యుఎస్)కు 10 శాతం కోటాను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. 10 శాతం కోటాను జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ బేల ఎం త్రివేది, జస్టిస్ జెబి పార్దీవాలా సమర్థించగా, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్, న్యాయమూర్తి జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు.

వ్యతిరేకం...

50 శాతం ఉల్లంఘన విభజనకు దారి తీస్తుంది : జస్టిస్ రవీంద్ర భట్

'50 శాతం నిబంధన ఉల్లంఘనను అనుమతించటమంటే.. మరింత ఉల్లంఘనలకు మార్గమవుతుంది. దీని ఫలితంగా విభజన ఏర్పడుతుంది. ఆపై రిజర్వేషన్ల నియమం సమానత్వానికి హక్కుగా మారుతుంది' అన్నారు. 'ఈ సవరణ సామాజిక న్యాయం, తద్వారా ప్రాథమిక నిర్మాణాన్ని బలహీనపరుస్తుంది. రెట్టింపు ప్రయోజనాలను అందించే ఈ సవరణ సరికాదు. ఈ మినహాయింపు సమానత్వ కోడ్‌ను ఉల్లంఘిస్తుంది. ఆర్థిక అసమానతలు, ఆర్థిక వెనుకబాటుతనం ఈ సవరణకు వెన్నెముక, ఈ సవరణ రాజ్యాంగపరంగా అసాధ్యమైనది. 2001 జనాభా లెక్కల ఆధారంగా రూపొందించబడింది. మొత్తం ఎస్సీ జనాభాలో 38శాతం, మొత్తం ఎస్టీ జనాభాలో 48 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని పేర్కొంది. ఆర్థికంగా వెనుకబడిన వారిలో ఎక్కువ మంది వీరే' అని పేర్కొన్నారు.

రాజ్యాంగ విరుద్ధం : జస్టిస్ యుయు లలిత్

'ఆర్థిక ప్రమాణాల ఆధారంగా రిజర్వేషన్ చెల్లదు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి వర్గాలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధం. ఇడబ్ల్యుఎస్ సవరణ మినహాయింపు యంత్రాంగం సామాజికంగా వెనుకబడిన వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తుంది. ఆ సవరణ వివక్ష తప్ప మరొకటి కాదు. తద్వారా సమానత్వ కోడ్‌ను నాశనం చేస్తుంది. కాబట్టి ఈ సవరణను వ్యతిరేకిస్తున్నాను' అని జస్టిస్ యుయు లలిత్ పేర్కొన్నారు. రవీంద్ర భట్ తీసుకున్న అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని చెప్పారు.

అనుకూలం...

50 శాతం సీలింగ్ అనువైనది కాదు : జస్టిస్ దినేష్ మహేశ్వరి

"సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారిని ప్రధాన జీవన స్రవంతిలోకి చేర్చడానికి రిజర్వేషన్ ఒక సాధనమా? రిజర్వేషన్ సమతా సమాజం లక్ష్యాల వైపు అందరినీ కలుపుకొని వెళ్లేలా చేస్తుంది. ఇది ఏ వర్గాన్నైనా వెనుకబాటు నుంచి బయటకు పంపడానికి ఒక సాధనం. ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు దేశ ప్రాథమిక నిర్మాణాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించవు. ఎందుకంటే ఇది ఆర్థిక ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ సమానత్వ కోడ్‌ను ఉల్లంఘించదు. 50 శాతం సీలింగ్ అనువైనది కాదు. అందువల్ల పరిమితి, ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించినట్టు కాదు. సీలింగ్ పరిమితి 15(4), 15(5), 16(4) ద్వారా కల్పించిన రిజర్వేషన్లకు మాత్రమే వర్తిస్తుంది" అని పేర్కొన్నారు.

పునఃసమీక్షించాలి : జస్టిస్ బేలా త్రివేది

'స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల తరువాత పరివర్తనాత్మక రాజ్యాంగ స్ఫూర్తితో రిజర్వేషన్ల వ్యవస్థను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగ నిర్మాతలు ఏమి ఊహించారో, 1985లో రాజ్యాంగ ధర్మాసనం ఏమి ప్రతిపాదించిందో, రాజ్యాంగం ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన తరువాత రిజర్వేషన్ల విధానానికి తప్పనిసరిగా ఏమి సాధించాలనుకుంటున్నారో నేను చెప్పను. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి అవుతున్న ఈ దశలో కూడా కాలవ్యవధి ఇంకా సాధించలేకపోయింది' అని జస్టిస్ త్రివేది పేర్కొన్నారు.

రిజర్వేషన్లు నిరవధికంగా కొనసాగవు : జస్టిస్ జెబి పార్దివాలా

ఇడబ్ల్యుఎస్ కోటాను జస్టిస్ జెబి పార్దివాలా సమర్థించారు. 'ఇది సామాజిక, ఆర్థిక అసమానతలను అంతం చేయడం కోసం తీసుకొచ్చారు. బలహీన వర్గాల సామాజిక, విద్యా పరమైన వెనుకబాటుకు దారి తీసిన కారణాలను తొలగించడమే నిజమైన పరిష్కారం. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే ప్రారంభమైన కారణాలను తొలగించే కసరత్తు దాదాపు ఏడు దశాబ్దాల క్రితం నుంచి కొనసాగుతూనే ఉంది. దీర్ఘకాల అభివృద్ధి, విద్య అంతరాన్ని తగ్గించడంలో సహాయపడింది. ఫలితంగా వర్గాల మధ్య అంతరాన్ని గణనీయమైన స్థాయిలో ఏకీకృతం చేశాయి' అని తెలిపారు. 'వెనుకబడిన వర్గాలను గుర్తించే పద్ధతి, నిర్ణయించే మార్గాలను సమీక్షించాల్సిన అవసరం ఉంది. వెనుకబాటుతనాన్ని నిర్ణయించే ప్రమాణాలు ప్రస్తుత కాలంలో సంబంధితంగా ఉన్నాయో లేదో కూడా నిర్ధారించడం అవసరం' అన్నారు.

నిబంధనలు మార్చాలి

సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

న్యూఢిల్లీ : అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్ చట్టంలోని నిబంధనలు ఆమోదయోగ్యం కాదని సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన తరువాత పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్‌లో ఈ సవరణ చర్చకు వచ్చినప్పుడు కూడా నిబంధనలను సవరించాలని తమ పార్టీ డిమాండ్ చేసిందని తెలిపారు. రూ.8 లక్షల ఆదాయ పరిమితి చట్టంలో ఆమోదయోగ్యం కాదనీ, నైపుణ్యం లేని కార్మికులు ఏళ్ల తరబడి డిమాండ్ చేస్తున్నా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అడుగుతున్నా, కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదని తెలిపారు. ఈ మొత్తం కలిపితే వార్షిక వేతనం మూడు లక్షల పన్నెండు వేల రూపాయలు అవుతోందనీ, ఎనిమిది లక్షల పరిమితిలో భారీ వ్యత్యాసం ఉందని తెలిపారు. 8 లక్షల పరిమితిని దుర్వినియోగం చేయడం వల్ల అనర్హులకు ప్రయోజనాలు అందుతాయని పేర్కొన్నారు. దీనిని పరిష్కరించి అర్హులకు రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలని ఏచూరి స్పష్టం చేశారు. జనాభాలో 52 శాతం ఉన్న ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు, సహజంగానే కుల గణన కోసం డిమాండ్ తలెత్తుతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న నిబంధనలను ఉల్లంఘించిందన్నారు. జనాభా లెక్కలతో పాటు కుల గణన కూడా నిర్వహించాలనేది తమ పార్టీ వైఖరి అని స్పష్టం చేశారు.

రిజర్వేషన్ పేదరిక నిర్మూలన కార్యక్రమం కాదు : ఎంకె స్టాలిన్

ఇడబ్ల్యుఎస్ కోటాను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సామాజిక న్యాయం కోసం జరుగుతున్న శతాబ్దపు పోరాటానికి ఎదురుదెబ్బ అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అన్నారు. ఇడబ్ల్యుఎస్ కోటా అనే సామాజిక అన్యాయాన్ని ఎదుర్కోవడానికి, పోరాటాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి సారూప్య పార్టీలన్నీ ఏకతాటిపైకి వస్తాయని అన్నారు. రిజర్వేషన్ అనేది పేదరిక నిర్మూలన కార్యక్రమం కాదని పేర్కొన్నారు.

స్వాగతిస్తున్నాం : కాంగ్రెస్

ఆర్థికంగా బలహీన వర్గాల వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రారంభించిన ఈ ప్రక్రియ ఫలితంగా రిజర్వేషన్లు కల్పించినట్టు పేర్కొంది. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఓ ప్రకటన విడుదల చేశారు. తాజా కుల గణనపై నరేంద్ర మోడీ ప్రభుత్వం తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

ఉన్నత కులాల్లోని పేదలకు న్యాయం అందించడమే : బిజెపి

దేశంలోని ఉన్నత కులాల్లోని పేదలకు న్యాయం అందించాలనే తన "మిషన్"లో ప్రధాని నరేంద్ర మోడీ సాధించిన విజయమని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బిఎల్ సంతోష్ అన్నారు.

భారత గడ్డపై తొలి వేట ముగించిన నమీబియా చీతాలు

భోపాల్ : ఇటీవల నమీబియా నుంచి భారత్‌కు వచ్చిన రెండు మగ చీతాలు తమ తొలి వేటను విజయవంతంగా పూర్తి చేశాయి. కార్వంటైన్ ప్రాంతం నుంచి అక్లిమటైజేషన్ ఎన్‌క్లోజర్‌లోకి విడుదల చేసిన 24 గంటల్లోపే ఈ చీతాలు తమ తొలి వేటను ముగించాయని అధికారులు సోమవారం వెల్లడించారు. మచ్చల జింకను ఇవి వేటాడి తిన్నాయని తెలిపారు. సెప్టెంబర్‌లో నమీబియా నుంచి భారత్‌కు మొత్తంగా ఎనిమిది చీతాలు వచ్చిన సంగతి తెలిసిందే. వీటిని మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో సెప్టెంబరు 17 నుంచి కార్వంటైన్‌లో ఉంచారు. ఇందులో రెండింటిని శనివారం కార్వంటైన్ నుంచి విడిచిపెట్టారు. ఇన్ని రోజులుగా క్వారంటైన్‌లో వుండడం వల్ల వాటి కండరాలు బలహీనపడతాయేమోననే ఆందోళన అధికారుల్లో వుంది. కానీ, విడుదల చేసిన 24 గంటల్లోనే వేటాడడంతో అధికారులు వాటి సామర్థ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేటాడిన రెండు గంటల్లోపు చీతాలు తమ ఆహారాన్ని తింటాయని చెప్పారు. మిగిలిన ఆరు చీతాలను కూడా దశలవారీగా క్వారంటైన్ నుండి విడుదల చేస్తామని చెప్పారు. ఎనిమిది చీతాల్లో ఐదు ఆడవి కాగా, మూడు మగవి.

9 నుంచి ఢిల్లీలో పాఠశాలల పునఃప్రారంభం

న్యూఢిల్లీ : ఈ నెల 9 నుంచి ప్రాథమిక పాఠశాలలను పునఃప్రారంభించాలని ఢిల్లీ ప్రభుత్వం సోమవారం ఆదేశించింది. కార్యాలయాల్లో 50 శాతం సిబ్బంది వర్క్ ఫ్రం హోం చేయాలనే ఉత్తర్వులను కూడా రద్దు చేయనున్నారు. గత కొన్ని రోజుల నుంచి గాలి నాణ్యత మెరుగుపడడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్‌లో 3వ దశ కింద బిఎస్-3 పెట్రోల్, బిఎస్-4 డీజిల్ నాలుగు చక్రాల వాహనాలపై నిషేధం కొనసాగుతుంది. సోమవారం విలేకరుల సమావేశంలో రాష్ట్ర పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఈ వివరాలను వెల్లడించారు. కొన్ని రోజుల నుంచి గాలి నాణ్యత మెరుగుపడిందని, వ్యవసాయ వ్యర్థాలను దగ్ధం చేయడం కూడా తగ్గిందని మంత్రి తెలిపారు.

24 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయండి

- ఇమ్రాన్‌ఖాన్‌పై దాడి ఘటనపై పోలీసులకు పాక్ సుప్రీంకోర్టు ఆదేశం

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై కాల్పుల ఘటనకు సంబంధించి 24 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసుల్ని సోమవారం ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించింది. తనపై కాల్పుల ఘటనపై ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆదివారం ఇమ్రాన్ ఖాన్ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఎఫ్ఐఆర్ నమోదు చేయని విషయాన్ని పాకిస్థాన్ సుప్రీంకోర్టు సుమోటాగా స్వీకరించి విచారణ చేసింది. 24 గంటల్లో కేసు నమోదు చేయాలని పంజాబ్ పోలీస్ ఐజిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉమర్ అట బండైల్ ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశంపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పిటిఐ హర్షం వ్యక్తం చేసింది. 'న్యాయం వైపు మొదటి అడుగు'గా అభివర్ణించింది. కాగా, ఇమ్రాన్ ఖాన్ ఆసుపత్రి నుంచి ఆదివారం రాత్రి డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం లాహోర్‌లో ప్రవేశ నివాసంలో ఉన్నారు.

పోలీస్ అధికారి ఖాతాలో రూ 100 మిలియన్లు

పాకిస్థాన్‌లోని ఒక పోలీసు అధికారి బ్యాంక్ ఖాతాలోకి గుర్తు తెలియని ఖాతా నుంచి రూ. 100 మిలియన్లు రావడం సంచలనంగా మారింది. కరాచీలోని బహదురబాద్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఒక అధికారికి ఈ విధంగా జరిగింది. దీంతో అధికారి ఒక్క సారిగా షాక్ గురయ్యారు. బ్యాంక్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారి ఎటిఎం కార్డును అధికారులు స్థంభింపచేశారు. అయితే ఇలాంటి సంఘటనలు జరగడం పాకిస్థాన్‌లో ఇదే మొదటిసారి కాదు. లర్కానా, సుక్కుర్ ప్రాంతాల్లోని పోలీసు అధికారులు ఖాతాలోనూ భారీగా నగదు జమయింది. ఈ కేసులు ఇంకా విచారణ దశలో ఉన్నాయి.

రెండు నెలల్లో పది వేల కేసులు పరిష్కరించాం

- వీడ్కోలు సభలో సిజెఐ జస్టిస్ యుయు లలిత్
- సంస్థను ప్రజలకు చేరువ చేశారు : జస్టిస్ డివై చంద్రచూడ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గత రెండు నెలల్లో దాదాపు పది వేల కేసులను పరిష్కరించినట్లు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ తెలిపారు. సిజెఐగా మంగళవారం పదవీ విరమణ చేయనున్న జస్టిస్ యుయు లలిత్‌కు సోమవారం నాడిక్కడ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ లలిత్ మాట్లాడుతూ "నేను బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి 8,700 పిటిషన్లు దాఖలు అయ్యాయి. 10,000 కేసులను పరిష్కరించాం. లోపాలతో ఉన్న 13,000 కేసులు పరిష్కరించాం" అని అన్నారు. ఆగస్టు 27న సిజెఐగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ఇచ్చిన హామీలను చాలా వరకు నెరవేర్చానని అన్నారు. కేసుల లిస్టింగ్‌ను క్రమబద్ధీకరించడంతోపాటు రాజ్యాంగ ధర్మాసనాలను రోజూ కూర్చోబెట్టడాన్ని కొంతమేరకు సాధించగలిగానని పేర్కొన్నారు. సుప్రీం కోర్టులో తాను దాదాపు 37 ఏళ్లుగా ప్రాక్టీస్ చేశానని, ఏకకాలంలో రెండు రాజ్యాంగ ధర్మాసనాలు కూర్చోవడం ఎప్పుడూ చూడలేదని, తాను సిజెఐ అయిన తరువాత ఒకే రోజు మూడు రాజ్యాంగ ధర్మాసనాలు విచారించాయని తెలిపారు. లైవ్ స్ట్రీమింగ్‌లో విచారణలు జరిగాయని అన్నారు. ఈ గొప్ప విజయంతో తాను సంతృప్తితో వెళ్తున్నానని పేర్కొన్నారు. సిజెఐగా నియమితులైన జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ తన కుటుంబానికి, సిజెఐ లలిత్ కుటుంబానికి మధ్య ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సిజెఐ లలిత్ సుప్రీం కోర్టును వలసరాజ్యాల సంస్థ నుంచి ప్రజలకు చేరువయ్యే సంస్థగా మార్చారని పేర్కొన్నారు. అంతకుముందు సుప్రీం కోర్టులో సెరిమోనియల్ ధర్మాసనం జరిగింది. ఇందులో సిజెఐ జస్టిస్ యుయు లలిత్, సాంప్రదాయం ప్రకారం కాబోయే సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌తో కూర్చున్నారు. ఈ బెంచ్‌లో లలిత్ చివరి డివిజన్ బెంచ్ సభ్యురాలు జస్టిస్ బేల ఎం. త్రివేది కూడా కూర్చున్నారు. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, మాజీ అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్, సుప్రీం కోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

సిజెఐగా జస్టిస్ లలిత్ నేడు పదవీ విరమణ

సిజెఐగా జస్టిస్ యుయు లలిత్ మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. గురునానక్ జయంతి సందర్భంగా సుప్రీం కోర్టుకు సెలవు కావడంతో సోమవారమే ఆయన చివరి పని దినం అయింది.

మీ రాజకీయ ప్రతీకారంలో మమ్మల్ని భాగస్వాములు చేయొద్దు?

- మాజీ మంత్రి నారాయణ కేసులో ఏపి ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

"మీ రాజకీయ ప్రతీకారంలో మమ్మల్ని భాగస్వాములు చేయొద్దు" అని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. ప్రతీ చిన్న దానికి సుప్రీం కోర్టుకు రావడం ఏపి, తెలంగాణ ప్రభుత్వాలకు అలవాటుగా మారిందని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఏపి ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసులో మాజీ మంత్రి నారాయణ ముందస్తు బెయిల్ రద్దుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజధాని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌పై జరుపుతున్న విచారణలో నిందితులు సహకరించకపోతే వారి బెయిలు రద్దు చేయాలని దర్యాప్తు సంస్థ హైకోర్టును కోరవచ్చని సుప్రీం కోర్టు పేర్కొంది. నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేశ్, లింగమనేని రాజశేఖర్, కెపివి అంజనీ కుమార్‌లకు హైకోర్టు ముందస్తు బెయిలు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఏపి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్‌పై విచారణ ముగిస్తున్నట్లు తెలిపింది.

రాజకీయాల కోసం కోర్టులను వేదిక చేసుకోవడమా?

- తెలంగాణ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో... నిందితుల బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజకీయాల కోసం కోర్టులను వేదిక చేసుకోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ వాయిదా వేసింది. టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మ, నందకుమార్, సింహయాజి హైకోర్టు రిమాండ్ విధించడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ బివి నాగరత్నల ధర్మాసనం విచారించింది. తొలుత హైకోర్టులో విచారణ ఏమైందని ధర్మాసనం ఆరా తీసింది. విచారణ ప్రారంభమైందని, ప్రస్తుతం ఇంకా కొనసాగుతోందని తెలంగాణ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా తెలిపారు. బెయిలు పిటిషన్లపై సెషన్స్ న్యాయమూర్తి విచారణ చేస్తున్నారని పేర్కొన్నారు. దర్యాప్తుపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లతో సంబంధం లేదని, విచారణ సోమవారానికి వాయిదా వేయాలని నిందితుల తరపు సీనియర్ న్యాయవాది కెవి విశ్వనాథన్ కోర్టుకు వివరించారు. రాజకీయ ప్రయోజనాల నిమిత్తం తెలుగు రాష్ట్రాల్లోని కేసులకు కోర్టులను వేదికలుగా పరిగణిస్తున్నారని వ్యాఖ్యానించిన ధర్మాసనం తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది.

ముగ్గురు రేపిస్ట్-హంతకుల విడుదల

- శిక్ష తగ్గించమని కోరితే ఏకంగా రద్దు చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : పదేళ్ల నాటి కేసులో ఉరిశిక్ష పడిన ముగ్గురు దోషులను నిర్దోషులుగా పేర్కొంటూ సుప్రీం కోర్టు వారిని సోమవారం విడుదల చేసింది. నిర్భయ కేసుకు కొద్ది నెలలు ముందు 2012లో ఢిల్లీకి చెందిన 19 ఏళ్ల యువతిపై ముగ్గురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడి, ఆ తర్వాత ఆమెను హింసించి మరీ చంపేశారు. కిడ్నాప్ అయిన కొద్ది రోజుల తర్వాత ఆ ఏడాది ఫిబ్రవరిలో హర్యానాలోని రేవారి జిల్లాలో పొలంలో కుళ్లిపోయిన స్థితిలో యువతి మృతదేహం లభించింది. పదునైన ఆయుధాలతో ఆమెను తీవ్రంగా హింసించినట్లు ఆమె దేహంపై వున్న గాయాలు తెలియజేశాయి. వెంటనే ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. 2014 ఫిబ్రవరిలో ఢిల్లీ ట్రయల్ కోర్టు రవికుమార్, రాహుల్, వినోద్‌లను దోషులుగా పేర్కొంటూ తీర్పు చెప్పింది. వారికి మరణ శిక్షను విధించింది. అదే ఏడాది ఢిల్లీ హైకోర్టు కూడా ఈ మరణ శిక్షను ధ్రువీకరించింది. 'వేట కోసం వెతికే జంతువుల్లా వీరు వీధుల్లో పడి తిరుగుతుంటారని' కోర్టు వ్యాఖ్యలు కూడా చేసింది. ఆ ముగ్గురు హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంని ఆశ్రయించారు. తమ శిక్షను తగ్గించాలని కోరారు. జస్టిస్ యు.యు.లలిత్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో బెంచ్ దీనిపై విచారణ జరిపి వారు ముగ్గురినీ నిర్దోషులుగా ప్రకటించి విడుదల చేసింది. వారికి మరణశిక్షను తగ్గించడాన్ని ఢిల్లీ పోలీసులు సుప్రీంలో వ్యతిరేకించారు. దోషుల వయసు, వారి కుటుంబ నేపథ్యం, గతంలోని వారి క్రిమినల్ రికార్డు వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుని శిక్ష తగ్గించాలని డిఫెన్స్ న్యాయవాది వాదించారు.

ఈ తీర్పు పట్ల బాధితురాలి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. న్యాయం కోసం తాము వచ్చామని, కానీ ఇదొక గుడ్డి న్యాయ వ్యవస్థ అని వ్యాఖ్యానించారు.

సుప్రీంలో జార్ఖండ్ సిఎంకు ఊరట

న్యూఢిల్లీ : జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు సుప్రీం కోర్టులో ఉపశమనం లభించింది. మనీలాండరింగ్ కేసులో సోరెన్‌పై దర్యాప్తు చేయాలని కోరుతూ జార్ఖండ్ హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు విచారణకు అర్హం కానివని సుప్రీంకోర్టు సోమవారం పేర్కొంది. ఈ పిల్స్ విచారణకు అర్హమైనవని పేర్కొంటూ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. సోరెన్ అధికారంలో వున్నప్పుడు, బూటకపు కంపెనీల ద్వారా మనీ లాండరింగ్‌కు పాల్పడి, మైనింగ్ లీజును దక్కించుకున్నారని ఆరోపిస్తూ దానిపై విచారణ జరగాలని ఆ పిల్స్ కోరుతున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన పత్రాలను సీల్డ్ కవర్‌లో పెట్టి అందజేయగా హైకోర్టు వాటిని ఆమోదించింది. పిల్స్ విచారణా యోగ్యమైనవని పేర్కొంటూ హైకోర్టు జారీచేసిన ఆదేశాలపై జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సోరెన్ సుప్రీంను ఆశ్రయించారు. దానిపై విచారణ జరిపిన అనంతరం జస్టిస్ ధూలియా సోమవారం తీర్పును వెలువరించారు. సోరెన్‌పై ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండానే సీల్డ్ కవర్‌లో పత్రాలను ఇడి అధికారులు ఎలా అందజేస్తారని సుప్రీం ప్రశ్నించింది. ముందుగా పిల్స్ విచారణకు అర్హమైనవో కావో పరిశీలించాల్సి వుందని సుప్రీం కోర్టు పేర్కొన్నప్పటికీ, అవేమీ జరగకుండానే సీల్డ్ కవర్ ఎలా స్వీకరిస్తారని రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ ప్రశ్నించారు. పిటిషనర్ వ్యవహార శైలి ప్రశ్నించే రీతిలో వుందని అన్నారు. కోర్టుకు సంతృప్తి కలిగించే రీతిలో ఎలాంటి ఆధారాలు లేవని ముఖ్యమంత్రి తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి అన్నారు.

సూపర్ సెష్పాలిటీ కోర్సు ఫీజుల పెంచే జీవోను కొట్టివేత

- ఏపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (ఎఎఫ్ఆర్‌సి) సిఫార్సులు లేకుండానే సూపర్ సెష్పాలిటీ కోర్సు ఫీజులు పెంచుతూ గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన జీవోను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. విద్యార్థులకు ఏపి హైకోర్టు 2019లో ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఆరు వారాల్లో ఏపి ప్రభుత్వం, నారాయణ మెడికల్ కాలేజీ చెరో రూ.2.5 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నారాయణ మెడికల్ కాలేజ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారించి హైకోర్టు తీర్పుపై స్టే విధించింది. తాజాగా జస్టిస్ ఎం ఆర్ షా, జస్టిస్ సుధాంశు ధులియాలతోకూడిన ధర్మాసనం ఈ పిటిషన్ విచారించి సోమవారం తీర్పు వెలువరించింది. ఎఎఫ్ఆర్‌సి సిఫార్సులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సెష్పాలిటీ కోర్సుల ఫీజులు పెంచడం సరికాదన్న హైకోర్టు తీర్పును సమర్థించింది. ఎఎఫ్ఆర్‌సి సిఫార్సుల మేరకే ఫీజులు వసూలు చేయాలని, అంతకన్నా ఎక్కువగా వసూలు చేసిన సొమ్ములు విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని స్పష్టం చేసింది. ఎఎఫ్ఆర్‌సి సిఫార్సులు లేకుండా ప్రభుత్వం జీవో ఇవ్వడం తప్పని, దానితో లబ్ధిపొందిన కాలేజ్‌ది కూడా తప్పేనని స్పష్టం చేసింది.

టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో బెంగాల్ మాజీ మంత్రిని ప్రశ్నించిన ఇడి

కోల్‌కతా : టీచర్ల రిక్రూట్‌మెంట్ కుంభకోణం కేసులో పశ్చిమ బెంగాల్ మాజీ మంత్రి పరేష్ అధికారిని ఇడి సోమవారం విచారించింది. మమతా బెనర్జీ మంత్రివర్గంలో విద్యాశాఖగా మంత్రిగా పని చేసిన పరేష్ అధికారి అక్రమ మార్గాల్లో తన కుమార్తె అంకితను కూచ్ బెహర్ జిల్లాలో ఒక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా నియమించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో సిబిఐ కూడా ఇప్పటికే అధికారిని విచారించింది. కోల్‌కతాలోని సిజిఓ కాంప్లెక్స్‌లోని ఇడి కార్యాలయానికి విచారణ కోసం సోమవారం ఉదయమే మంత్రి చేరుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలోనే అంకితను ఉద్యోగం నుంచి కోల్‌కతా హైకోర్టు తొలగించింది. 2018 నుంచి టీచర్‌గా తీసుకున్న జీతాన్ని వెనక్కి ఇచ్చివేయాలని కూడా ఆదేశించింది. అధికారిపై ఆరోపణలు రావడంతో ఆగస్టులో మంత్రి పదవి నుంచి మమతా బెనర్జీ తొలగించారు. హైకోర్టు ఆదేశాలతో ఈ కేసును సిబిఐ, ఇడి దర్యాప్తు చేస్తున్నాయి.

ఏం చర్యలు తీసుకున్నారు ?

- వారంలోగా నివేదిక ఇవ్వండి
- మోర్బీ ఘటనపై గుజరాత్ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ : గుజరాత్‌లో మోర్బీ వంతెన కూలి 140 మందికిపైగా మరణించిన విషాద ఘటనను గుజరాత్ హైకోర్టు సోమవారం పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సిందిగా కోరింది. ప్రధాన న్యాయమూర్తి అరవింద్ కుమార్, జస్టిస్ అశుతోష్ శాస్త్రిలతో కూడిన డివిజన్ బెంచ్ చీఫ్ సెక్రటరీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర హోం శాఖకు, మోర్బీ మున్సిపాలిటీ కమిషనర్‌కు, జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 14న దీనిపై తిరిగి విచారణ జరపనున్నామని, ఆలోగా నివేదిక అందాలని ఆదేశాలు జారీ చేసింది. వార్తా పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ఈ ఘటనను కోర్టు తనకు తానుగా పరిగణనలోకి తీసుకుంది. దీపావళి సెలవుల సందర్భంగా కోర్టులు మూతపడినందున, పత్రికల్లో వచ్చిన వార్తా కథనాన్ని సుమోటో పిల్‌గా నమోదు చేసుకుని, అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించినట్లు ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ ఘటనలో మృతులకు సంతాపం ప్రకటిస్తూ సోమవారం కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందుగా రెండు నిముషాలు మౌనం పాటించారు. 1877లో నిర్మించిన ఈ వంతెనను మరమ్మతుల కోసం ఆరు మాసాల పాటు మూసివేశారు. దుర్ఘటన జరగడానికి కొద్ది రోజులు ముందుగానే తిరిగి ప్రారంభించారు. పోలీసులు ఇప్పటివరకు తొమ్మిది మందిని అరెస్టు చేశారు.

రాజ్యసభ కమిటీలు ఏకపక్షం

- తొమ్మిది కమిటీలకూ బిజెపి, మద్దతు పార్టీలకే చైర్మన్ పదవులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభ కమిటీలన్నింటినీ ఏకపక్షంగా నింపేశారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్ కర్ సోమవారం తొమ్మిది కమిటీలను పునర్వ్యవస్థీకరించారు. అయితే ఈ కమిటీల్లో ఒకదానికి కూడా ప్రతిపక్ష సభ్యులను చైర్మన్‌గా నియమించలేదు. అన్ని కమిటీలకు బిజెపి, బిజెపికి మద్దతు ఇచ్చిన పార్టీల సభ్యులనే చైర్మన్లుగా నియమించారు.

ఏడుగురు సభ్యులతో ఏర్పాడిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఎసి) సభ్యులుగా వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి, టిఆర్ఎస్ ఎంపి కె.కేశవరావు నియమితులయ్యారు. 15 మంది సభ్యులతో ఏర్పాడిన నిబంధనలు (రూల్స్) కమిటీ సభ్యులుగా వైసిపి ఎంపి పెరిమాళ్ నత్వాని, టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్, టిఆర్ఎస్ ఎంపి బి.పార్థసారథి రెడ్డి, బిజెపి ఎంపి కె.లక్ష్మణ్, స్వతంత్ర ఎంపి ఇలియ రాజా నియమితులయ్యారు. బిఎసి, రూల్స్ కమిటీకి చైర్మన్ గా రాజ్యసభ చైర్మన్ దన్ కర్ వ్యవహరిస్తారు.

పది మంది సభ్యులతో ఏర్పాడిన ఎథిక్స్ కమిటీలో సభ్యులుగా వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి, టిఆర్ఎస్ ఎంపి కె.కేశవరావు, సిపిఎం ఎంపి ఎలమరం కరీం నియమితులయ్యారు. ఈ కమిటీకి బిజెపి ఎంపి ప్రకాష్ జవదేకర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. పది మంది సభ్యులతో ఏర్పడిన ప్రివిలేజ్ కమిటీ సభ్యులుగా సిపిఎం ఎంపి ఎలమరం కరీం, బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు నియమితులయ్యారు. ఈ కమిటీకి చైర్మన్ రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ వ్యవహరిస్తారు.

పది మంది సభ్యులతో ఏర్పడిన హౌస్ కమిటీ సభ్యులుగా వైసిపి ఎంపి వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిజెపి ఎంపి సిఎం రమేష్ నియమితులయ్యారు. దీనికి చైర్మన్‌గా సిఎం రమేష్ వ్యవహరిస్తారు.

పది మంది సభ్యులుగా పేపర్స్ లేడ్ అన్ టేబుల్ కమిటీలో సిపిఎం ఎంపి బికాష్ రంజన్ భట్టాచార్య సభ్యుడి నియమితులయ్యారు. ఈ కమిటీకి బిజెపి ఎంపి కమాఖ్య ప్రసాద్ చైర వ్యవహరిస్తారు. పది మంది సభ్యులతో ఏర్పడిన ప్రభుత్వ హామీల కమిటీకి చైర్మన్‌గా అన్నాడిఎంకె ఎంపి తంబిదొరై వ్యవహరిస్తారు. పది మంది సభ్యులతో ఏర్పడిన ఫిర్యాదుల కమిటీకి చైర్మన్‌గా బిజెడి ఎంపి సజీత్ కుమార్ వ్యవహరిస్తారు. 15 మందితో ఏర్పాటు అయిన సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీలో వైసిపి ఎంపి ఎస్. నిరంజన్ రెడ్డి, టిఆర్ఎస్ ఎంపి కె.ఆర్. సురేష్ రెడ్డి, బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు సభ్యులుగా నియమితులయ్యారు. కమిటీ చైర్మన్‌గా బిజెపి ఎంపి లక్ష్మీకాంత్ బాజ్ పేయ్ వ్యవహరిస్తారు.

ధాన్యం కొనుగోళ్లు కాగితాలకే పరిమితం : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతుల నుంచి పూరిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాటలు కాగితాలకే పరిమితమయ్యాయని టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. కొనుగోళ్లలో కొత్తగా అమలు చేయనున్న నిబంధనలతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన నిబంధనలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. మరోవైపు గన్నీ బ్యాగుల కొరత వేధిస్తోందని, దీంతో కొనుగోలు ప్రక్రియ మరింత ఆలస్యమవుతోందని పేర్కొన్నారు.

ప్రాంతాల మధ్య చిచ్చు : కూన రవికుమార్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరమవుతుంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎందుకు అడ్డుకట్ట వేయలేదో చెప్పాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే కూనరవికుమార ప్రశ్నించారు. 32 మంది ఎంపీలున్నా విశాఖ రైల్వే జోన్‌ను ఎందుకు సాధించలేకపోయారని నిలదీశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రాంతాల మధ్య జగన్ చిచ్చుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి మూడున్నరేళ్లల్లో చెప్పుకోవడానికి ఏమీ లేదని విమర్శించారు. విశాఖ మన్యంలో ల్యాటరైట్, బాక్సైట్ తవ్వకాలు చేసుకునేందుకు వైవి సుబ్బారెడ్డికి అడ్డగోలు అనుమతులిచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు.

మీకోసం

చలికాలం చర్మం పొడిబారకుండా, పగుళ్లు రాకుండా ఉండాలంటే ఉదయం గోరువెచ్చని నీటిలో కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ నూనె చుక్కలు వేసి స్నానం చేయాలి.

జీవన సౌరభం

ఏ సమస్యనైనా ఎదుర్కొనే మానసిక సామర్థ్యం అలవర్చుకోవాలి. అప్పుడు సమస్యలన్నీ చిన్నవిగా కనిపిస్తాయి.



ఊసుపోని కబుర్లు

రెండు నక్కలు చాలా ఆకలితో ఉన్నాయి. అవి వేటకు బయలుదేరాయి. ఆ నక్కలు అడవిలో ఏ జంతువును వేటాడాలా? అని ప్రణాళికలు వేయసాగాయి. కొంతదూరంలో వాటికి చనిపోయిన కోడిపుంజు కనిపించింది. వెళ్ళి దాన్ని తినడం మానేసి నక్కలు కబుర్లు చెప్పుకోసాగాయి.

'ఈ కోడి పుంజును పీక్కు తింటుంటే భలే రుచిగా ఉంటుంది' అన్నది మొదటి నక్క.

'లేదు మిత్రమా! దాన్ని కాల్చి తింటే ఆ రుచే వేరు' అని అన్నది రెండవ నక్క.

ఇంతలో ఒక గ్రద్ద వచ్చి చనిపోయిన ఆ కోడిపుంజును ఎగరేసుకుని వెళ్ళి చెట్టుపై కూర్చుని హాయిగా తినేసింది.

నక్కలు చేసేదిలేక లొట్టలేసుకుంటూ బిక్కముఖం వేసుకుని చూడసాగాయి. ఆ నక్కలు ఆహారం కోసం అడవిలో మరి కొంత దూరం వెళ్ళాయి. చిన్న మేక పిల్ల కనిపించింది.

మొదటి నక్క మాట్లాడుతూ 'మిత్రమా! ఈ మేకపిల్లపై దాడి చేసి చంపి తిందాం. తోలుతో కలిపి మేకపిల్లను తింటే భలే రుచిగా ఉంటుంది' అని మళ్లీ కబుర్లు చెప్పసాగింది.

రెండవ నక్క మాట్లాడుతూ 'లేదు మిత్రమా! మేకపిల్లను చంపి, తోలు తీసి తింటే దాని మాంసం భలే రుచిగా ఉంటుంది' అని అన్నది.

ఇంతలో ఒక చిరుత వచ్చి ఆ మేకపిల్ల పీక పట్టుకుని అమాంతం తన్నుకుపోయి పొదల్లోకి వెళ్ళి తినేసింది. దొరికిన ఆహారాన్ని తినకుండా ఊసుపోని కబుర్లతో సమయం వృథా చేస్తూ నోటి దగ్గర ఆహారాన్ని దూరం చేసుకున్నామని నక్కలు ఏడ్వసాగాయి. చివరకు ఆకలి బాధను తట్టుకోలేక పక్కనే ఉన్న జలాశయంలో నీళ్ళు తాగి తిరిగి ఆహారం వేటలో బయలుదేరాయి.

- షేక్ అబ్దుల్ హకీం జాని
99494 29827

అవి ఏవీ?

చిన్నారులూ, ఇక్కడ ఉన్న పడవల్లో రెండు ఒకే విధంగా ఉన్నాయి. అవి ఏంటో కనిపెట్టండి.

జవాబు: 3-7



నేను గీసిన బొమ్మ

- సి హెచ్. మధు ప్రియ,
8వ తరగతి,
రాయిలాపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆడవాళ్లు.. మీవల్లకాదన్నారు..

ఎన్నో సందర్భాలు.. ఎంతోమంది..'మీరు ఆడవాళ్లు.. మీకెందుకు ఈ పని! మీవల్ల కాదు' అనే ఉంటారు. అలాంటి మాటలు పడని మహిళలూ ఉండరు. ఆ ఎత్తిపొడుపు మాటలనే లక్ష్యాలుగా చేసుకుని అనితర సాధ్యాలను సుసాధ్యం చేసిన.. చేస్తున్న వనితలెందరో.. అలాంటివారిలో విజయవాడ గాంధీనగర్‌కు చెందిన 73 ఏళ్ల విజయశ్రీ గుప్తా ఒకరు. ఆమెకు 42 ఏళ్ల వయసప్పుడు స్విమ్మింగ్ నేర్చుకోవాలని ఆశ పుట్టింది. పూల్ దగ్గరకు వెళ్లి 'నేను స్విమ్ చేస్తాను. నాకూ నేర్పించండి' అన్నప్పుడు చాలా చిరాకుగా ముఖం పెట్టిన కోచ్ 'ఈ వయసులో మీరేం చేస్తారు? పైగా మీరు ఆడవాళ్లు అంటూ ఎత్తిపొడిచారు! ఇదంతా ఆరంభ సూరత్వం. ఆ తరువాత ఈ ఉత్సాహం ఉండదు' అంటూ చుట్టూ ఉన్నవాళ్లు గేలి చేశారు. 'ఆ అవమానంతో ఐదేళ్ల పాటు నేను అటువైపే చూడలేదు. కాని ఏదో వెలితి నన్ను వేధించేది. హేళన చేసిన వారికి నేనేంటో నిరూపించాలనుకున్నాను. అలా నా 49వ ఏట 1999లో కృష్ణా నది ఈ ఒడ్డు నుంచి ఆ ఒడ్డుకు ఈది ఆ ఘనత సాధించిన తొలి మహిళగా నిలబడ్డాను' అంటున్న ఆమె ఆ తరువాత ఎన్నో జాతీయస్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించారు.

చెన్నయ్‌లో పుట్టి పెరిగిన విజయశ్రీ విద్యాభ్యాసమంతా అక్కడే జరిగింది. నలుగురు ఆడపిల్లల్లో ఒకరైన ఆమె బాల్యం కట్టుబాట్లు, సాంప్రదాయం పేరుతో ఎన్నో ఆంక్షల మధ్య సాగింది. ఆమె మాటల్లో చెప్పాలంటే 'స్వేచ్ఛ లేని వాతావరణం ఉండేది' అంటారు. 'వివాహం తరువాత విజయవాడకు వచ్చాను. ముగ్గురు ఆడపిల్లలు పుట్టాక నాకు ఈత నేర్చుకోవాలన్న కోరిక పుట్టింది. మా చిన్న పాపకు ఈత నేర్పించేందుకు మా ఇంటి దగ్గరే ఉన్న జింఖానగ్రౌండ్స్ స్విమ్మింగ్‌పూల్‌కు తీసుకెళ్లాను. పాప 8వ తరగతి పూర్తయ్యేసరికి ఈత నేర్చుకోవడం ఆపేసింది. రోజూ ఆమెను తీసుకెళ్లడం, తీసుకురావడం, శిక్షణ సమయంలో అక్కడే ఉండడం నాలో కూడా ఈతపై ఆసక్తి పుట్టింది. అయితే అప్పట్లో అది సాధ్యమా? స్విమ్ చేయాలంటే డ్రస్ చాలా ముఖ్యం. అలాంటి బట్టలు వేసుకోవడానికి ఒప్పుకుంటారా? ఇలాంటి అనుమానాలు నన్ను వేధించేవి. కాని నా భర్త హనుమాన్ చాలా ప్రోత్సహించారు. ఈత నేర్చుకునేందుకు ఒప్పుకున్నారు' అంటూ ఆనాటి సంగతులు చెప్పారు.

ఐదేళ్లపాటు అలా నిరాశలో ఉండిపోయాను. ఆ తరువాత నేనెందుకు చేయలేను! నవ్వితే నవ్వని. నన్ను నేను నిరూపించుకోవాలి. ఏదైతే అది జరిగింది అంటూ మళ్లీ పూల్‌కు వెళ్లాను' అంటున్న విజయశ్రీ చొరవకు పూల్‌లో ఎవరూ సహకరించలేదు. స్విమ్మింగ్ పూల్‌లో దిగి తోటి వారు ఎలా చేస్తున్నారో పరిశీలిస్తూ తనకు తానుగా నేర్చుకున్నారు. 'ఎప్పుడైనా ఏదైనా సలహా అడుగుదామంటే కోచ్, లైఫ్ గార్డ్స్ నన్ను చూస్తే చాలు ముఖం పక్కకు తిప్పేసుకునేవాళ్లు. నేను నేర్చుకోవడం వారికి ఇష్టం లేదు. పిల్లలతో పూల్‌కి వచ్చిన తోటి మహిళలు కూడా 'మీరు ఇలా స్విమ్మింగ్ డ్రస్ వేసుకొని ఇంతమంది ముందు ఎలా చేస్తున్నారు? మీ ఇంట్లో ఒప్పించి ఎంతో ఆనందంతో పూల్‌కు వెళ్లిన విజయశ్రీకి అక్కడ ఊహించని పరిణామం ఎదురైంది. 'ఈత నేర్చుకుంటానని చెప్పినప్పుడు కోచ్ దగ్గర నుంచి లైఫ్ గార్డ్స్ వరకు ఒక వెకిలి నవ్వు నవ్వారు. ఎందుకమ్మా మీరొస్తారు! మా ప్రాణం తీయడానికి అంటూ ఎద్దేవచేశారు. ఆ మాట అన్నప్పుడు బాగా ఏడ్చేశాను. ఆడవాళ్లే లేని ఆ పూల్‌లో నా బాధ ఎవరితో పంచుకోను.

ఒప్పుకున్నారు గాని మా ఇంట్లో అసలు ఒప్పుకోరు' అనేవారు. అప్పుడు చాలా బాధేసేది. నేనేమైనా తప్పు చేస్తున్నానా! వీరంతా ఎందుకు నన్ను టార్గెట్ చేస్తున్నారు' అంటూ బాధపడేదాన్ని' అని ఆ చేదు అనుభవాలను మరోసారి గుర్తుచేసుకున్నారు.

'1999 జనవరిలో మా పూల్ నుంచి శిక్షణ తీసుకున్న పిల్లలను కృష్ణానదికి తీసుకువెళ్తున్నారు. ఈ ఒడ్డు నుంచి ఆ ఒడ్డుకు ఈదాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. అప్పుడు నేను మా కోచ్ దగ్గరకు వెళ్లి సార్ నేను కూడా వస్తాను. నాకు కూడా ఒకసారి చేయాలనుందని బతిమిలాడాను. 'మీకేమైనా పిచ్చెక్కిందా? మీరు ఏం నేర్చుకున్నారు? పిల్లల వరకే నా బాధ్యత. మీకేదైనా జరిగితే నాకు సంబంధం లేదు. హామీ పత్రం ఇచ్చి ఈదండి' అంటూ కోచ్ అన్న మాటలు నాకు ఇప్పటికీ గుర్తే. అలా ఉత్తరం ఇచ్చాక నా 49వ యేట కృష్ణనదిలో దిగాను. స్విమ్మింగ్‌లో నాలుగు స్ట్రోక్స్ ఉంటాయి. అప్పటికి నాకు బ్రెస్ట్ స్ట్రోక్ ఒక్కటే వచ్చు. దాన్నే పట్టుకుని ఈదేశాను' అని చెబుతున్నప్పుడు ఆమె మాటల్లో ఎంతో ఆనందం కనపడింది. 'అది సాధించినప్పుడు కోచ్ చాలా ఆశ్చర్యపోయాడు. 'మీలో ఇంత కసి ఉందా? మీరు ఇది సాధిస్తారని నేనసలు అనుకోలేదు' అంటూ అప్పటి నుంచి గౌరవించడం ప్రారంభించారు' అంటారు ఆమె. అప్పటి నుంచి రెండున్నర దశాబ్దాలకు పైగా స్విమ్మింగ్ చేస్తున్న విజయశ్రీ రోజువారీ దినచర్యలో ఈత ఓ భాగంగా చేసుకున్నారు. 'భోజనం అన్నా పక్కకు పెడతాను కాని ఈత చేయకుండా ఉండలేను' అంటూ ఈతపై తన ఇష్టాన్ని చెబుతారు.



2002 నుంచి పోటీల్లో పాల్గొంటున్న ఆమె పలు జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభచాటారు. భాగస్వామ్యమైన ప్రతి పోటీలో పతకం సాధించకుండా వెనుదిరగరు. 70 బంగారు, 12 వెండి, 9 కాంస్య పతకాలతో ఇప్పటివరకు 90 బంగారు పతకాలు, మెమొంటోలు, లెక్కలేనన్ని ప్రశంసా పత్రాలు ఆమె విజయానికి గుర్తుగా నిలిచాయి.

ఈతలో ప్రతిభ చూపుతున్న విజయశ్రీ పలు సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటారు. ఆకాశవాణిలో 13 ఏళ్లు పలు కార్యక్రమాలకు 'కంపేరింగ్' చేశారు. 'టాప్‌గేర్ ఈవెంట్ మేనేజ్‌మెంట్' పేరుతో 16 ఏళ్లపాటు 'మిస్ విజయవాడ', 'మిసెస్ విజయవాడ', 'కార్ ర్యాలీస్', 'ట్రెక్కింగ్', 'స్కూటర్ ర్యాలీస్', 'స్ఫూర్తిదాయక ప్రసంగాలు' వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. తనను తాను నిరూపించుకుంటూ సమాజాన్ని చైతన్యం చేయడంలో ఎప్పుడూ ముందుండే విజయశ్రీ 'గృహిణిగా ఉంటూనే మనలో దాగున్న సృజనాత్మకతను బయటకి తీయాలి. ప్రతిభకు వయసు ఎప్పుడూ అడ్డంకి కాదు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ దాగుంటుంది. మనలో నిక్షిప్తమైన కళను మనమే గుర్తించాలి. అవకాశాలు చెప్పి రావు. వాటిని అందిపుచ్చుకుని ముందుకెళ్లాలి' అంటున్నారు.

- జ్యోతిర్మయి

'యశోద' ప్రమోషన్లలో సమంత

మైయోసైటిస్ వ్యాధితో బాధపడుతున్నట్లు సమంత ఇటీవల స్వయంగా వెల్లడించారు. బెడ్ మీద చికిత్స తీసుకుంటున్న ఓ ఫోటోని షేర్ చేసి తన అనారోగ్యం గురించి చెప్పడంతో.. ఫ్యాన్స్ ఆందోళనకు గురయ్యారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన 'యశోద' సినిమా నవంబర్ 11న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ కాబోతుంది. ఆరోగ్య పరిస్థితి కారణంగా ఆమె ప్రమోషన్స్‌కు దూరంగా ఉంటున్నారు. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడిన తరుణంలో ఇంటర్వ్యూల ద్వారా 'యశోద' ప్రమోషన్స్ చేయటానికి సమంత సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొన్ని నెలలుగా తన ముఖం కనిపించే ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయని సామ్.. తాజాగా రెండు ఫొటోలను అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా 'నా స్నేహితుడు రాజ్ అండ్ డీకే చెప్పినట్లుగా.. రోజు ఎలా ఉన్నా ఎంత చెత్తగా ఉన్నా షేవ్ చేసుకొని షవర్ చేసి చూపించు అనేది అతని నినాదం. 'యశోద' మూవీ ప్రమోషన్స్ కోసం నేను ఒక రోజు దాన్ని అప్పు తీసుకున్నాను. ఈ 11న కలుద్దాం' అని సమంతా తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఈ చిత్రంలో సమంతా సరోగంట్ మదర్‌గా కనిపించనుంది. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ ఈ సినిమాని నిర్మించారు. దర్శకద్వయం హరి అండ్ హరీష్ తెరకెక్కించారు. మణిశర్మ సంగీతం సమకుర్చారు.

'ఆదిపురుష్' రిలీజ్ వాయిదా

హీరో ప్రభాస్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'ఆదిపురుష్'. ఓంరౌత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం రామాయణాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించారు. రాముడి పాత్రలో ప్రభాస్, సీతగా కృతిసనన్, రావణాసురుడిగా సైఫ్ అలీఖాన్ నటిస్తున్నారు. అయితే, దసరా కానుకగా సినిమా టీజర్ విడుదలైంది. నటీనటుల లుక్స్ బాలేదని ప్రేక్షకుల విమర్శలు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో మరోసారి చిత్రబృందం చిత్రీకరణ, నటీనటుల లుక్స్ పనులపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో సంక్రాంతికి విడుదల కావాల్సిన చిత్రం వాయిదా పడింది. వచ్చే ఏడాది జూన్ 16న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.

'ఇండియన్-2' పోస్టర్ విడుదల



అగ్ర కథానాయకుడు, విశ్వనటుడు కమల్‌హాసన్ ముఖ్య పాత్రలో నటిస్తోన్న చిత్రం 'ఇండియన్-2'. సోమవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా చిత్ర దర్శకుడు శంకర్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో కమల్ వృద్ధుడి గెటప్‌లో కనిపించారు. ఆయన లుక్ అభిమానులను ఆకట్టుకునేలా ఉంది. సందేశాత్మక కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో కాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది.

కళ్యాణ్ రామ్ 'అమిగోస్'



హీరో కళ్యాణ్ రామ్ మైత్రి మూవీ మేకర్స్‌తో చేస్తున్న కొత్త చిత్రం టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. రాజేంద్రా రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'అమిగోస్' అనే టైటిల్ పెట్టారు. ఈ సందర్భంగా కళ్యాణ్ రామ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. అమిగోస్ పదానికి స్పానిష్‌లో స్నేహితుడు అని అర్థం. పోస్టర్‌లో ముగ్గురు వ్యక్తుల నీడలు కనిపిస్తున్నాయి. వీరు డిఫరెంట్ లుక్స్‌లో ఉన్నారు. అంటే రామ్ త్రిపాత్రాభినయం చేస్తున్నట్లు హింట్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. హీరోయిన్‌గా ఆషిక రంగనాథ్ నటిస్తోంది. చిత్రీకరణ పూర్తయిన ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. నవీన్ యేర్నేని, రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న విడుదల చేయనున్నారు.

అనుష్క చెఫ్ లుక్

యువి క్రియేషన్స్ రూపొందిస్తున్న చిత్రం నుండి అనుష్క శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్ సోమవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదలచేశారు. ఈ సినిమాలో ఆమె ప్రొఫెషనల్ చెఫ్ అన్విత రవళి శెట్టి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకి సంబంధించి షూటింగ్ అప్ డేట్స్, రిలీజ్ డేట్ వంటి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. యువ దర్శకుడు పి మహేష్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ రొమాంటిక్, యాక్షన్, ఎంటర్టైనర్ చిత్రంలో అనుష్కతో పాటు నవీన్ పోలిశెట్టి ప్రధాన పాత్రలో నటించనున్నారు.

అందరి దృష్టి సెమీస్‌పైనే..

9న న్యూజిలాండ్‌తో పాకిస్తాన్
10న ఇంగ్లండ్‌తో టీమిండియా
అమీ.. తుమీ..

(ప్రజాశక్తి స్పోర్ట్స్ డెస్క్)

గ్రూప్-1లో టాప్‌లో భారతజట్టు గురువారం జరిగిన రెండో సెమీస్‌లో గ్రూప్-2లో రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్‌తో తలపడనుంది. టీమిండియా అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో పటిష్టంగా ఉండగా.. ఇంగ్లండ్‌ను ఈ రెండు విభాగాల్లో ఏమాత్రం తీసెయ్యడానికి వీల్లేదు. ఇంగ్లండ్ జట్టు ఆస్ట్రేలియా చేతిలో ఓడినా.. న్యూజిలాండ్‌పై గెలిచింది. ఆ జట్టు బ్యాటర్స్ క్రీజ్‌లో కుదురుకుంటే ఔట్ చేయడం కష్టం. ఇక టీమిండియా విషయానికొస్తే.. ఓపెనర్ కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌లో రెండేసి అర్ధసెంచరీలను నమోదు చేయగా.. విరాట్ కోహ్లి దక్షిణాఫ్రికా, జింబాబ్వేలపై నిరాశపరిచినా.. మిగతా మూడు మ్యాచుల్లో బ్యాట్ ఝుళిపించాడు. చివరివరకు అజేయంగా క్రీజ్‌లో నిలిచి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించాడు. కెప్టెన్ రోహిత్ శర్మ నెదర్లాండ్స్‌పై మాత్రమే ఆశించినస్థాయిలో రాణించాడు. ఇక మిడిలార్డర్ బ్యాటర్స్ హార్దిక్, దినేశ్ కార్తీక్, అక్షర్ పటేల్ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. బౌలింగ్‌లోనూ వీరు విఫలమౌతున్నారు. ఇంగ్లండ్‌తో జరిగే సెమీస్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో సమిష్టిగా రాణిస్తేనే ఫైనల్లోకి దూసుకెళ్లే అవకాశం దక్కొచ్చు.

పాక్‌ను తక్కువ అంచనా వేయొద్దు..

సెమీస్‌కు ఖాయం అనుకున్న ఆతిథ్య ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు అనూహ్యంగా సూపర్-12 లోనే నిష్క్రమించాయి. ఆస్ట్రేలియా తొలి మ్యాచ్‌లోనే న్యూజిలాండ్ చేతిలో ఓటపాలవ్వడం ఆ జట్టు సెమీస్ అవకాశాలను దెబ్బతీయగా.. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ చేతిలో పరాజయం దక్షిణాఫ్రికా జట్టుకు కోలుకోలేని దెబ్బ తీసింది. సెమీస్‌కు చేరిన నాలుగుజట్లలో మూడుజట్లు ఒక్కో ఓటమిని చవిచూడగా.. పాక్ జట్టు అయితే రెండు పరాజయాల్ని చవిచూసినా సెమీస్ బెర్త్ దక్కించుకొంది. సమీకరణాలు కలిసొస్తే.. వచ్చే ఆదివారం భారత్-పాకిస్తాన్ జట్లు టైటిల్ పోరుకోసం తలపడాల్సి రావొచ్చు. అదే జరిగితే క్రీడాభిమానులకు మరో హైటెన్షన్ టి20 మ్యాచ్ కనువిందు చేయనుంది.

చివరి లీగ్‌లో దక్షిణాఫ్రికా ఓటమి పాకిస్తాన్ జట్టుకు అదృష్టం కలిసొచ్చేలా చేసింది. ఆ జట్టు బంగ్లాదేశ్‌ను ఓడించి గ్రూప్-2లో రెండోస్థానంలో నిలిచి సెమీస్ ఛాన్స్ కొట్టేసింది. సిడ్నీ వేదికగా బుధవారం జరిగే తొలి సెమీస్ పాకిస్తాన్ జట్టు న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు ప్రతిభను ఏమాత్రం తీసిపారేయలేం. ఆ జట్టు తొలి మ్యాచ్‌లో భారత్, పసికూన జింబాబ్వే చేతిలో ఓడినా.. దక్షిణాఫ్రికాతోపాటు నెదర్లాండ్స్, బంగ్లాదేశ్ జట్లపై గెలిచింది. పాక్ జట్టుకు కొండంత అండ పేస్ దళమే.

ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్ మలన్‌కు గాయం

ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ డేవిడ్ మలన్ సెమీస్‌కు దూరం కానున్నాడు. ఇంగ్లండ్ జట్టు వైస్ కెప్టెన్ మొయిన్ అలీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. డేవిడ్ మలన్ శ్రీలంకతో మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడని, ఆట మధ్యలోనే మైదానాన్ని వీడాడని, ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగలేదని తెలిపాడు. అతడు గజ్జల్లో గాయం కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపాడు. తమ జట్టులోని స్టార్ ఆటగాళ్లలో మలన్ ఒకడని, భారత్‌తో సెమీస్ ఆడేందుకు మూడు రోజులున్న కారణంగా అతడు కోలుకొనే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

శ్రీలంక క్రికెటర్ ధనుష్క గుణతిలక అరెస్ట్

సిడ్నీ: ససెక్స్ హోటల్‌లో ఉన్న శ్రీలంక క్రికెటర్ ధనుష్క గుణతిలకను సిడ్నీ పోలీసులు అరెస్ట్ చేశారు. డేటింగ్ యాప్ ద్వారా పరిచయమైన మహిళపై లైంగిక దాడికి పాల్పడినట్లు అతనిపై అభియోగాలున్నాయి. సోమవారం అతడు కోర్టుకు హాజరుకాగా.. మెజిస్ట్రేట్ రాబర్ట్ విలియమ్స్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు. కేసు మళ్లీ జనవరిలో విచారణకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. తక్షణమే గుణతిలకను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు లంక క్రికెట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ కమిటీ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. శ్రీలంక తరపున వందకుపైగా అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ధనుష్క ప్రాతినిధ్యం వహించాడు.

ఐసిసి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా కోహ్లీ

దుబాయ్: టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అక్టోబర్ నెలకుగాను ఐసిసి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు'ను గెలుచుకున్నాడు. ఈ అవార్డు కోసం సికందర్ రాజా(జింబాబ్వే), డేవిడ్ మిల్లర్(దక్షిణాఫ్రికా) పేర్లను కూడా ఐసిసి పరిశీలించగా.. టైటిల్‌ను మాత్రం విరాట్ కోహ్లీ ఎగురేసుకుపోయాడు. గత నెలలో ప్రారంభమైన టి20 ప్రపంచకప్‌లో కోహ్లీ కేవలం నాలుగు ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగి మూడు మ్యాచుల్లో అజేయంగా నిలిచాడు. పాకిస్తాన్‌పై 82(నాటౌట్) ఇన్నింగ్స్ అసాధారణమైందని ఐసిసి తెలిపింది.

పింక్ ప్యాంథర్స్ ఖాతాలో మరో గెలుపు
ప్రొ కబడ్డీ సీజన్-9

పూణే: ప్రొ కబడ్డీ సీజన్-9లో భాగంగా సోమవారం జరిగిన పోటీల్లో జైపూర్ పింక్ ప్యాంథర్స్, పట్నా పైరెట్స్ జట్లు విజయం సాధించాయి. తొలి మ్యాచ్‌లో పింక్ ప్యాంథర్స్ జట్టు 42-39పాయింట్ల తేడాతో యు ముంబను ఓడించగా.. రెండో మ్యాచ్‌లో పట్నా జట్టు 41-32 పాయింట్ల తేడాతో హర్యానా స్టీలర్స్‌ను చిత్తుచేసింది. పింక్ ప్యాంథర్స్ జట్టులో అర్జున్ దేశ్‌వాల్(15పాయింట్లు) రైడ్‌లో రాణించగా.. అంకుష్(5), భవాని రాజ్‌పుత్(5) ట్యాకిల్స్‌లో మెరిసారు. ఇరుజట్లు నాలుగేసిసార్లు ఆలౌట్ కాగా.. రైడ్స్‌లో జైపుర్ 25పాయింట్లు సాధిస్తే.. యు ముంబ జట్టు 21పాయింట్లే సాధించగల్గింది. ఇక యు ముంబ జట్టులో ఆశిశ్(11), జై భగవాన్(6) రైడ్స్‌లో రాణించగా.. హైదరాలి(4), సురేందర్(2) ట్యాకిల్స్‌లో మెరిసారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68